www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్  సంపుటి : 15  సంచిక : 89  బుధవారం, డిసెంబర్ 24, 2025, పేజీలు - 12  వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## తెలంగాణకు స్పష్టమైన
# విజన్ తెలంగాణ రైజింగ్

● అన్ని శాఖలకు సంబంధించి పాలసీ ● క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు ● ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి ● అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి ● అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు



**హైదరాబాద్,డిసెంబర్ 23 :** ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామన్నారు. రాష్ట్రాన్నిక్యూర్,ప్యూర్,రేర్‌గా విభజి ంచి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. మిగతా2లో...



## అక్రమ వలసదారులకు
# ట్రంప్ గాలం

**స్వచ్ఛందంగా అమెరికా వీడే వారికి 3వేల డాలర్ల తోఫా**

**విమాన ప్రయాణం కూడా ఉచితమే**

**వాషింగ్టన్,డిసెంబర్ 23 :** అక్రమ వలస దారులను దేశం నుంచి పంపించేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్న ట్రంప్ యంత్రాంగం.. వారికి గతంలో ప్రకటించిన ఓ ఆఫర్‌ను భారీగా పెంచింది. అమెరికా మిగతా2లో...

## ట్రిపుల్ ఆర్ రైతులతో
# రౌండ్ టేబుల్

**- 4న సమావేశం ఏర్పాటు: కవిత**



**యాదాద్రి,డిసెంబర్ 23 :** జనవరి 4న ఎనమిది జిల్లాల్లోని ట్రిపుల్ ఆర్ రైతులతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షు రాలు కవిత పేర్కొన్నారు. ట్రిపుల్ ఆర్ మిగతా2లో...

## శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్
# తిరుమంజనం

● వైకుంఠ ఏకాదశికి పకడ్బందీగా ఏర్పాట్లు ● దర్శనాల్లో సామాన్య భక్తులకే పెద్ద పీట ● తొలి మూడు రోజులు టోకెన్ ఉన్న భక్తులకే దర్శనం ● చివరి ఏడు రోజుల్లో సర్వ దర్శనం ● టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్



2లో

## కెసిఆర్ ధోరణి
# మార్చుకో...

■ తోలు వలుస్తామంటే ఎవ్వరూ భయపడరు ■ అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారు ■ ఘాటుగా స్పందించిన డిప్యూటి సిఎం భట్టి



**ఖమ్మం,డిసెంబర్ 23 :** తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. మిగతా2లో...

## 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా
# యూరియా యాప్

- యాప్ పనితీరు పట్ల రైతులు సంతృప్తి
- రెండురోజుల్లో యాప్ ద్వారా 60,510 బస్తాలు కొనుగోలు
- త్వరలో అన్ని జిల్లాలలో అమలుకు సన్నాహాలు



**హైదరాబాద్,డిసెంబర్ 23 :** వ్యవసాయశాఖ ద్వారా ప్రవేశపెట్టిన యూరియా యాప్ 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా గత రెండ్రోజుల నుండి పరిశీలించడం జరిగిందని, 5 జిల్లాలలో దాదాపు లక్ష మందికి పైగా డౌన్ లోడ్ చేసుకోవడం జరిగిందని మంత్రి తుమ్మలనాగేశ్వర రావు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 897, జనగామ జిల్లాలో 5150, మహబూబ్ నగర్ 3741, నల్లగొండ 3618 మరియు పెద్దపల్లి జిల్లాలోని 6289 మొత్తం 19695 మంది రైతులు ఈ యాప్ ద్వారా యూరియాను తమ సమీప డీలర్ దగ్గర 60,510 యూరియా బస్తాలు బుక్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. మిగతా2లో...



## న్యూ ఇయర్ వేడుకలపై
# ఆంక్షలు

**మద్యం తాగా డ్రైవింగ్ చేస్తే పదివేల జరిమానా**

**అధికారులతో సమీక్షించిన కమిషనర్ సజ్జన్నార్**

**హైదరాబాద్,డిసెంబర్ 23 :** నూతన సంవ త్సరం సందర్భంగా భాగ్యనగరంలో పలు ఆంక్షలు విధిస్తున్న ట్లు హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనార్ స్పష్టం చేశారు. న్యూ ఇయర్ వేడుకల నేపథ్యంలో హద్దు మీరితే మిగతా2లో...

## దమ్ముంటే సహకార ఎన్నికలు
# నిర్వహించండి

**నామినేటెడ్ పద్దతిలో భర్తీకి సర్కార్ యత్నం**

**ఓటు వేసే సమయమొస్తే రైతులు కర్రుకాల్చి వాతలకు సిద్ధం**

**నల్లగొండలో సర్పంచ్‌లతో సమావేశంలో బిఆర్ఎస్ నేత కెటిఆర్**



**నల్లగొండ,డిసెంబర్ 23 :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన '420' హామీలను అమలు చేయలేక, ప్రజలకు ముఖం చూపించలేక సహకార ఎన్నికల నిర్వహణ నుంచి తప్పించుకుంటోందని కేటీఆర్ ధ్వజమెత్తా రు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ సర్కారు నామినేటెడ్ పద్ధతిలో 'సహకార' పదవులు నింపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు ఓటేసే అవకాశం ఇస్తే కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయయని అన్నారు. జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలను కూడా ప్రభుత్వం భయంతోనే వాయిదా వేస్తోందని విమర్శించారు.నల్లగొండ జిల్లాలో సర్పంచులు, వార్డు మెంబర్ల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కార్యకర్తలకు దిశానిర్దేశంచేస్తూ.. అర్జునుడు చిలుక కన్నును లక్ష్యంగా చేసుకున్న ట్టు.. మన దృష్టి కూడా కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల అమలుపైనే ఉండాలని కేటీఆర్ సూచించారు. ఎన్ని కేసులు పెట్టినా, జైలుకు పంపినా భయపడేది లేదని, నల్లగొండ, మహబూబ్‌నగర్ రైతాంగానికి న్యాయం జరిగే వరకు మన పోరాటం ఆగవద్దని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా మంత్రులకు సాగునీటిపై కనీస అవగాహన లేదని, మిగతా2లో...



## సర్పంచ్‌లకు సిఎం రేవంత్
# శుభాకాంక్షలు

**- పంచాయితీలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష**

**హైదరాబాద్,డిసెంబర్ 23 :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటింది. ఈ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు.. మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు. మిగతా2లో...

## గ్రామాలకు ఇక పల్లెవెలుగు
# ఎలక్ట్రిక్ బస్సులు

**ఆర్టీసి అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశం**



**అమరావతి,డిసెంబర్ 23 :** గ్రామాలకు వెళ్లే పల్లెవెలుగు బస్సులు కూడా ఎసితో కూడా ఇవి బస్సులను సిద్ధం చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఏపీఎస్ ఆర్టీసీలో ఇకపై కొత్తగా ప్రవేశపెట్టే ఎలక్ట్రిక్ బస్సులు 'ప్లలెవెలుగు'కు మిగతా2లో...

## రవాణాశాఖ డిప్యూటి కమిషనర్ కిషన్ నాయక్ అరెస్ట్

**- రూ.12కోట్లకు పైగా విలువైన ఆస్తుల గుర్తింపు**



**హైదరాబాద్,డిసెంబర్ 23 :** రవాణాశాఖ మహబూబ్‌నగర్ డిప్యూటీ కమిషనర్ కిషన్ నాయక్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. ఉదయం 5గంటల నుంచి సోదాలు నిర్వహించిన అధికారులు రూ.12కోట్లకు పైగా విలువైన ఆస్తులకు సంబంధించిన ధ్రువపత్రాలు, మిగతా2లో...

బుధవారం, డిసెంబర్ 24, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# కెసిఆర్ ధోరణి మార్చుకో...

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు. ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యతను కేసీఆర్ విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. సభకు వచ్చే ధైర్యం లేకనే బయట ఉండి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు.గతంలో జరిగిన ఎన్నికలకు, ఇప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు చాలా తేడా ఉందని భట్టి విక్రమార్క అన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని, అందుకు ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలను ప్రజలు ఇచ్చారని, ఇప్పటికైనా కేసీఆర్ తన ధోరణి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల తీర్పును గౌరవించాల్సి ంది పోయి, విమర్శలకే పరిమితం కావడం ప్రతిపక్షాలకు తగదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు

# ట్రిపుల్ ఆర్ రైతులతో రౌండ్ టేబుల్

(మొదటి పేజీ తరువాయి)

రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని అన్నారు. బీబీ నగర్ లోని ఎయిమ్స్ ను ఆమె సందర్శించారు. అనతరంర కవిత మాట్లా డుతూ.. రైతులను జైలును పంపించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఆ ప్రభుత్వంలో నేను ఉన్నాను. నాకు తెలియదు కావున నేను రాయగిరి రైతులను క్షమాపణలు కోరుతున్నాను. రాయగిరి రైతులు ఇప్పటికే చాలాసార్లు భూములు ఇచ్చి ఉన్నారు. కావున అలైన్మెం ట్ మార్చాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతా.. కేంద్రమంత్రి గడ్కరీని కలుద్దాం అని అన్నారు. పెద్దల భూములు కాపాడేందుకు చిన్న సన్నకారు రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కోరారు. మరోవైపు ఎయిమ్స్ లో ఎమర్జెన్సీ మెడిసిన్ దొరకే పరిస్థితి లేదన్నారు. అన్నారు. భవన నిర్మాణంలో కాంట్రాక్టర్ల అలసత్వం వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలో ఎంపీలు, ఎమ్మెల్యేలు దృష్టి సారించి ఎయిమ్స్ కాంట్రాక్టర్లు ఒత్తిడి తెచ్చిన నిర్మాణా లు పూర్తి చేయాలన్నారు.

# మాజీ ప్రధాని పివికి సిఎం రేవంత్ నివాళి



హైదరాబాద్,డిసెంబర్ 23 :భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్ నివాస ంలో ఆ మహనీయుడి చిత్రపటా నికి నివాళులు అర్పించారు. ఆర్థిక సంస్కరణల దార్శనికుడు మాజీ ప్రధాని పీవీ నర్సింహా రావు అని సిఎం అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని స్థిరత్వం వైపు నడిపిన అపూర్వ మేధావి, బహుభాషా పండితుడిగా, పరిపాలనలో ఆయన తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. తెలంగాణ బిడ్డగా దేశ ప్రధానిగా ఎదిగి, ప్రపంచ పటంలో భారతదేశా నికి గౌరవం పెంచిన మహనీయుడని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.

# శాస్త్రోక్తంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల,డిసెంబర్ 23 :** తిరుమల శ్రీవారి ఆలయంలో 30 తేదీన వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను పవిత్రమైన పరిమళ జలాన్ని ప్రోక్షణ చేసి, నీటితో శుభ్రం చేశారు. ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మీడియాతో మాట్లాడుతూ, సాధారణంగా ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి టీటీడీ చేసిన ఏర్పాట్ల గురించి ఈవో మాట్లాడుతూ డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాల కోసం పగడ్బంది ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. రెండు నెలలుగా అధికార యంత్రాంగం తనిఖీలు నిర్వహించి ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, భద్రతా ఏర్పాట్లు, అన్న ప్రసాదాలు, వసతి, క్యూ లైన్ల నిర్వహణ, పార్కింగ్ సౌకర్యాలపై ప్రణాళికలు సిద్ధం చేశారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం మేరకు వైకుంఠ ఏకాదశిపై ప్రత్యేక బోర్డు సమావేశం నిర్వహించి సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి, 31న వైకుంఠ ద్వాదశి, జనవరి 1వ తేదీలకు సామాన్య భక్తులకు ఈ-డిప్ విధానం ద్వారా దర్శన టోకెన్లు కేటాయించామన్నారు. భక్తులందరికీ అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఐదు రోజుల పాటు ఈ-డిప్ రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించామన్నారు. దాదాపు 24 లక్షల మంది భక్తులు ఈ-డిప్ కు రిజిస్ట్రేన్ చేసుకోగా మొదటి మూడు రోజులకు 1.89 లక్షల భక్తులను ఈ-డిన్ ద్వారా ఎంపిక చేసి టోకెన్లు కేటాయించామని తెలిపారు. ఈ మూడు రోజులకు టోకెన్లు పొందిన భక్తులకు నిర్దేశిత తేది, సమయాన్ని కేటాయించడం జరిగిందని, ఆ సమయం ప్రకారమే భక్తులు దర్శనానికి వస్తే ఎలాంటి ఇబ్బంది కలగకు ండా రెండు గంటల్లోనే దర్శనభాగ్యం కలుగుతుందని అన్నారు.ఈ-డిప్ ద్వారా టోకెన్ పొందలేని భక్తులు జనవరి 2 నుండి 8వ తేది వరకు సర్వ దర్శనం క్యూ లైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకునేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. మొదటి మూడు రోజులు మాత్రమే ఈ-డిప్ విధానంలో టోకెన్లు కేటాయించా మని, చివరి ఏడు రోజులు భక్తులు నేరుగా తిరుమలకు వచ్చి సర్వ దర్శనం క్యూలైన్ల ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అదేవిధంగా జనవరి 2 నుండి 8వ తేది వరకు రోజుకు 15 వేల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను, 1500 శ్రీవాణి దర్శన టికెట్లను ఆన్ లైన్ లో విడుదల చేశామని చెప్పారు. తిరుపతి, తిరుమల స్థానికులకు స్థానికుల కోటా కింద జనవరి 6,7,8 తేదీల్లో రోజుకు 5వేల టోకెన్లు జారీ చేయనున్నట్లు తెలియజేశారు.

# న్యూ ఇయర్ వేడుకలపై ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం క్రిస్మస్, వైకుంఠ ఏకాదశి, న్యూ ఇయర్ బందోబస్తుపై టీజీఐసీసీసీలో పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీపీ సజ్జనార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. నగరంలోని హాట్ స్పాట్లు, నేరప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. నూతన సంవత్సరం వేడుకల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బుధవారం నుంచి నగరవ్యాప్తంగా డ్రంకెన్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రి 100 ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఉంటాయని.. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తనిఖీల కోసం 7 ఎ÷-లాటూన్ల అదనపు పోలీస్ బలగాలు మోహరిస్తున్నట్లు వివరించారు సీపీ సజ్జనార్. మద్యం సేవించి వాహనం నడిపితే రూ.10 వేల జరిమానా, 6 నెలల జైలు శిక్షతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేస్తామని హెచ్చరించారు. ర్యాష్ డ్రైవింగ్, వీలింగ్, రేసింగ్‌లపై జీరో టాలరెన్స్ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీలకు వెళ్లేవారు డెసిగ్నేటెడ్ డ్రైవర్ లేదా క్యాబ్ వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. పబ్‌లు, హోటళ్లలో వేడుకలకు డిసెంబరు 31వ తేదీ అర్ధరాత్రి 1 గంట వరకే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు సీపీ సజ్జనార్. శబ్ద కాలుష్య నిబంధనలు ఉల్లంఘిస్తే సౌండ్ సిస్టమ్‌లు సీజ్ చేస్తామని హెచ్చరించారు. గంజాయి, మాదకద్రవ్యాలు, అశ్లీల నృత్యాలకు యాజమాన్యాలదే బాధ్యత అని చెప్పుకొచ్చారు. నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మహిళల భద్రతకు 15 షీ టీమ్స్ మఫ్టీలో నిఘా ఉంటాయని వివరించారు.

# దమ్ముంటే సహకార ఎన్నికలు నిర్వహించండి

(మొదటి పేజీ తరువాయి)

అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పే సత్తా ప్రభుత్వానికి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండ జిల్లాలో జరిగిన సర్పంచులు, వార్డ్ మెంబర్‌ల అభినందన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం 90 శాతం పూర్తిచేస్తే.. మిగిలిన 10 శాతం పనులను కూడా ఈ ప్రభుత్వం పూర్తిచేయలేదని విమర్శించారు.కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే కేసీఆర్ గర్జిస్తున్నారని, ఆయన గర్జనకు సమాధానం చెప్పలేక, ప్రజల దృష్టిని మళ్లించడానికి కేసుల పేరుతో నిరాధారమైన లీకులు ఇస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిజంగానే మేలుచేసి ఉంటే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేదని, కానీ ఓటమి భయంతో ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని విమర్శించారు. నామినేటెడ్ పద్ధతిపై ఆయన ధ్వజమెత్తారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూసి భయంతో ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లడంలేదని, నామినేటెడ్ పద్ధతిలో పదవులను భర్తీ చేస్తూ కాలక్షేపం చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలు పెడితే రైతులు తగిన బుద్ధి చెబుతారనే భయం ముఖ్యమంత్రిలో ఉందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయదారులు, కూలీలు ప్రభుత్వంపై తీవ్ర కోపంతో ఉన్నారని, ఆ ప్రభావం ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోందని చెప్పారు. రైతుబంధు, కౌలు రైతులకు ఆర్థిక సాయం, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయల భరోసా వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే కేసీఆర్‌పై నిరాధారమైన కేసుల లీకులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే.. రైతులకు మంచి చేశామన్న నమ్మకం ఉంటే.. సహకార ఎన్నికలు పెట్టాలని సవాల్ విసిరారు. ఎన్నికల నుంచి కాంగ్రెస్ ఎన్ని రోజులు తప్పించుకున్నా, ప్రజాక్షేత్రంలో ఆ పార్టీని నిలదీయడం ఖాయమని కేటీఆర్ స్పష్టంచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపట్ల చిత్తశుద్ధితో ఉంటే వెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ కేవలం కాలక్షేప రాజకీయాలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రికి దమ్ముంటే, కేసుల గురించి వెనుక నుండి లీకులు ఇవ్వడం మానేసి, నేరుగా కెమెరా ముందుకు రావాలని, ఏ కేసు పెడుతున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. హోంమంత్రి కూడా ఆయనే కాబట్టి ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని, శిఖండి రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు.

# అక్రమ వలసదారులకు ట్రంప్ గాలం

(మొదటి పేజీ తరువాయి)

వీడేందుకు అంగీకరించిన వారికి ఇస్తామన్న స్టైఫండ్‌ను మూడు వేల డాలర్లకు పెంచినట్లు పేర్కొంది. స్వదేశానికి వెళ్లిపోయేందుకు ఉచితంగా విమాన ప్రయాణ సదుపాయానికి ఇది అదనమని తెలిపింది. ఈ హాలీడే ఆఫర్ ఈ ఏడాది చివరి వరకు మాత్రమేనని సోషల్ మీడియాలో ఓ ప్రకటన చేసింది.డీహెచ్ఎస్ ప్రకారం ఈ ఏడాది జనవరి నుంచి 19లక్షల మంది అక్రమ వలసదారులు స్వచ్ఛందంగా దేశాన్ని వీడిపోయారని సమాచారం. వీరిలో కొన్ని వేల మంది సీబీపీ హోమ్ యాప్‌ను వినియోగించు కున్నట్లు తెలిసింది. ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన తొలి ఆరు నెలల్లోనే 1.5లక్షల మందిని బహిష్కరించగా.. దాదాపు 13వేల మంది స్వచ్ఛందంగా వెళ్లిపోయినట్లు తెలిసింది. ఈ గణాంకాలకు సంబంధించి అధికారిక సమాచారం వెలువడలేదు. అక్రమ వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్న ట్రంప్ యంత్రాంగం.. వందలాది మందిని అరెస్టు చేస్తోంది. అనంతరం వారిని నిర్బంధ కేంద్రాలకు తరలిస్తోంది. ఈ క్రమంలో స్వచ్ఛందంగా అమెరికా వీడాలనుకునే వారికి ప్రోత్సాహకంగా వెయ్యి డాలర్లు ఇస్తామని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఈ ఏడాది మేలో ప్రకటించింది. ఇందుకోసం కస్టమ్స్ అండ్ బార్డర్ ప్రొటెక్షన్ హోమ్ యాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించింది. అటువంటి వారిని నిర్బంధించా ల్సిన అవసరం లేకుండా చూస్తామని, బలవంతంగా స్వదేశానికి తరలించాల్సిన జాబితా నుంచి తొలగిస్తామని పేర్కొంది. అంతేకాదు వారిపై విధించిన జరిమానాలపైనా మినహాయింపు ఇస్తామని చెప్పింది. ప్రభుత్వం అందిస్తోన్న ఈ ప్రత్యేక ఆఫర్‌ను సద్వినియోగం చేసుకోని అక్రమ వలసదారు లకు అరెస్టు, బహిష్కరణ మాత్రమే మార్గమని డీహెచ్ఎస్ అధికారులు హెచ్చరిస్తున్నారు. అంతేకాదు అటువంటి వారికి అమెరికాకు మళ్లీ తిరిగి వచ్చే అవకాశమే ఉండదని స్పష్టం చేస్తున్నారు.

# సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

మంచి పాలన అందించి, పంచాయతీలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతారని.. మీరంతా ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వారందరికీ సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో.. నవంబర్ 11, 14, 17 తేదీల్లో జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుని అగ్రస్థానంలో నిలిచింది. మూడు దశల్లో మొత్తం 6821 స్థానాల్లో గెలుపొందింది. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ 3520 స్థానాలను కైవసం చేసుకుంది. బీజేపీ 703 స్థానాల్లో గెలిచింది. ఇతరులు 1654 స్థానాలను గెలుచుకున్నారు.

# గ్రామాలకు ఇక పల్లెవెలుగు ఎలక్ట్రిక్ బస్సులు

(మొదటి పేజీ తరువాయి)

చెందినవైనా తప్పనిసరిగా ఏసీవే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రవేశపెట్టదలచిన 1,450 బస్సులు కూడా ఈవీనే కొనుగోలు చేయాలని సూచించారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని గోదావరి జిల్లాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ముందుగా ఏర్పాటు చేయాలని, వీటికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని సూచించారు. ఏపీఎస్ ఆర్టీసీలో ప్రవేశపెట్టే ఈ బస్సుల రోడ్ మ్యాప్‌పై సచివాలయంలో అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

# రవాణాశాఖ డిప్యూటి కమిషనర్ కిషన్ నాయక్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

డాక్యుమెంట్స్, బంగారం స్వాధీనం చేసుకున్నట్టు ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. హైదరాబాద్, నిజామాబాద్, కామారెడ్డి ప్రాంతాల్లో అక్రమ ఆస్తులను గుర్తించామన్నారు. హైదరాబాద్‌లో ఆరు చోట్ల, నిజామాబాద్‌లో మూడు చోట్ల, నారాయణఖేడ్‌లో 3 చోట్ల సోదాలు నిర్వహించినట్లు తెలిపారు. నారాయణఖేడ్‌లో 30 ఎకరాలు, నిజామాబాద్‌లో 10 ఎకరాల భూమికి సంబంధించి అక్రమ ఆస్తులను గుర్తించినట్లు వెల్లడించారు. పాట్ మార్కెట్ లోని అజిత్ గోల్డ్ దుకాణంలో కిషన్ నాయక్ పేరిట ఉన్న బంగారాన్ని తీసుకువచ్చి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒక కిలో బంగారంతో పాటు, నిజామాబాద్‌లో లహరి అంతర్జాతీయ హోటల్, అపార్ట్‌మెంట్లకు సంబంధించిన పత్రాలను గుర్తించారు. డాక్యుమెంట్ విలువ ప్రకారం రూ.12 కోట్ల పైగా అక్రమ ఆస్తులు గుర్తించామని, బహిరంగ మార్కెట్లో వాటి విలువ రెండింతలు ఉండవచ్చని ప్రాథమికంగా అంచనాకు వచ్చామన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని అతని బంధువు విజయ్ ఇంట్లో పలు డాక్యుమెంట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. కిషన్ నాయక్ కస్టడీలోకి తీసుకొని మరిన్ని వివరాలు తెలుసుకుంటామని ఏసీబీ అధికారులు చెబుతున్నారు.

# తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హోచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. '

# 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా యూరియా యాప్

(మొదటి పేజీ తరువాయి)

అంతేకాకుండా 217 మంది కౌలు రైతులు కూడా 678 యూరియా బస్తాలు ఈ యాప్ ద్వారా బుక్ చేసుకోవడం జరిగిందని, మొదటి రోజు అక్కడక్కడ తలెత్తిన సాంకేతిక సమస్యలను కూడా వెంటనే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రైతులు కూడా ఈ యాప్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని, వారికి వారి ఊరిలో ఏ డీలర్ దగ్గర ఎంత స్టాక్ ఉందో తెలుస్తుందని, తద్వారా వారు బుక్ చేసుకొని, వారికి నచ్చిన సమయంలో షాప్ వద్దకు వెళ్లి ఒటిపి చూపించి కొనుగోలు చేసారని తెలిపారు. ఈ రెండు రోజుల్లో యాప్ విజయవంతం కావడంతో, ఈ యాప్ ను మరికొన్ని రోజులు పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి సిద్ధం కావాల్సిందిగా అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ రోజు రైతునేస్తంలో కూడా రైతులకు యాప్ పై గల సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ రబీ సీజన్‌కు గాను రాష్ట్రానికి 5.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని, యూరియా వినియోగం అధికంగా ఉండే జనవరి, ఫిబ్రవరి నెలల కు గాను సరిపడ యూరియాను ముందస్తుగానే తెప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

# అక్రిడేషన్ కమిటీల్లో యూనియన్లకు ప్రాతినిధ్యం

**హైదరాబాద్,డిసెంబర్ 23 :** రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడేషన్ ల జారీ కోసం నూతన మార్గదర్శకాలతో జి.వో. జారీ చేసింది. రాష్ట్ర స్థాయి కమిటీలో యూనియన్ల ఎంపిక కోరకు మంగళవారం పత్రిక నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. ఆ నోటిఫికేషన్ ప్రకారం అర్హులైన జర్నలిస్టు యూనియన్లు ఈ నెల 29వ తేదీ లోపు సమాచార శాఖ కమిషనర్ కు తమ ప్రతిపాదనలను అవసరమైన ధ్రువపత్రాలతో పాటు సమర్పించాల్సిందిగా సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు మేడారం లో దర్శనాలు బంద్





**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23( పీపుల్స్ న్యూస్):**మేడారం సమ్మక్క, సారలమ్మ దర్శనాలను బుధవారం నిలిపివేస్తున్నట్లు పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు తెలిపారు. మంగళవారం గద్దెల ఆవరణలో ఆయన మాట్లాడారు. గోవిందరాజు పగిడిద్దరాజుల గద్దెల ప్రతిష్ఠాపన కార్యక్రమాలతో పాటు గద్దెల విస్తరణ పనులు సాగుతున్నట్లు చెప్పారు. దీంతో ఒక్కరోజు అమ్మవార్ల దర్శనాలు నిలిపివేస్తున్నామని, భక్తులు సహకరించాలని ఆయన కోరారు


## ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ ను సన్మానించిన

### ఏటూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ కుర్సం రమాదేవి నాగరాజు



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 (పీపుల్స్ న్యూస్)**ఏటూరునాగారం మండలం, ఏటూరు నాగారం మేజర్ గ్రామ సర్పంచ్‌గా కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబు ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రజాప్రతినిధులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండలం బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య ఏటూరు గ్రామ కమిటీ అధ్యక్షులు గడ్డం నరేందర్ రమాదేవి రామారావు బండి రవీందర్ సుగుల సంజీవ్ రాజు ప్రమోదర్ మంచాల లక్ష్మినారాయణ ఆకుల నారాయణ బండి రాజాబాబు కంకుమల్లు సారయ్య సలయ్య చిట్టీల రాజు గోసుకుల సమ్మయ్య శ్రీనివాస్ నాగమల్లయ్య రమేష్ సమ్మయ్య రాజు స్వరూప నాగబాబు భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ను కలిసిన నిజాం పల్లె సర్పంచ్ సునీత రవీందర్,





**రేగొండ,డిసెంబర్23వీపుల్స్ న్యూస్)**ఇటీవల నూతనంగా జరిగిన స్థానిక సంస్థల్లో నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు అధికారులను మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు. గోరి కొత్తపల్లి మండలం నిజాంపల్లె గ్రామ నూతన సర్పంచ్ దంపతులు నాంద్రే సునీత రవీందర్ మంగళవారం స్థానిక ఎమ్మార్వో లక్ష్మీరాజ్యం, ఎస్సై సాకాపురం దివ్య, సెకండ్ ఎస్సై షాఖాన్, ఎంఈఓలను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాలతో సన్మానించారు. కొత్తగా ఎన్నికైన సర్పంచులు ఆయా అధికారులను కలుస్తూ పరిచయాలను పెంచుకుంటూ సమస్యల సాధనకు సహకారం అందించాలని నూతన సర్పంచ్ సునీత రవీందర్ కోరారు. నూతన సర్పంచి దంపతులు సునీత రవీందర్ తో పాటు యూత్ నాయకులు అచ్చ దేవేందర్, గూడ నరేష్ వర్మ తదితరులు అధికారులను కలిసిన వారిలో ఉన్నారు.

## సెక్రడ్ హార్ట్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు..!!!

### ప్రభు యేసు క్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, సేవ భావనలు సమాజానికి మార్గదర్శకం.
### మనాలి ఠాకూర్








**గోదావరిఖని డిసెంబర్ 23 (పీపుల్స్ న్యూస్):**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ గోదావరిఖని పట్టణంలోని సెక్రడ్ హార్ట్ హైస్కూల్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రభు యేసు క్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, సేవ భావనలు సమాజానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆ విలువలను తమ జీవితాల్లో ఆచరించాలన్నారు.విద్యార్థులు మంచి విద్యతో పాటు నైతిక విలువలు పెంపొందించుకొని భవిష్యత్తులో సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు కోసం అందిస్తున్న నాణ్యమైన విద్యా సేవలను మనాలి ఠాకూర్ ప్రశంసించారు.

## కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామ రైతులు

### నేడు జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పంట పొలంలో నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలిపిన బుట్టాయిగూడెం రైతులు



**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 (పీపుల్స్ న్యూస్)** :కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 2 సంవత్సరాలు ఐతున్న సమయానికి రైతు భరోసా వెయ్యక,ఇప్పటి వరకు 2 సార్లు రైతు భరోసా ఎగ్గొటి రైతులను రేవంత్ సర్కార్ మోసం చేసింది అని, రభి పంట వేసి నెల రోజులు ఐతున్న ఇంకా రైతు భరోసా వేయలేదని, రైతు భరోసా కోసం రైతులు ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం మాత్రం ఇంకా వేయలేదని, యూరియా కోసం యాప్ ను తెచ్చి రైతులకు మరో సమస్యను కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించింది అని, రెండు సంవత్సరాలు ఐన ఇంకా రుణమాఫీ సగం మంది రైతులకు మాఫీ కాలేదని, నాడు కేసీఆర్ ఉన్నప్పుడు అడగకుండానే టింగ్ టింగ్ మంటూ సమయానికి రైతు బంధు వేసేవాడని, అన్ని విధాల రైతులను ఆదుకున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని, కేసీఆర్ 10000 ఇస్తే నేను 15000 రైతు భరోసా ఇస్తానని ఆరాస్ పాట పాడి రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది అని వెంటనే రైతు భరోసా వెయ్యాలని జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా పంట పొలంలో నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వం పై నిరసన తెలిపిన బుట్టాయిగూడెం రైతులు..

## "కష్టపడి సంపాదించుకున్న ప్రతి రూపాయి విలువైనది "మీ డబ్బు - మీ హక్కు







**ములుగు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 (పీపుల్స్ న్యూస్):** కార్యక్రమం కింద రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవ విభాగం పిలుపుమేరకు మంగళ వారం ఉదయం 11 గంటలకు అవగాహన సదస్సును జయప్రకాష్ గేరా, ఎస్ బి ఐ లీడ్ బ్యాంక్ జిల్లా అధికారి ప్రారంభించడం జరిగింది బ్యాంకు బ్యాంకు పొదుపులు షేర్లు డేవిడెండ్లు మ్యూచువల్ ఫండ్స్ బీమా తదితరాలను విడిపించుకొనుటకుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది వారు ప్రతిపాదించిన అవగాహన సదస్సు 23.12.25 ఉదయం 11 గంటల కు జిల్లాలోని ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా సంక్షేమ భవన్లో జరిగినది ఈ సందర్భంగా జయప్రకాష్ గేరా లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా 10 సంవత్సరాలు ఆ పైన ఎన్నో సంవత్సరాలుగా బ్యాంకులలో డిపాజిట్ చేసిన డబ్బు మ్యూచువల్ ఫండ్స్ ఎల్ఐసి ఆఫ్ ఇండియా తదితర సంస్థలలో పెట్టుబడి పెట్టి ఇప్పటివరకు వాటిని విడిపించకుండా క్లీన్ చేయనటువంటి ఖాతాదారు లందరికీ ఇదొక మంచి అవకాశం గా భావిస్తూ ఈనెల 31 డిసెంబర్ వరకు ఆఫ్ ఇండియా ఒక అవకాశాన్ని కల్పిస్తుంది ఈ కార్యక్రమంలో ఇంకా ఏవీఎం సుబ్బారావు గారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ మేనేజర్ వరంగల్ రూరల్ శ్రీ బరువ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ప్రతినిధి శ్రీ ఉదయ్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ ములుగు శాఖ శ్రీ ఆంజనేయులు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ములుగు శాఖ శ్రీ తిరుపతి డిసిసిబి బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ శ్రీ బాబు బ్రాంచ్ మేనేజర్ జీవిత బీమా సంస్థ ములుగు శాఖ ఆర్థిక అక్షరాస్యత సంబంధించిన వి ఐ డి ఎస్ సిబ్బంది , డి ఆర్ డి ఎ మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు . వివిధ బ్యాంకు శాఖల కస్టమర్లు పాల్గొన్నారు

## అనుకున్న సమయానికి మేడారం పనులన్నీ పూర్తి చేస్తాం

### తాత్కాలిక పనులు కాకుండా శ్వాశత పనులను చేపట్టాం.
### 200 సంవత్సరాలు చెక్కుచెదరకుండా అమ్మవార్ల పునరుద్ధరణ పనులు.
### ఆదివాసి గిరిజనుల మనోభావాలు దెబ్బతినకుండానే పనులు పూర్తి.
### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.
















**ములుగు ఎస్ ఎస్ తాడ్వాయి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 (పీపుల్స్ న్యూస్)**మేడారం జాతర సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనులు రెండు వందల సంవత్సరాల కాలం పాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేస్తున్నామని, అనుకున్న సమయానికి అన్ని పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మొక్కిన మొక్కులు తీర్చే తల్లులను దర్శించుకోవడానికి మన రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి లక్షలాదిమంది భక్తులు మేడారం చేరుకొని అమ్మవార్ల దీవెనలు పొందుతున్నారని తెలిపారు.మంగళవారం రాష్ట్రమంత్రి ధనసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి మేడారంలో శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధి పనులను,సాండ్ స్టోన్ బొమ్మల లిపి చిత్రాలను, క్యూ లైన్ నిర్మాణ పనులను, గోవిందరాజు పగిడిద్దరాజుల గద్దెల నిర్మాణ పనులను , ఆలయ ఫ్లోరింగ్ పనులను , ఆలయ ప్రహరీలో వెదురు బొంగు మాదిరిగా ఉన్న స్తంభాలను,మేడారం లో చిలుకలగుట్ట రోడ్డు, స్తూపం, కన్నెపల్లి, జంపన్నవాగు, ఆర్.టి.సి. బస్ స్టేషన్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.అనంతరం మేడారంలోని హరిత హోటల్ లో సంబంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులతో , గుత్తేదారులతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి కూలంకశంగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణ పనులు , రాత్రి నిర్మాణ పనులు , సివిల్ వర్క్స్ , గద్దెల చుట్టూ గ్రిల్స్ , ప్రాకారం బయటి వైపు సీసీ రోడ్లను పనులు డిసెంబర్ 31వ తేదీ లోపు ,ఇతర పనులు జనవరి 5వ తేదీ లోపు పూర్తి పూర్తి చేయాలని సంబంధిత అధికారులను గుత్తేదారులను ఆదేశించారు. ప్రధాన ద్వారం పనులు కూడా జనవరి 5వ తేదీ లోపు పూర్తిచేయాలని అధికారులు చిత్తశుద్ధితో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఆలయ ప్రాంగణం గద్దెల పరిసర ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాలలో కూడా త్వరితగతిన లైటింగ్ పనులను పూర్తి చేయాలని రహదారికి ఇరువైపులా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని , గద్దెలకు చేరుకునే హరిత వై జంక్షన్ నుంచి గద్దెల ప్రాంగణం వరకు సెంట్రల్ లైటింగ్ పనులను కూడా పూర్తి చేయాలని పేర్కొన్నారు. జాతర సమయంలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత ప్రతిపాదికన వాటర్ ట్యాంకులను నిర్మించాలని అధికారులు పనులను విభజన చేసుకొని సకాలంలో నిర్దేశించిన గడువులోపు పూర్తి ఆదేశించారు.జాతరకు వచ్చే అన్ని రహదారుల నిర్మాణం పూర్తి చేయాలని, ఐటిడిఏ ఆధ్వర్యంలో తాత్కాలిక పనులకు ప్రాధాన్యత ఇవ్వకుండా , శాశ్వత అభివృద్ధి పనులకే ప్రాధాన్యతకి ఇవ్వాలని , సుందరీకరణ కూడలిలో గ్రాస్ ప్లాంటేషన్ పనులు , రహదారికి ఇరువైపులా రెవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను నాటించాలని అన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులు వచ్చే జాతర కు సంబంధించిన కార్యక్రమాలు ప్రభుత్వం బ్రహ్మాండంగా నిర్వహిస్తుందని గతంలో కంటే కూడా 200 శాతం భక్తుల సంఖ్య ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది అన్నారు.అధికారులు పట్టుదలతో 31వ తేదీ లోపు పనులను పూర్తి చేయాలని, భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపద్యం లో పోలీస్ శాఖ ఆర్ అండ్ బి అధికారులు సమన్వయం లో పని చేయాలని, వన దేవతల ఆశీసుల తో పనులు సాఫీగా సాగుతున్నాయని మంత్రి అనసూయ సీతక్క అన్నారు.గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని జాతరను విజయవంతం చేయాలని ఎంపీ బలరాం నాయక్ అన్నారు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడే విధంగా గద్దెల ప్రాంతంలో పాలరాతి శిల్పాలచే పునరుద్ధరణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని, తక్కువ సమయంలో 100 శాతం పని చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నామని వివరించారు. చిన్న చిన్న అవాంతరాలు కలుగుతున్నప్పటి వచ్చే సంవత్సరం జనవరి 5 వ తేదీ లోగా పనులు పూర్తి అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. రానున్న మేడారం మహా జాతరను పురస్కరించుకొని ముఖ్యమంత్రి తో పాటు ఉప ముఖ్యమంత్రి, సహచర మంత్రులు, ప్రతిపక్ష నాయకులను ఆహ్వానిస్తున్నామని, అమ్మవార్ల దీవెనలు ప్రతి ఒక్కరిపై, దేశంపై ఉండాలని అన్నారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులను దేవాలయ ప్రాంగణ పునరుద్ధరణ పనులు ఎంతగానో ఆకట్టుకోనున్నాయని, నిస్వార్ధంగా దైవ కార్యక్రమాలను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గద్దెల ప్రాంతాలలో విశాలమైన ప్రదేశాన్ని ఏర్పాటు చేయడంతో రోడ్డు విస్తరణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని, భక్తులకు ఇబ్బందులు కలగకుండా 29 ఎకరాల భూసేకరణ చేపట్టి పనులు పూర్తి చేస్తున్నామని వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆదివాసీ గిరిజనుల అస్తిత్వాన్ని కాపాడుతూ పనులను చేపట్టామని, పాలరాతి శిల్పాలు ఇతర ప్రాంతాల నుండి తీసుకు రావడం కారణంగానే ఆలయ పునరుద్ధరణ పనులు కొంత ఆలస్యంగా జరుగుతున్నాయని తెలిపారు. పాలరాతి శిల్పాలపై గిరిజన సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా రూపొందిస్తున్నామని, అమ్మవార్ల దయతో సకాలంలో పనులు పూర్తి అవుతాయని అభిప్రాయపడ్డారు. రాబోయే తరాల వారికి అమ్మవార్ల చరిత్రలు తెలిసే విధంగా శిల్పాలను ఏర్పాటు చేస్తున్నామని, స్వస్తిక్ ఏర్పాటు విషయంలో గిరిజనుల సాంప్రదాయ ప్రకారంగా ఏర్పాటు చేస్తున్నామని దీనిపై ఎవరు రాద్ధాంతం చేయవద్దని కోరారు. పకృతి దైవాలుగా భావించి సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు ల గొట్టు , గోత్రాల ప్రకారం పనులు చేస్తున్నామని, తామంతా ఒక టీం గా పనిచేస్తూ జాతరను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. మహా జాతరను పురస్కరించుకొని ప్రతి గడప గడప నుండి భక్తులు వచ్చి అమ్మవార్ల దీవెనలు పొందాలని కోరుతూ, జాతర విశిష్టతపై పాత్రికేయులు సైతం ప్రచారం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ మహా జాతరను పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి కోట్లాది రూపాయలతో పనులు చేపట్టడం అర్శించదగ్గ విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి, పి ఆర్ ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారులు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మారుపేరు మనాలి ఠాగూర్..!!

### పాస్టర్ కుటుంబానికి హార్దిక సాయం



**గోదావరిఖని డిసెంబర్ 23 (పీపుల్స్ న్యూస్):** అంతర్గాం మండలం మర్రిపల్లి గ్రామంలోని చర్చి పాస్టర్ ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయం మాజీ కార్పొరేటర్ సన ఫక్రుద్దీన్ ద్వారా తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ వెంటనే స్పందించారు. క్రిస్మస్ పండుగ శుభసందరాన్నీ పురస్కరించుకుని ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్‌ను గ్రామానికి పంపించి పాస్టర్ కుటుంబానికి సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్‌కు అవసరమైన రేషన్ సామగ్రిని అందించడంతో పాటు, ఆయన కుటుంబ సభ్యులకు బట్టలను పంపిణీ చేశారు. పండుగ వేళ పేద కుటుంబానికి అండగా నిలిచి మానవతా ద ృక్పథానికి నిదర్శనంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మనాలి ఠాకూర్ మాట్లాడుతూ, పండుగల సమయంలో ఎవ్వరూ కష్టాల్లో ఉండకూడదన్నదే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆశయమని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, మత, కుల భేదాలు లేకుండా సేవ చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే దంపతుల సేవాభావాన్ని అభినందించారు.

# డ్రైనేజీ మట్టి కుప్పల తొలగింపుతో ప్రజలకు ఊరట



**గోదావరిఖని డిసెంబర్ 23 (పీపుల్స్ న్యూస్):** 32వ డివిజన్ ఎన్టిపిసి అంబేద్కర్ కాలనీలో ఆరు నెలల క్రితం సెంట్రల్ డ్రైనేజీ పనులు చేపట్టినప్పటికీ, తవ్వకాల్లో ఏర్పడిన మట్టి కుప్పలను తొలగించక పోవడం తో వాహనదారులు, ముఖ్యంగా సైకిల్‌పై ప్రయాణించే వారు తరచూ జారి పడిపోతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను ద ృష్టిలో పెట్టుకొని రామగుండం మున్సిపల్ ఇన్‌చార్జి కలెక్టర్ అరుణ శ్రీకి స్థానికులు వినతి పత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఇన్‌చార్జి కలెక్టర్ అరుణ శ్రీ వెంటనే చర్యలు చేపట్టి డ్రైనేజీ పనుల సమయంలో పేరుకుపోయిన మట్టి కుప్పలను తొలగించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో సమస్యకు పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ పాషా, రామగుండం మున్సిపల్ ఎన్టిపిసి సూపర్వైజర్ కుమ్మరి సూర్యలకు, అలాగే సమస్యపై సత్వర స్పందన చూపిన ఇన్‌చార్జి కలెక్టర్ అరుణ శ్రీకి 32వ డివిజన్ అంబేద్కర్ కాలనీ అభివ ృద్ధి కమిటీ అధ్యక్షులు పగడపల్లి నారాయణ క ృతజ్ఞతలు తెలిపారు. ప్రజలభద్రతను దృష్టిలో ఉంచుకునితీసుకున్న ఈ చర్యలవల్ల స్థానికులు హర్షంవ్యక్తం చేస్తున్నారు

# టిఆర్ఎస్ డి పార్టీలో మహిళల బారి చేరికలు..!!

### పార్టీలోకి ఆహ్వానించిన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్





**గోదావరిఖని డిసెంబర్ 23 (పీపుల్స్ న్యూస్):** తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి స్వరూప ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ ఏరియాకు చెందిన మహిళలు మహిళా నాయకురాలు, సుమారు 50 మంది మహిళలు టిఆర్ఎస్ డి పార్టీ విధి విధానాలు పార్టీలోకి స్వఛరేదంగా రావడం జరిగింది. కార్పొరేషన్ పార్టీ అధ్యక్షులు నీలం బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోడేటి శంకర్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై.. అనంతరం పార్టీలో చేరిన మహిళలకు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది అనంతరం శంకర్ గౌడ్, నర్సింగ్ మాట్లాడుతూ..రామగుండం నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళలు తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ లోకి రావడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ నాయకత్వంలో త్వరలో రానున్న కార్పొరేషన్ ఎన్నికలలో రామగుండం కార్పొరేషన్ 60 డివిజన్లలో పోటీ చేసే మహిళలకు పార్టీ పరంగా పెద్దపీట వేస్తామని తెలిపారు. అలాగే నియోజకవర్గలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పార్టీ పక్షాన పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదాసి లక్ష్మి ,ముత్తునూరి రాజమ్మ ,పల్లె మంజుల, సమ్మెట రాణి, దుబ్బాక వనజ,కోట ఉమాదేవి,పారిపెల్లి లక్ష్మి, దేవసాని స్రవంతి ,ముత్తునూరి భారతమ్మ ,కోట స్వరూప, గంధం రాధమ్మ , లతోపాటు పార్టీ నాయకులు బాలసాని కొమురయ్య, ఆవునూరి కుమార్ ,బాలసాని సరోజన తదితరులు అధిక సంఖ్యలో కార్యకర్తలు పార్టీ నాయకులు పాల్గొన్నారు

# చిట్యాల మండల కేంద్రంలోని వైన్స్‌లపై ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా అఖిలపక్ష ఆందోళన

### విద్యార్థులను మద్యపానానికి బానిసలు చేస్తే ఊరుకునేది లేదు - నాయకుల హెచ్చరిక

**చిట్యాల ప్రతినిధి డిసెంబర్ 23 (పీపుల్స్ న్యూస్)**భూపాలపల్లి నియోజకవర్గంలోని చిట్యాల మండల కేంద్రంలో ఉన్న లక్ష్మీనరసింహ వైన్స్ కారణంగా జూనియర్ కాలేజీ విద్యార్థులు మద్యపానానికి బానిసలవుతున్నారని ఆరోపిస్తూ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ వి సి కె యూత్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు అంబాల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్, రాష్ట్ర నాయకులు %-% వరంగల్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి ఎస్ఎఫ్‌కే సాగర్, టీ ఆర్ పి యూత్ జిల్లా అధ్యక్షులు బండి సునిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ – రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడం వల్ల విద్యావ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నమైందని, నిబంధనల ప్రకారం విద్యాసంస్థలకు కనీసం ఒక కిలోమీటర్ దూరంలో ఉండాల్సిన వైన్ షాపులు మండల కేంద్రాల్లో, కాలేజీలకు అతి సమీపంలో కొనసాగడం వల్ల విద్యార్థులు మద్యపానానికి అలవాటుపడి తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల విద్యార్థినీలు,మహిళలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వైన్ షాప్ అనుమతుల విషయంలో ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి, చిట్యాల మండల కేంద్రంలో ఉన్న వైన్ షాపులను ఊరికి దూరంగా తరలించడంతో పాటు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్షాల తరఫున డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం పోలీసులు నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీధర్, విష్ణు, మహేష్ కుమార్, కిట్టు, సిద్ధు, చింటూ, మహేష్తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.











# రామగుండంలో కూల్చివేతలపై తప్పుడు ఆందోళనలు..!!!







### కాంగ్రెస్ నేతల విమర్శ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు మానుకోవాలి : ఈదునూరి హరిప్రసాద్

**గోదావరిఖని డిసెంబర్ 23 (పీపుల్స్ న్యూస్):**రామగుండం పట్టణంలో ఇటీవల జరుగుతున్న కూల్చివేతల అంశాన్ని ఆసరాగా చేసుకుని కొందరు నాయకులు ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని రామగుండం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమక్షంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఈదునూరి హరిప్రసాద్ మాట్లాడుతూ, గతంలో రామగుండంలో ఎవరు ఎమ్మెల్యేగా ఉన్నా కౌశిక హరి అనే వ్యక్తి తన అక్రమ కార్యకలాపాలను యథావిధిగా కొనసాగించేవాడని ఆరోపించారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎన్నికైన తరువాత అక్రమాలకు అవకాశం లేకపోవడంతో, ఇప్పుడు ప్రజల మీద అపారమైన ప్రేమ ఉన్నట్టుగా నటిస్తూ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నాడని తెలిపారు. ఇది ప్రజల పట్ల ఉన్న ప్రేమ కాదని, తన అక్రమ కార్యకలాపాలు నిలిచిపోయిన అసహనంతో చేస్తున్న ప్రయత్న మని ప్రజలు గుర్తించాలన్నారు. అలాగే, కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత నాయకులను అవమానకరంగా కుక్కలతో పోల్చుతూ బహిరంగంగా వ్యాఖ్యలు చేసిన కౌశిక హరిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రామగుండం సీపీ, ఏసీపీలు కాలయాపన చేయకుండా, బహిరంగంగా చేసిన వ్యాఖ్యలను ప్రామాణికంగా తీసుకుని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఇసంపల్లి అంజల్ మాట్లాడుతూ, బసంత్‌నగర్ సిమెంట్ కర్మాగారం, ఆర్ఎఫ్‌సీఎల్, ఎన్టీపీసీ వంటి సంస్థల వద్ద ఎంతమందినుంచి ఎంత మొత్తం వసూలు చేశావన్న విషయం ప్రజలకు తెలియదనుకుంటున్నావా అని ప్రశ్నించారు. ప్రతి అంశానికి సంబంధించిన ఆధారాలు ఉన్నాయని పేర్కొంటూ, ధైర్యం ఉంటే మజీద్ కార్నర్ వద్ద బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు అప్పాసి శ్రీనివాస్ మాట్లాడుతూ, రామగుండం ప్రాంతం విలువలు, సంస్కారాలతో కూడుకున్న ప్రాంతమని, అటువంటి ప్రాంత ప్రతిష్టను అవమానకరమైన మాటలతో దెబ్బతీయడం సరికాదన్నారు. ఎవరైనా మాట్లాడొచ్చుగానీ, అంశంపై సంస్కారంతో మాట్లాడాలని సూచించారు. ఇకపై ఇలాంటి వ్యాఖ్యలు పునరావ ృతమైతే సహించబోమని హెచ్చరించారు. మరో నాయకురాలు సురతార మాట్లాడుతూ, గత 40 సంవత్సరాల్లో జరగని అభివ ృద్ధి ఇప్పుడు జరుగుతుంటే సంతోషించాల్సింది పోయి నిందలు వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పార్టీలు మారుతూ రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బొద్దుల శంకర్, ఎండి మోహిన్, నాయకులు సాదు రమేష్ పటేల్, ఎండి తాజ్ భాయ్, పల్లికొండ రాజేష్, ఎండి జబ్బర్, ముంతాజ్, ఎండి యూసుఫ్ ఖాన్, యాకూబ్, కలవేణి చందు, లడ్డు బాయ్, హీరోలాల్, బట్టారి ప్రణయ్, సాయి, ఇమ్రాన్, సురతార, రజిత, వెంకటమ్మ, చిరు వ్యాపారులు ఎండి యూసుఫ్, అప్పు, అనూజ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లేష్ కు కుల్చిన చోటే బెషరుతుగా షాపు నిర్మాణం చేసి ఇవ్వాలి






### చిరు వ్యాపారులకు నష్టపరిహారం చెల్లించి దుకాణాలు ఉచితంగా ఇవ్వాలి న్యాయం జరుగాకపోతే మున్సిపల్ ముట్టడి రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్

**గోదావరిఖని డిసెంబర్ 23 (పీపుల్స్ న్యూస్)** సుందరీకరణ అభివ ృద్ధి పేరిట దుకణాలు కులగోడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విధ్వంసం స ృష్టిస్తున్నారు కాంగ్రెస్ పాలకులు... గతంలో ఓనర్లు ఉన్నవారిని కిరాయిదారులు మార్చుతున్నారు... అభివ ృద్ధి సాకుతో ఓ పెద కుటుంబాన్ని రోడ్డుమీద పడేసారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తలో అక్రమంగా కుల్చివేసిన ఆకుల మల్లేష్ తిరిగి షాపు నిర్మాణం చేసి ఇవ్వాలని గతంలో కుల్చివేసిన చిరు వ్యాపారులకు నష్టపరిహారం అందించి దుకణాలు నిర్మాణం చేసి ఉచితంగా అందించాలని దినికి పూర్తి భాద్యత స్దానిక ఎమ్మెల్యే తీసుకోవాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. మంగళవారం అక్రమ కుల్చివేతలకు నిరసనగా బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్దానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు . కుల్చివేత బాధితులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ కు వినతి పత్రం అందించారు. రామగుండం లో ప్రజా వ్యతిరేక దుర్మార్గపు పాలన సాగుతుందని కమీషన్ల కోసమే కుల్చడం జరుగుతుందన్నారు. గత రెండు సంవత్సరాల కాలంగా అభివ ృద్ధి సుందరీకరణ సాకుతో రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని కుల్చివేతలతో నాశనం చేశారన్నారు. ఓక పెద కుటుంబానికి చెందిన ఆకుల మల్లేష్ లలిత దంపతులకు చెందిన షాపును మున్సిపల్ వారు చెప్పినవిధంగా సెట్ బ్యాక్ తీసుకోవాలని చెబుతే అధే విధంగా సెట్ బ్యాక్ తీసుకుని మిగిలిన కట్టాడాన్ని ఉంచింతే కాంగ్రెస్ నాయకులు విజయ్ వచ్చి ఎమ్మెల్యే మాట్లాడుతున్నాడని ఆకుల లలిత తో మాట్లాడమని చెప్పి అదే రోజు అర్ధరాత్రి మల్లేష్ షాపును కుల్చడం దుర్మార్గం అన్నారు. మల్లేష్ షాప్ కు పర్మిషన్ ఉన్నా ఎందుకు కుల్చారని ప్రశ్నించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కుల్చివేసిన చిరు వ్యాపారులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి చేపడుతున్న నిర్మాణాల్లో కుల్చివేతకు గురైనా చిరు వ్యాపారులకు ఉచితంగా అందించాలన్నారు. రెండు రోజుల్లో కుల్చిన స్దలంలో తిరిగి నిర్మాణం చేయాలని లేదంటే బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ముట్టడి చేస్తమని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు మూల విజయ రెడ్డి మాజీ కార్పోరేటర్లు కల్వచర్ల క ృష? వేణీ కుమ్మరి శ్రీనివాస్ గాధం విజయ జనగామ కవిత సరోజిని బాదె అంజలి నాయకులు నారాయణదాసు మారుతి బోడ్డుపల్లి శ్రీనివాస్ బుర్రి వెంకటేష్ అచ్చే వేణు పిల్లి రమేష్ దొమ్మేటి వాసు మేతుకు దేవరాజ్ నూతి తిరుపతి ఇరుగురాళ్ల శ్రావన్ నీరటి శ్రీనివాస్ జక్కుల తిరుపతి జిట్టవేన ప్రశాంత్ ఈదూనూరి శ్రీకాంత్ వీరాలాల్ ఆర్శనపల్లి శ్రీనివాస్ కొడి రామకృష? గుంపుల లక్ష్మి నిమ్మరాజుల సాగర్ చింటూ యాసర్ల తిమ్మెతి కనకరాజు గుర్రం పద్మ సూజాత తదితరులు పాల్గొన్నారు



# వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయూరారోగ్యాలతో ఉండాలి











### బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23, (పీపుల్స్ న్యూస్ ) :** వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అకాంక్షించారు. జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట పై గల కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహించిన శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన 2026 సంవత్సర క్యాలెండర్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ లు పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మం, న్యాయం, త్యాగానికి ప్రతీక అయిన వాసవీ మాత ఆశీస్సులు సమాజానికి ఎల్లప్పుడూ ఉండాలన్నారు. అంతకముందు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ నేతి శంకర్ గుప్తా, ఫౌండర్ చైర్మన్ రేగురి ప్రవీణ్ కుమార్ గుప్తా, గౌరవ చైర్మన్ కాశం కైలాసం గుప్తా, అధ్యక్షులు ఉప్పల రమేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు గుప్తా, ట్రెజరర్ మహంకాళి సురేష్ గుప్తా, అడిషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంజి స్వామి గుప్తా, జాయింట్ సెక్రెటరీ అంగడి సత్యనారాయణ గుప్తా, ఉపాధ్యక్షులు లక్ష్మీనరసయ్య గుప్తా, షెర్విరాల క ృష?మూర్తి గుప్తా, పులిగిల్ల నర్సింహులు గుప్తా, గజ్జి ఉపేందర్ గుప్తా, డివిజన్ మైనార్టీ నాయకులు అజమ్, నాయకులు పాపులు గౌడ్, బాబు గౌడ్, మల్లేష్ గౌడ్, జైహింద్, బ్రహ్మానంద చారి, అంజయ్య, మహేందర్, నాని, విగ్నేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సంఘ సభ్యులందరూ ఐకమత్యంగా ఉండి సంఘ అభివృద్ధికి కృషి చేయాలి

### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 23, (పీపుల్స్ న్యూస్ ) :** సంఘ సభ్యులం దరూ ఐకమత్యంగా ఉండి సంఘ అభివృద్ధికి క ృషి చేస్తే వేగవం తమైన అభివ ృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్, కైసర్ నగర్ లోనీ ఓం మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బోర్ %ఒ% ట్రాన్స్ ఫార్మర్ ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై బోరు ప్రారంభించగా, సుమారు 5 లక్షల రూపాయల సొంత నిధులతో బోరును వేయించి నాయి బ్రాహ్మణ సేవా సంఘం అభివ ృద్ధికి నిత్యం క ృషి చేస్తున్న ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కి సంఘ సభ్యులు క ృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందరరేగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ సంఘం శరణం గచ్చామి, ఐకమత్యమే మహాబలమని అన్నారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులల్లో భాగంగా నూతనంగా బోరును, ట్రాన్సార్మర్లను ప్రారంభించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో నాయి బ్రాహ్మణుల సేవా సంఘం భవన నిర్మాణాన్ని పూర్తిచేసి నాయి బ్రాహ్మణుల అభ్యున్నతికి క ృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఓ మణికంఠ నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు గడిల వెంకటేశ్వర్లు నాయి, ప్రధాన కార్యదర్శి విఎస్ఆర్ వెంకటేష్ నాయి , మాజీ అధ్యక్షులు రేనయ్య నాయి, మాజీ ప్రధాన కార్యదర్శి పరమేష్ నాయి, మాజీ ఎలక్షన్ కమిటీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ , సంఘ సభ్యులు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, తెలంగాణ సాయి, ఇబ్రహీం ఖాన్, మూసా ఖాన్, సుంకరి చందు, నాగేష్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సాయిబాబ, నవీన్, శ్రీరాములు గౌడ్, చంద్ర శేఖర్ గౌడ్, ప్రసాద్, శివా నాయక్, జునైద్, గౌస్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# హద్దు మీరితే.. 'హ్యాపీ' న్యూ ఇయర్ ఉండదు!

### కొత్త సంవత్సరం పేరిట నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు హైదరాబాద్ సీపీ సజ్జనర్ హెచ్చరిక.









**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, డిసెంబర్ 23, (పీపుల్స్ న్యూస్ ) :** నూతన సంవత్సర వేడుకల పేరుతో రోడ్లపై హంగామా స ృష్టిస్తూ, హద్దు మీరితే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. తాగి వాహనాలు నడిపే వారిపై బుధవారం నుంచి న్యూ ఇయర్ రోజు వరకు నగరవ్యాప్తంగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ డ్రైవ్స్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బంజారాహిల్స్లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(టీజీఐసీసీసీ) లో మంగళవారం క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకల బందోబస్తుపై నగర సీపీ వీసీ సజ్జనర్, క్షేత్రస్థాయి అధికారులతో వీడియో కానారేన్స్ నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లపై ఆయన కీలక సూచనలు చేశారు. హాట్ స్పాట్లు, గతంలో నేరాలు జరిగిన ప్రాంతాల్లో సిబ్బందిని మోహరించాలని, పాత నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని సూచించారు. డిసెంబరు 31 రాత్రి నగరవ్యాప్తంగా 100 ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతామని సీపీ తెలిపారు. ఇందుకోసం 7 ప్లాటూన్ల అదనపు బలగాలను రంగంలోకి దించుతున్నామన్నారు. కొత్త సంవత్సరం జోష్లో మోతాదు మించి తాగి వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడితే వాహన సీజ్తో పాటు రూ.10 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ను శాశ్వతంగా రద్దు చేసే అవకాశం కూడా ఉందన్నారు. పార్టీలకు వెళ్లేవారు ముందుగానే 'డెసిగ్నేటెడ్ డ్రైవర్'ను ఏర్పాటు చేసుకోవాలని లేదా క్యాబ్లను ఆశ్రయించాలని సూచించారు. యువత రోడ్లపై రేసింగ్లు, వీలింగ్లు, ర్యాష్ డ్రైవింగ్కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. 2026 స్వాగత వేడుకలు ప్రజల జీవితాల్లో తీపి జ్ఞాపకాలుగా మిగలాలే తప్ప, చేదు అనుభవాలుగా మారకూడదని సీపీ హితవు పలికారు. డిసెంబరు 31 రాత్రి పబ్లు, త్రీస్టార్, ఆపై స్థాయి హోటళ్లలో జరిగే వేడుకలకు అర్ధరాత్రి 1 గంట వరకే అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. శబ్ద కాలుష్య నిబంధనలు కచ్చితంగా పాటించాలని, డెసిబెల్స్ పరిమితి దాటితే సౌండ్ సిస్టమ్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈవెంట్లలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం జరిగినా, అశ్లీల న ృత్యాలకు తావిచ్చినా యాజమాన్యాలదే పూర్తి బాధ్యత అని, అలాంటి వారి లైసెన్సులు రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.వేడుకల్లో మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సీపీ వివరించారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, పార్టీ వెన్యూలు, జంక్షన్లలో మఫ్టీలో 15 షీ టీమ్స్ నిఘా ఉంచుతాయని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే తక్షణమే అరెస్టు చేస్తామని వెల్లడించారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ, సురక్షితంగా 2026కు స్వాగతం పలకాలని కోరారు. ఈ వీడియో కానారేన్స్లో అదనపు సీపీ(క్రైమ్స్) ఎం. శ్రీనివాసులు, వివిధ విభాగాల డీసీపీలు ఎన్.శ్వేత, రక్షితాక ృష?మూర్తి, రూపేష్, ఆర్. వెంకటేశ్వర్లు, వి.అరవింద్ బాబు, లావణ్య నాయక్ జాదవ్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఇమ్మానుయేల్ ఏమ్.బి. చర్చ్ లో ఆనందోత్సాహాల మధ్య యూత్-క్రిస్మస్ వేడుకలు



**సనత్ నగర్, డిసెంబర్ 23, (పీపుల్స్ న్యూస్ ) :** క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని, సనత్ నగర్ డివిజన్ ఇమ్మానుయేల్ ఏమ్.బి. చర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'యూత్-క్రిస్మస్' వేడుకలు సోమవారం సాయంత్రం అంబరాన్నంటాయి. ఈ ఉత్సవాలకు లిటిల్ బ్లెస్సింగ్ చిల్డ్రన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు ఏమ్.జె. పరంజ్యోతి ముఖ్య అతిథిగా హాజరై వాక్యోపదేశం చేశారు. క్రైస్తవ సోదర, సోదరీమణులకు ఆయన ముందుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ సూర్తిని, యేసుక్రీస్తు నిస్వార్థమైన ప్రేమ సందేశాన్ని వివరిస్తూ, సభలో పాల్గొన్న వారందరికీ అమూల్యమైన సందేశాన్ని అందించారు. యూత్ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, క్విజ్ పోటీలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ థీమ్తో యవ్వనస్థులు సమైక్యంగా ప్రత్యేక క్రిస్మస్ గీతాలను ఆలపించి, ఆకర్షణీయమైన న ృత్యాలు చేశారు. ఈ ప్రదర్శనలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా చర్చ్ సభ్యులు, కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని, క్రిస్మస్ ఉత్సవాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్లు రేవ్. ఎర్ర శ్రీనివాస్, రేవ్. ఏమ్.జె. క్లెమెంట్, యూత్ ఛైర్మెన్ సానిల్, సభ్యులు బన్నీ, అనిల్, జెస్సీ, స్టెల్లా, వసుంధర, అనురాధ, జెస్సికా, షారన్, రెచల్, క్రిస్సీ, ఉదయ్, రత్నం, సుమాంజలి, జయంతి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విశేష ప్రతిభ కనబరిచిన అధికారులకు ,పోలీస్ సిబ్బందికి రివార్డులు అందజేత






**హైదరాబాద్,క్రైమ్ బ్యూరో, డిసెంబరు 23 , (పీపుల్స్ న్యూస్ ) :** తెలంగాణ పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ, విశేష ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి మంగళవారం రివార్డులు అందజేశారు. డిజిపి కార్యాలయంలో నిర్వహించిన 'మెగా రివార్డు మేళా'లో భాగంగా అడిషనల్ డిజిపి (టెక్నికల్ సర్వీసెస్) వి .వి శ్రీనివాసరావు ఉత్తమ సేవలు అందించిన 160 మంది సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. పోలీసు స్టేషన్లు, జిల్లా యూనిట్ల స్థాయిలో సాంకేతికతను ప్రజలకు చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించిన వారికి ఈ సందరరేగా ప్రశంసా పత్రాలు, రివార్డులు అందజేశారు. ఈ సందరరేగా అడిషనల్ డిజిపి వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఐటీ సెల్ కోఆర్డినేటర్లు, ఐటీ కోర్ టీమ్ సభ్యులు 80 మందికి, టెక్ టీమ్ సభ్యులు (ఈ-కాప్స్) 71 మందికి, ఐటీ%ఒ%సీ , ఇతర సాంకేతిక సహాయక సిబ్బంది 09 మందికి రివార్డులను అందజేసినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో డిజిటల్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలోనూ, 'ఈ-పోలీసింగ్' ప్లాట్ఫారమ్లు నిరంతరాయంగా పనిచేసేలా చూడటంలోనూ సిబ్బంది క ృషి అభినందనీయమన్నారు. డేటా ఆధారిత విచారణ, పౌర సేవలను మరింత పారదర్శకంగా అందించడంలో సాంకేతిక విభాగం పోలీసు శాఖకు వెన్నెముకలా నిలుస్తోందని కొనియాడారు. వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా 'స్మార్ట్ పోలీసింగ్' లక్ష్యాలను చేరుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఐటీ%ఒ%సీ ,ఎస్పీ (ఇన్ఛార్జ్ డీఐజీ) కిరణ్ కుమారి, ఎస్పీ (పీసీ%ఒ%ఎస్) జి.లక్ష్మీ గౌతమి, అడిషనల్ ఎస్పీ రవిచంద్ర, డీఎస్పీలు ఖాజా మొయినుద్దీన్, నవీన్ కుమార్, శాంతి తదితరులు పాల్గొన్నారు


# చలిగా ఉందని కాళ్ల నుంచి తల వరకు మొత్తం దుప్పటితో కప్పేస్తున్నారా? ఎంత డేంజరో తెలుసా..



ఈ ఏడాది శీతాకాలం దడ పుట్టిస్తుంది. గరిష్ట స్థాయిలో చలి రోజురోజుకూ పెరుగుతోంది. ఉషో?గ్రత తగ్గినప్పుడు చలి నుండి మనల్ని రక్షించుకోవడానికి మనం సహజంగానే ముఖంతో సహా ఒళ్లంతా దుప్పటితో కప్పుకుని నిద్రపోతాం. ఇది ఉషో?గ్రతను పెంచడంలో సహాయపడుతుంది. అంతే కాదు ఇది చాలా హాయిగా అనిపిస్తుంది. కానీ ఇటీవలి పరిశోధనల ప్రకారం...ఈ ఏడాది శీతాకాలం దడ పుట్టిస్తుంది. గరిష్ట స్థాయిలో చలి రోజురోజుకూ పెరుగుతోంది. ఉషో?గ్రత తగ్గినప్పుడు చలి నుండి మనల్ని రక్షించుకోవడానికి మనం సహజంగానే ముఖంతో సహా ఒళ్లంతా దుప్పటితో కప్పుకుని నిద్రపోతాం. ఇది ఉషో?గ్రతను పెంచడంలో సహాయపడుతుంది. అంతే కాదు ఇది చాలా హాయిగా అనిపిస్తుంది. కానీ ఇటీవలి పరిశోధనల ప్రకారం ఈ రకమైన అభ్యాసం శ్వాసకోశ వ్యవస్థపై గణనీయమైన ఒత్తిడిని కలిగిస్తుందని తేలింది. రాత్రిపూట ముఖాన్ని కప్పుకోవడం వల్ల శ్వాస, ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరించారు. కాబట్టి ఇది ఆరోగ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం..నిద్రపోయేటప్పుడు మన ముఖాన్ని దుప్పటి లేదా బెడ్ షీట్ తో కప్పుకోవడం వల్ల మనం పీల్చే గాలి (కార్బన్ డయాక్సైడ్) అక్కడే చిక్కుకుపోయి బయటకు కోవడానికి స్థలం లేకుండా పోతుంది. ఫలితంగా మనం తెలియకుండానే కార్బన్ డయాక్సైడ్ ను పదే పదే పీల్చుకుంటాం. ఇది శరీరానికి లభించే తాజా ఆక్సిజన్ స్థాయిని తగ్గిస్తుంది. ఇది ఉదయం నిద్రలేచినప్పుడు తలనొప్పి, రోజంతా అలసిపోయినట్లు అనిపించడం, ఏకాగ్రత లేకపోవడం, నిద్రలో తరచుగా మేల్కొవంటి వంటి సమస్యలకు దారితీస్తుంది. అంతేకాకుండా ముఖాన్ని కప్పుకోవడం వల్ల ఆ ప్రాంతంలో తేమ, చెమట పేరుకుపోతుంది. దుప్పటిపై ఉన్న దుమ్ము, బ్యాక్టీరియా కూడా చర్మంలోకి రావచ్చు. ఇది మొటిమలు, వాపు వంటి సమస్యలకు దారితీస్తుంది. నిద్రలో శరీర ఉషో?గ్రత పెరుగుదల నిద్రకు అంతరాయం కలిగిస్తుంది.ముఖాన్ని దుప్పటితో కప్పుకుని నిద్రపోవడం ఎవరికి ఎక్కువ ప్రమాదమంటే..ఉబ్బసం, సైనస్, అలెర్జీ సమస్యలు ఉన్నవారికి ముఖ్యంగా శిశువులకు ఈ అలవాటు చాలా ప్రమాదకరం.తీసుకోవల్సిన జాగ్రత్తలుఎల్లప్పుడూ మీ భుజాల వరకు మాత్రమే దుప్పటి లేదా బెడ్ షీట్ కప్పుకోవడం అలవాటు చేసుకోవాలి.వెచ్చగా ఉండటానికి మందపాటి దుస్తులు లేదా సాక్స్ ధరించాలి.కాటన్ బెడ్డింగ్ వాడాలి.మీరు వెలుతురు లేకుండా చీకటిలో ఉండాలనుకుంటే ముఖం మీద దుప్పటి లేదా బెడ్ షీట్ వేసుకునే బదులు కంటికి మాస్క్ ధరించాలి.మీ పాదాల దగ్గర వేడి నీటి సీసాలు ఉంచుకోవడం వల్ల శరీర ఉషో?గ్రతను అదుపులో ఉంచవచ్చు.

# దేశ అంతర్గత భద్రత సవాళ్లకు దీటైన జవాబులు

**దిల్లీ :** 2025 సంవత్సరంలో ఉగ్రవాద పిశాచాల నుంచి భారత్ పెనుసవాళ్లను ఎదుర్కొంది. దేశంలో అలజడిని, అస్థిరతను, అశాంతిని సృష్టించేందుకు, పర్యాటకాన్ని దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత ఉగ్రవాద శక్తులు యత్నించాయి. ఏప్రిల్ 22న కశ్మీరులోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని, నవంబరు 10న దిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన బ్లాస్ట్‌ను, నవంబరు 14న కశ్మీరులోని శ్రీనగర్‌లో జరిగిన ఎటాక్‌ను ఈ కోణంలోనే చూడాల్సి ఉంటుంది. దిల్లీలో బ్లాస్ట్‌కు పథక రచన చేసిన ఉగ్రవాదుల్లో ఉన్నత విద్యావంతులు, వైట్ కాలర్ పనులు చేసేవారు ఉండటం కలకలం రేపింది. ఈనేపథ్యంలో ఓ వైపు 'ఆపరేషన్ సిందూర్'తో పాక్ ఉగ్రవాద శక్తులపై ఉక్కుపాదాన్ని మోపుతూనే, మరోవైపు మావోయిజాన్ని నిర్మూలించే దిశగా భారత్ వడివడిగా అడుగులు వేసింది. ఈక్రమంలో పలువురు మావోయిస్టు దిగ్గజ నేతలు, పెద్దసంఖ్యలో మావోయిస్టు పార్టీ సభ్యులు సరెండర్ అయ్యారు. భారత ఆర్థిక వ్యవస్థ ప్రగతి ప్రయాణాన్ని ప్రభావితం చేసిన ఈ ఘటనల కీలక వివరాలతో ఈటీవీ భారత్ '2025 – ఇయర్ ఎండర్' మీకోసం2025 ఏప్రిల్ 22 : పహల్గాం ఉగ్రదాడిజమ్ముకశ్మీరులోని బైసరన్ లోయను 'మినీ స్విట్జర్లాండ్' అని పిలుస్తారు. ఈ లోయలోని పహల్గాం ప్రాంతం ప్రముఖ టూరిస్ట్ స్పాట్. నిత్యం అక్కడికి ఎంతోమంది పర్యటకులు వెళుతుంటారు. ఈ ఏడాది ఏప్రిల్ 22న దట్టమైన అటవీ మార్గం మీదుగా పహల్గాంలోకి దాదాపు నలుగురు నుంచి ఏడుగురు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు చొరబడ్డారు. వారంతా భారత ఆర్మీ యూనిఫామ్ ధరించి వచ్చారు. జమ్ముకశ్మీరులోని దాదాపు 15 మంది స్థానికుల నుంచి వీరికి వివిధ రకాల సహాయ సహకారాలు అందాయి. ఉగ్రవాదులు అటవీ మార్గంలో పహల్గాంకు వచ్చే క్రమంలో కశ్మీరుకు చెందిన పర్వేజ్ అహ్మద్ జోథర్, బషీర్ అహ్మద్ జోథర్ వసతి, ఆహార ఏర్పాట్లు చేశారు. కశ్మీర్ వాస్తవ్యుడైన మహ్మద్ యూసుఫ్ కటారియా ఉగ్రవాదులు భారత ఆర్మీకి దొరకకుండా బైసరన్ లోయలోని అడ్డదారుల




మీదుగా పహల్గాం దాకా తీసుకెళ్లాడు. ఈ ఉగ్రదాడి ప్లానింగ్ తయారీలో కశ్మీరుకు చెందిన ఆదిల్ హుస్సేన్ థోకర్, అహ్సాన్ కీలక పాత్ర పోషించారు.మతం, కలిమా, సున్నతి అడిగి మరీ చివరకు ఏప్రిల్ 22న మధ్యాహ్నం 2:45 గంటలకు పహల్గాంలో ఉగ్రదాడి జరిగింది. ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు, పర్యటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. పర్యటకుల పేర్లు, మతం అడిగి మరీ ఫైరింగ్ చేశారు. ఇస్లామిక్ కలిమా చదవాలని టూరిస్టులను బలవంతపెట్టారు. సున్నతి చేయించుకున్నారో లేదో చూడటానికి పురుషులను ప్యాంట్లు విప్పమన్నారు. సున్నతి లేని పురుషులను పాయింట్ బ్లాంక్ రేంజులో కాల్చి చంపారు. ఈ రక్తపాతాన్ని ఉగ్రవాదులు తమ బాడీ కెమెరాలతో రికార్డ్ చేశారు. పర్యటకులు ఉన్న ప్రదేశానికి చుట్టూ ఏడు అడుగుల కంచె ఉంది. ఆ కంచెను మూసివేసి పర్యటకులు అక్కడి నుంచి పారిపోకుండా ఉగ్రవాదులు అడ్డుకున్నారు. అక్కడే ఉన్న స్థానికుడు(పహల్గాం వాసి) సయ్యద్ ఆదిల్ హుస్సేన్ షా ఉగ్రవాదులతో వీరోచితంగా పోరాడాడు. వాళ్లను అడ్డుకొని, పర్యాటకుల ప్రాణాలను కాపాడేందుకు యత్నించాడు. అయితే అతడిని ఉగ్రవాదులు దారుణంగా హత్య చేశారు. ఈ ఉగ్ర దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో 25 మంది భారతీయులు, ఒకరు నేపాల్ వాసి. మృతులలో ఇండియన్ నేవీ ఆఫీసర్, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారి, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆఫీసర్ కూడా ఉన్నారు.శాటిలైట్ ఫోన్ ఆన్ చేసి దొరికిపోయారు పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడిన అనంతరం ఉగ్రవాదులు పీర్ పంజాల్ పర్వతశ్రేణుల మీదుగా జమ్ముకశ్మీరులోని శ్రీనగర్ పరిధిలో ఉన్న దచిగాం అడవుల్లోకి పారిపోయారు. ఉగ్రవాదులను పట్టుకునేందుకు భారత సైన్యం 'ఆపరేషన్ మహాదేవ్'ను నిర్వహించింది. పహల్గాం చుట్టూ ఉన్న అడవుల్లో ముమ్మరంగా సెర్చ్ ఆపరేషన్‌ను నిర్వహించింది. ఈక్రమంలో శ్రీనగర్ శివారులోని హర్వాన్ – దచిగాం అడవుల నుంచి అనుమానాస్పద కమ్యూనికేషన్ సిగ్నల్స్ విడుదల కావడాన్ని మే 22న భారత భద్రతా సంస్థలు గుర్తించాయి. కానీ కచ్చితమైన లొకేషన్ ట్రాక్ కాలేదు. అయితే జులై 26న ఆ అడవుల్లోని ఉగ్రవాదులు హువావీ శాటిలైట్ ఫోన్, టీ82 అల్ట్రాసెట్ కమ్యూనికేషన్ డివైజ్‌లను ఆన్ చేశారు. ఆ వెంటనే భారత భద్రతా బలగాలకు చెందిన సెన్సర్లకు కచ్చితమైన లొకేషన్ దొరికిపోయింది. 2025 జులై 28న తొలుత ఒక డ్రోన్‌ను ఆ లొకేషన్‌పైకి పంపారు. అది అక్కడి ఫొటోలు, వీడియోలను తీసి పంపింది. తద్వారా ఆ లొకేషన్‌లోనే ఉగ్రవాదులు దాక్కున్నట్లు నిర్ధారణ అయింది. ఆ వెంటనే భద్రతా బలగాలు హర్వాన్ – దచిగాం అడవుల్లోని నిర్దిష్ట లొకేషన్‌కు చేరుకొని సులేమాన్, హంజా ఆఫ్ఘని, జిబ్రాన్‌లను ఎన్‌కౌంటర్ చేశాయి. వీరు పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్నారని నిర్ధారించారు. ఆ అడవుల్లో నివసించే పలు గిరిజన తెగల ప్రజలు అందించిన సమాచారం కూడా ఈ ఆపరేషన్ సక్సెస్‌కు ప్రధాన కారణమైంది.

# అస్సాంలో నిరసన హింసాత్మకం వెస్ట్ కర్బి ఆంగ్లాంగ్ జిల్లాలో సెక్షన్ 163



**గౌహతి:** అస్సాం(రాష్ట్రంలోని పశ్చిమ కర్బి ఆంగ్లాంగ్ జిల్లాలో భారతీయ న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ 163 కింద ఆంక్షలు విధించారు. శాంతి, భద్రతల నేపథ్యంలో ఆ ఆంక్షలు అమలు చేస్తున్నారు. జిల్లా మెజిస్ట్రేట్ నిరోలా పాంగ్‌చోపీ ఆ నిషేధ ఆజ్ఞలు జారీ చేశారు. డిసెంబర్ 22వ తేదీ నుంచి జిల్లాలో సెక్షన్ 163 కింద ఆంక్షలు అమలు అవుతున్నట్లు చెప్పారు. మత, వర్గ విద్వేషాలకు తావుఇవ్వకుండా ఉండే రీతిలో, ప్రజా ప్రాపర్టీకి ధ్వంసం కలగకుండా చూసేందుకు ఆ బృందానికి నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది.కర్బి ఆంగ్లాంగ్ జిల్లాలో సోమవారం జరిగిన నిరసన ప్రదర్శనపై పోలీసులు ఫైరింగ్ చేపట్టారు. ఆ కాల్పుల్లో నలుగురు గాయపడ్డారు. గ్రేజింగ్ రిజర్వ్ ల్యాండ్‌లో ఆక్రమణలను అడ్డుకుంటూ నిరసనకారులు ఆందోళన చేపట్టారు. వారిని చెదరగొట్టే సమయంలో పోలీసులు కూడా గాయపడ్డారు. కర్బి ఆంగ్లాంగ్ ఆటానమస్ కౌన్సిల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ తులీరామ్ రోహంగాంగ్ ఇంటికి నిరసనకారులు నిప్పుపెట్టడంతో డొంకమోకంలో పరిస్థితి అదుపు తప్పింది.అయితే ఇండ్లల్లో చెలరేగిన మంటల్ని అగ్నిమాపక సిబ్బంది ఆర్పేసింది. 12 రోజులు జరుగుతున్న ఆమరణ దీక్షను చెదరగొట్టే క్రమంలో తొలుత ఖేరోనిలో విధ్వంసం జరిగింది. ప్రొఫెషనల్ గ్రేజింగ్ రిజర్వ్(పీజీఆర్), విలేజ్ గ్రేజింగ్ రిజర్వ్(వీజీఆర్) భూముల ఆక్రమణను అడ్డుకోవాలని కోరుతూ నిరసనకారులు డిమాండ్ చేశారు.

# ఢిల్లీలో బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద ఉద్రిక్తత

**ఢిల్లీ :** నాలుగు రోజుల కిందట హిందూ వ్యక్తి దీపు చంద్ర దాస్ హత్యను ఖండిస్తూ దేశ రాజధాని ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ ఎదుట విశ్వ హిందూ పరిషత్ సహా హిందూ సంఘాలు మంగళవారం ఉదయం భారీ నిరసన చేపట్టాయి. ఈ సందర్భంగా బారికేడ్లను తోసుకుంటూ ఆందోళనకారులు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో నిరసనకారులు, పోలీసుల మధ్య ఘర్షణకు దారితీసింది. వీహెచ్‌పీ ఆందోళనకు పిలుపునివ్వడంతో బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద ముందుస్తుగానే భారీ భద్రతను కల్పించారు. పోలీసులు, పారామిలటరీ బలగాలను అక్కడ మోహరించారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, హింసకు వ్యతిరేకంగా హిందూ జాగరణ్ మంచ్, విశ్వహిందూ పరిషత్‌లు ఆ దేశ వీసా అప్లికేషన్ సెంటర్ వద్ద సోమవారం నిరసనలు చేపట్టారు. రెండు అంచెల్లో బారికేడ్లను ధ్వంసం చేసి లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేశారు. ముందుగానే అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎటువంటి అవాంఛనీయ ఘటన చోటుచేసుకుంటూ చర్యలు తీసుకున్నాయి.ఇదిలా ఉండగా, బంగ్లాదేశ్‌లోని ఇండియన్ హై కమిషనర్ ప్రణయ్ వర్మకు బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల శాఖ సమన్లు జారీచేసినట్టు మీడియా నివేదించింది. గతేడాది రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి



నాయకుడు షరీష్ ఉస్మాన్ హడీ గతవారం జరిగిన కాల్పుల్లో చనిపోయిన తర్వాత బంగ్లాదేశ్‌లో మళ్లీ హింస ప్రజ్వరిల్లింది. పెద్ద సంఖ్యలో రోడ్లపైకి వచ్చిన ఇస్లామిక్ వేర్పాటువాదులు విధ్వంసానికి పాల్పడ్డారు. భారత హైకమిషన్, కాన్సులేట్స్ సహా హిందూ మైనార్టీలను లక్ష్యంగా చేసుకున్నారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరు దేశాలూ తాత్కాలికంగా వీసా ప్రక్రియను నిలిపివేశాయి.బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై జరుగుతోన్న దాడులు, మత ప్రదేశాలు, ఆలయాల విధ్వంసం ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఓ గార్మెంట్ ఫ్యాక్టరీలో పనిచేసే దీపు చంద్ర దాస్ మహమ్మద్ ప్రవక్తను అవమానించాడనే ఆరోపణలతో దాడిచేసి కొట్టి చంపారు. అనంతరం జాతీయ రహదారిపైకి ఈడ్చుకొచ్చి మధ్యలో ఉన్న చెట్టుకు వేలాడదీసి నిప్పంటించారు. ఈ అమానవీయ ఘటనను అడ్డుకోడానికి పోలీసులు సహా ఏ ఒక్కరూ ప్రయత్నించలేదు. అతడు దైవదూషణ చేశాడన దానికి ఎటువంటి ఆధారాలు లేవని తర్వాత పోలీసులు ప్రకటించారు. అక్కడ జరుగుతోన్న పరిణామాలు, మైనార్టీల భద్రత, దౌత్య ఆందోళన వ్యక్తం చేసిన భారత్.. అదే సమయంలో ఢాకా నుంచి వస్తోన్న తప్పుదోవ పట్టించే కథనాలను తిరస్కరిం చింది.ఢిల్లీ ఆందోళనలో సర్వ భారతీయ హిందీ బెంగాలీ సంగతన్, వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ సభ్యులు పాల్గొన్నారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ సౌత్ క్యాంపస్ మెట్రో స్టేషన్ వద్ద.. బంగ్లాదేశ్‌లో హిందువులు, వారి భద్రతపై నినాదాలు చేశారు. 'భారత్ మాతా కీ జై', 'యూనస్ సర్కారు హోష్ మే ఆవో', 'హిందూ హత్యలు బంద్ కరో' అంటూ నినదించారు.

# బంగ్లాదేశ్ లో సకాలంలోనే ఎన్నికలు



**బంగ్లాదేశ్ :** ఇంఖిలాబ్ మంచ్ అధికార ప్రతినిధి ఉస్మాన్ హాదీ పై హత్య దరిమిలా బంగ్లాదేశ్ లో మరోసారి హింస చెలరేగిన విషయం తెలిసిందే. వేల సంఖ్యలో ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసన వ్యక్తం చేస్తున్నారు. దీంతో బంగ్లాలో అశాంతి నెలకొంది. ఈ నిరసనల వేళ బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ కీలక ప్రకటన చేశారు. బంగ్లాదేశ్‌లో ఎన్నికలు సకాలంలో జరుగుతాయని తెలిపారు. ఈ విషయాన్ని భారత్‌లోని అమెరికా దౌత్యవేత్త సెర్గియో గోర్ కు తెలియజేశారు.సెర్గియో గోర్‌తో యూనస్ ఫోన్‌లో సంభాషించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలనే తన నిబద్ధతను యూనస్ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. మాజీ ప్రధాని షేక్ హసీనా పాలన గురించి ప్రస్తావిస్తూ.. నిరంకుశ పాలన సమయంలో దొంగలించిన తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నా రని యూనస్ వ్యాఖ్యానించారు.'హసీనా మద్దతుదారులు ఎన్నికల ప్రక్రియకు అంతరాయం కలిగించేందుకు మిలియన్ల డాలర్లు ఖర్చు చేస్తున్నారు. దేశం విడిచి పారిపోయిన వారు హింసను ప్రేరేపిస్తున్నారు. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉంది. ఎన్నికలకు 50 రోజుల సమయం ఉంది. స్వేచ్ఛగా, న్యాయంగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించాలనుకుంటున్నాము' అని సెర్గియోతో యూనస్ అన్నారు.

# మదర్సా టీచర్లకు పోలీసు చర్యల నుంచి రక్షణ ఇచ్చే బిల్లు రద్దు




**ఆంధ్రజ్యోతి, డిసెంబర్ 23:** ఉత్తర్ ప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ హయాంలో (2016లో) తీసుకొచ్చిన మదర్సా టీచర్లకు పోలీసు చర్యల నుంచి రక్షణ ఇచ్చే బిల్లు రద్దు చేసింది.సదరు బిల్లు ప్రకారం, మదర్సా ఉపాధ్యాయులు లేదా సిబ్బందిపై ఎలాంటి అక్రమాలు (ఆర్థిక లోపాలు లేదా ఇతర నేరాలు) వెలుగులోకి వచ్చినా, పోలీసులు నేరుగా చర్యలు తీసుకోలేకపోయేవారు. ప్రత్యేక అనుమతులు అవసరమయ్యేవి. అఖిలేష్ యాదవ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకొచ్చిన సదరు చట్టం వారికి ఒక రకమైన రక్షణ కల్పించేది.ఇప్పుడు ఈ బిల్లు రద్దుతో, మదర్సా సిబ్బందిపై ఎలాంటి ఫిర్యాదు లేదా ఆధారాలు ఉంటే పోలీసు నేరుగా దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవచ్చు. యోగి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని 'కాన్ సే ఉపర్ కోఈ వర్గ నహీ' (చట్టానికి ఎవరూ అతీతం కాదు) అనే సూత్రంతో సమర్థించింది.ఈ మార్పు మదర్సాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఇది మదర్సా విద్యావ్యవస్థలో జరిగే అక్రమాలను అరికట్టడానికి సహాయపడుతుందని యోగీ ప్రభుత్వం భావిస్తోంది.


# రాహుల్ ది భారత్ బద్‌నామ్ యాత్ర

**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జర్మనీ రాజధాని బెర్లిన్‌లో కేంద్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలు దేశ రాజకీయాల్లో తీవ్ర దుమారాన్ని రేపాయి. హర్టీ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాహుల్ గాంధీ, భారత ప్రజాస్వా మ్యం, రాజ్యాంగం, స్వతంత్ర సంస్థలపై బీజేపీ ప్రభుత్వం దాడి చేస్తోందని ఆరోపించారు. ఈడీ, సీబీఐ, ఎన్నికల కమిషన్ వంటి సంస్థలను రాజకీయ ఆయుధాలుగా వాడుకుంటోందని విమర్శిం చారు.'సంస్థల స్వాధీనం–రాజ్యాంగానికి ముప్పు'భారత్‌లో సంస్థలన్నీ బీజేపీ ఆధీనంలోకి వెళ్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగంలోని సమానత్వ సూత్రాలను నిర్వీర్యం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా ఈడీ, సీబీఐలు ప్రతిపక్ష నేతలపై మాత్రమే కేసులు పెడుతు న్నాయని, అధికార పార్టీ నేతలపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వ్యాపారులు కాంగ్రెస్‌కు మద్దతిస్తే ెదిరింపులు ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిపారు.'వోట్ థెఫ్ట్ జరిగింది' అంటూ సంచలన వ్యాఖ్యలు వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో ఓటు చోరీ జరిగిందని రాహుల్ గాంధీ మరోసారి ఆరోపించారు. హరియాణా ఎన్నికల్లో తాము గెలిచామని, మహారాష్ట్ర ఎన్నికలు న్యాయంగా జరగలేదని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో ఒకే వ్యక్తి పేరు పలుమార్లు




నమోదైనట్లు ఆధారాలు చూపించినా ఎన్నికల కమిషన్ స్పందించలేదన్నారు. హరియాణాలో ఒక బ్రెజిలియన్ మహిళ పేరు 22 సార్లు ఓటర్ల జాబితాలో ఉందని ఉదాహరణగా పేర్కొన్నారు.విదేశాల్లో భారత్ ప్రతిష్ఠను దిగజారుస్తున్నారని బీజేపీ విమర్శరాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ, విదేశీ పర్యటనలు అంటే భారత్‌ను విమర్శించడం రాహుల్ గాంధీకి అలవాటుగా మారిందన్నారు. భారత్‌ను అవమానించడం, చైనాకు పరోక్షంగా మద్దతివ్వడం కాంగ్రెస్ నేతల స్వభావమని ఆరోపించారు. భారత వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి దేశానికి మండిపడ్డారు.మోడ్రన్ డే గెబ్బెల్స్ అంటూ సీఆర్ కేశవన్ ఘాటు వ్యాఖ్యలు బీజేపీ జాతీయ ప్రతినిధి సీఆర్ కేశవన్ మరింత తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీని 'మోడ్రన్ డే గెబ్బె ల్స్'గా అభివర్ణించిన ఆయన, భారత్‌ను అంతర్జాతీయంగా దూషించడం రాహుల్ లక్ష్యమన్నారు. జార్జ్ సోరోస్ మాటలను అనుకరిస్తూ దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాహుల్‌ను లీడర్ ఆఫ్ ప్రొపగాండా దాగా పేర్కొన్న ఆయన, విదేశీ పర్యటనలను 'భారత్ బద్‌నామ్ యాత్ర'గా ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేత కాదు– దేశ వ్యతిరేక నేత: శోభా కరంద్లాజేకేంద్ర మంత్రి, బీజేపీ నేత శోభా కరంద్లాజే కూడా రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన ప్రతిపక్ష నేత కాదని, దేశ వ్యతిరేక నేత అని విమర్శించారు. విదేశాలకు వెళ్లి భారత్‌పై విమర్శలు చేయడం ద్వారా ఏమి సాధించాలని చూస్తున్నారని ప్రశ్నించారు. ఓ పార్టీకి అగ్రనేతగా ఉన్నప్పటికీ ఇంకా చిన్నపిల్లాడిలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

# బంగ్లా దౌత్య కార్యాలయాలపై దాడులు భారత హైకమిషనర్‌కు సమన్లు జారీ




**బంగ్లాదేశ్ :** బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ దిల్లీలో భారీ నిరసన చేపట్టింది. బంగ్లాదేశ్ హైకమిషనర్ కార్యాలయం వద్దకు పెద్దఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు, బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్లకార్డులు చేతపట్టి బారికేడ్లు తోసుకుంటూ కార్యాలయం లోపలికి వెళ్లేందుకు శ్రేణులు యత్నించాయి. వారిని పోలీసులు నిలువరిస్తున్నారు. ఈ క్రమంలో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది.మరోవైపు భారత్?లోని దిల్లీ, సిలిగుడిలో ఉన్న తమ దౌత్య కార్యాలయాలపై దాడులను నిరసిస్తూ భారత హైకమిషనర్?కు బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ సమన్లు జారీ చేసింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. దౌత్య కార్యాలయాలపై దాడులు, బెదిరింపులను బంగ్లాదేశ్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొంది. దీన్ని దౌత్య సిబ్బంది భద్రతకు ముప్పుగానే కాకుండా, ఇరు దేశాల పరస్పర గౌరవం, శాంతి, సహనం, విలువలపై దాడిగా పరిగణిస్తామని పేర్కొంది.

# మావోయిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్

**భువనేశ్వర్, డిసెంబర్ 23:** లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం కల్పించడమే కాకుండా.. ప్రభుత్వం తరఫున అందిస్తున్న ఆర్థిక సాయాన్ని మరింత పెంచుతామంటూ ఒడిశా ప్రభుత్వం చేసిన ప్రకటన సత్ఫలితాలను ఇస్తుంది. ఈ ప్రకటన చేసిన కొన్ని గంటలకే ప్రభుత్వం ఎదుట 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మంగళవారం మల్కాన్‌గిరి జిల్లాలో ఈ ఘటన చోటు చేసుకుంది. వీరిందరిపై రూ1.89 కోట్ల రివార్డు ఉందని పోలీసులు తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టుల వివరాలను డీజీపీ వై బి. ఖురానియా వెల్లడిస్తారని పేర్కొన్నారు. ఇంత మంది లొంగిపోవడం.. ఈ ఏడాదిలో ఇదే తొలిసారని వివరించారు. కలాహండి, కంధమాల్, బలంగీర్, మల్కాన్‌గిరి, కోరాపుట్, నబరంగ్‌పూర్, నౌపడా, రాయగడ, బౌధ్ జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం అత్యధికంగా ఉంది. అయితే ఒడిశాలోని కోరాపుట్, మల్కాన్‌గిరి, కలహండి, నబరంగ్‌పూర్, నౌపడా, బలంగీర్ జిల్లాలు.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి సరిహద్దుగా ఉన్నాయి. ఈ ఆరు జిల్లాల్లో మావోయిస్టుల



ప్రాభవం అధికంగా ఉంది.ఇకలొంగిపోయిన మావోయిస్టులంతా ఏసీఎం, డీసీఎంలే ఉన్నారని వివరించారు. వీరిపై రూ. 5.5 లక్షల నుంచి రూ. 27.5 లక్షల వరకు రివార్డు ఉందన్నారు. రాష్ట్రంలో మావోయిస్టులు లొంగిపోతే.. పొరుగునున్న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అందిస్తున్న రివార్డు కంటే 10 శాతం అధికంగా నగదు అందిస్తామని ఒడిశాలోని మోహన్ దాస్ మాంజీ ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. ఈ ప్రకటన చేసిన మరునాడే 22 మంది మావోయిస్టులు లొంగిపోయారు. రానున్న రోజుల్లో మరింత మంది మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయే అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వం భావిస్తోంది. 2026, మార్చి నెలాఖరు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలతోపాటు పోలీసులు సంయుక్తంగా కూంబింగ్ నిర్వహించారు.. నిర్వహిస్తున్నారు. దాంతో వరుస ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుని.. వందలాది మంది మావోయిస్టులు మరణించారు. భారీగా మావోయిస్టులను అరెస్ట్ చేశారు.ఇక వేలాది మంది మావోయిస్టులు.. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, జార?ండ్ ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. తాజాగా ఒడిశా రాష్ట్రంలో సైతం భారీగా మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. అదీకాక స్రవంతిలో కలవడం ద్వారా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని మావోయిస్టులు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే.

# పేదరిక నిర్మూలనపై దొంగ లెక్కలు !



భారతదేశంలో పేదరిక నిర్మూలన అన్నది కేవలం కాగితాలకే పరిమితం అవుతోంది. పేదలు ఉంటేనే రాజకీయ నాయకుల మనుగడ సాధ్యం అవుతుంది. పేల పేరుతో దుబారా చేయడం సులువవుతుంది. అనేక పథకాలను ప్రకటిచడం, డబ్బులను దుబారా చేయడం, ఓట్లను దండుకోవడం అన్న ప్రక్రియ నిరంతరంగా సాగాలి. అందుకే పేదల పేరుతో నిత్యం ఏదో ఓ కార్యక్రమం సాగుతూనే ఉంటుంది. ఇటీవల ఉపాధి హామీ పథకం పేరు మారింది. దీంతో అన్నిపార్టీలు గగ్గోలు పెడుతున్నాయి. మహాత్మాగాంధీ పేరు తొలగిండంపై ఆందోళనలకు దిగాయి. లెఫ్ట్ పార్టీలు కూడా ఇందులో పాలుపంచుకోవడం దారుణం. పేరులో ఏముందున్న జ్ఞానం లేకుండా గగ్గోలు పెడుతున్నారు. ఉపాధిహామీతో అసలు కూలీలకు కరువు వచ్చింది. ప్రభుత్వ ధనం వృధా అవుతోంది. వ్యవసాయ పనులు జరగడం లేదన్నది ప్రధాన ఆరోపణ. అయితే ఈ పథకం కింద గ్రామస్థాయిలో నిర్మాణాత్మక పనులేవీ ఇప్పటి వరకు జరగలేదు. కేవలం మట్టి ఎత్తిపోయడం తప్ప. దీనికోసం వేలకోట్లు తగలేశారు. ఇకపోతే కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశామని, కోట్ల మందికి ఇళ్లు కట్టించామని కేంద్రం చెబుతోంది. ఇంత జరిగితే పేదరికం లేకుండా పోవాలి. అలాంటప్పుడు ఉచిత బియ్యం, ఉచిత ఇల్లు, ఉచిత కరెంట్, ఉచిత గ్యాస్ వంటి పథకాలు అసవరం లేదు. ఓ వపు పేదరిక నిర్మాలన జరిగిందని చెబుతూనే..మరోవైపు పేదల పేరుతో పథకాల దందా సాగుతోంది. ఇది పాలకుల ద్వంద్వ విధానాలకు నిదర్శనం. పేదలు ఉంటేనే ఓట్లు రాలుతాయని వారికి తెలుసు. భారత్‌లో పేదలు జనాభాలో 5.25 శాతం మాత్రమే ఉన్నారంటూ ప్రపంచబ్యాంక్ ప్రకటించింది. తలసరి రోజు ఖర్చు రూ.62గా నిర్ధారించి అంతకన్నా తక్కువ ఆదాయం వస్తున్నవారు 5.25 శాతం మాత్రమే ఉన్నారని ప్రకటించింది. ఇక నీతి ఆయోగ్ 2022-23 నాటికి దేశంలో 5 శాతం మాత్రమే నిరుపేదలు ఉన్నట్టు ప్రకటించింది. గ్రామాల్లో రూ.57, పట్టణాల్లో రూ.69 చొప్పున రోజుకు తలసరి ఆదాయం గనుక వస్తే వారంతా నిరుపేదలు కానట్టే లెక్కించింది. పేదరిక స్థాయి నిర్ధారించేటప్పుడు ఆ సొమ్ముతో రోజువారీ ఆహారపు అవసరాలతోబాటు వైద్యానికి, దుస్తులు వగైరాలకు, రవాణాకు, అద్దెకు కూడా చెల్లించగలిగేలా ఉండాలి. ఇప్పుడు నిర్ణయించిన స్థాయిలో బతకాలంటే వాళ్ళు ఇల్లూ వాకిలీ లేని బిచ్చగాళ్ళుగా మాత్రమే మిగులుతారు. ఈ లెక్కన చూస్తే మరో ఏడాది నాటికి ఇండియాలో నిరుపేదలు అనేవారే లేరంటూ ప్రభుత్వం ప్రకటించవచ్చు. పెరుగుతున్న విద్య, వైద్యపు ఖర్చులతో కోట్లాదిమంది అదనంగా పేదరికంలోకి అనునిత్యమూ దిగజారిపోతూ వుంటే, కనీస పౌష్టికాహార లోపం వారిని జీవచ్ఛవాలుగా చేస్తూ వుంటే, మరోపక్క ప్రపంచబ్యాంక్ తన తప్పుడు లెక్కలతో నిరుపేదలు తగ్గిపోయారంటూ ప్రకటిస్తూ వారిని అవహేళన చేస్తూనే వుంది. ఎందుకంటే ఇంత తక్కువ స్థాయిలో బతకలేక ఆ నిరుపేదలంతా అప్పటికి చచ్చివూరుకుంటారు. కనీస పౌష్టికాహార స్థాయిని బట్టి పేదరికపు స్థాయిని గనుక నిర్ణయిస్తే అది ప్రభుత్వం నిర్ణయించినదానికి మూడు రెట్లయినా ఉంటుంది. ఆ స్థాయికి దిగువన ఇప్పుడు 65 శాతం ప్రజలు పడిపోయారు. నజానికి ఇప్పుడున్న పరిస్థితుల్లో ధరల దాడి వల్ల ఉన్నవారు కూడా పేదలుగా మారే ప్రరమాదం ఏర్పడింది. దీనిపై ప్రభుత్వాలు దృష్టి పెట్టడం లేదు. ప్రపంచ బ్యాంక్ లెక్కలు ఎందుకు పనికిరానివిగా గుర్తించాలి. పేదరిక నిర్మూలన అంటే కూడు,గూడు, గుడ్డ ఉంటేనే చాలదు. బతకడానికి పని ఉండాలి. పనిచేసుకుంటే కుటుంబాన్ని పోషించుకోగలగాలి. ఇవేవీ లెక్కల్లోకి తీసుకోవడం లేదు. ఇలాంటి పరిస్థితులను కల్పించేందుకు ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు కూడా లేవు. పేదరికం నుంచి బైట పడడానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకోవడం మొదలుపెట్టాలి. దుర్భర దారిద్ర్యంలో బతుకుతున్నవారిని గుర్తించి వారికి తగు విధంగా పునరావాసానికి సహాయం అందించడంలో ముందుకు సాగాలి. కుటుంబాలను గుర్తించేందుకు గ్రామాల వారీగా లెక్కలు తీయాలిచ ప్రపంచబ్యాంక్ మాత్రం ఇటువంటిదేమీ చేయడం లేదు. నిరుపేదరికపు స్థాయిని అమెరికన్ డాలర్లలో రోజుకు 3 డాలర్లుగా నిర్ధారించింది. ఆ ప్రకారం చూస్తే ఇప్పుడు డాలరు-రూపాయి మారకపు విలువ ప్రకారం పేదరికపు స్థాయి రూ.270గా ఉండాలి. కాని వాస్తవ మారకపు రేటు ప్రకారం కాకుండా అందులో 0.28 శాతం రేటు ప్రకారం మాత్రమే లెక్కిస్తోంది! ఇక్కడి అధికారిక పేదరిక స్థాయికి దగ్గరగా ఉండేట్టు వాస్తవ మారకపు రేటును సవరిస్తోంది! ఇలా వివిధ దేశాల్లో అధికారిక లెక్కల్లో పేదరికపు స్థాయిని హీనమైన స్థాయికి దిగజార్చు తున్నారు. ఆ స్థాయిలో ప్రాణాలను నిలబెట్టుకోవడమే అసాధ్యం అన్న వాస్తవాన్ని తెలిసి కూడా లెక్కల కోసం ఇలా చేస్తున్నారని అనుకోవాల్సిందే. చాలా దశాబ్దాలుగా ప్రభుత్వాలు పేదరికపు స్థాయిని లెక్కించే విధానాన్ని అసమగ్రంగా చేపడుతున్నాయి. ఇది ప్రపంచబ్యాంక్ ఆదేశాల మేరకే జరుగుతోందన్నది స్పష్టం. మొట్టమొదట లెక్కించిన కనీస పేదరిక స్థాయి మాత్రమే సరైన పద్ధతిలో సాగింది. తరవాత ధరల సూచీ ఆధారంగా సవరిస్తూ వచ్చారు. అలా సవరించిన తర్వాత ఆ సొమ్ముతో పౌరుడు లేదా ఓ కుటుంబం కనీస పౌష్టికాహారం పొందగలుగుతున్నారా లేదా అన్నది మాత్రం ఎక్కడా పరిశీలించిన పాపాన పోలేదు. పేరికాన్ని లెక్కించే విషయంలో దేశంలో చదువుకున్న వారికీ ఈ ప్రభుత్వం, ప్రపంబ్యాంక్ అనుసరిస్తున్న పద్ధతి ఎంత అర్ధరహితమో తెలియదు గనుకనే ప్రభుత్వపు ఆటలు సాగుతున్నాయి.ఇలా ప్రతీసారీ అధికారిక లెక్కలు పేదరిక స్థాయిని అంతకంతకూ తగ్గిస్తూనే వస్తున్నాయి. అది కాస్తా ఇప్పుడు అసందర్భమైన, అర్థం లేని స్థాయికి చేరింది. ప్రభుత్వం నిర్ణయించిన పేదరిక స్థాయి కనీసం ప్రాణాలనైనా నిలబెట్టుకోడానికి కూడా పనికిరాదు. అందుచేత మా దేశంలో నిరుపేదలే లేరు అని చెప్పుకోవడం దౌర్భాగ్యం తప్ప మరోటి కాదు. నిజానికి కాలానుగుణంగా కనీస అవసరాలు మారుతూ వుంటాయి. ఆ మార్పును పరిగణనలోకి తీసుకోవాలి. కాని అలా తీసుకోకపోయినప్పటికీ, పాత స్థాయిలోనే అవసరాలు కొనసాగుతున్నాయని అనుకున్నప్పటికీ, వాటిలో వచ్చిన మార్పులనైనా పరిగణనలోకి తీసుకోవాలి. 50 సంవత్సరాల క్రితం విద్య, వైద్యం ప్రభుత్వ వ్యవస్థ ద్వారా అందుతూవుండేవి. అప్పుడు వాటి కోసం చేయవలసిన ఖర్చు నామ మాత్రంగా ఉండేది. ఇప్పుడు ఆ సేవలు ప్రైవేటుపరం అయ్యాయి. వాటి ధరలు శరవేగంగా పెరిగిపోతూ వున్నాయి. ఇటు వైద్యానికి, చదువుకు, అటు ఆహారానికి ఖర్చు సర్దుబాటు చేయడం చాలా కుటుంబాలకు అసాధ్యం అయిపోతోంది. దీని వలన ఎక్కువమంది పేదల పౌష్టికాహార స్థాయి పడిపోతోంది. అంతేగాక, ఇంతవరకూ పేదలుగా పరిగణించబడనివారు కూడా ఇప్పుడు పేదరిక స్థాయికి దిగువకు జారిపోతున్నారు. జాతీయ శాంపిల్ సర్వే గణాంకాల ప్రకారం ఇండియాలో గ్రామాల్లోను, పట్టణాల్లోను తలసరి పౌష్టికాహార లభ్యత చాలా వేగంగా పడిపోయింది. ఇది గమనించకుండా పేదరికం నుంచి విముక్తి పొందారని, పేదరికం తగ్గిందని లెక్కలు వేసుకోవడం ఆత్మహత్యా సదృశ్యం కాగలదు.

# గ్రీన్‌ల్యాండ్‌పై కన్నేసిన ట్రంప్

- **జాతీయ భద్రత కోసమేనని కుంటిసాకులు**
- **ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీ నియామకంపై డెన్మార్క్ ఆగ్రహం**



**వాషింగ్టన్,డిసెంబర్23:** డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ ను కొనుగోలు చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాజాగా లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీని గ్రీన్ ల్యాండ్‌కు ప్రత్యేక దూతగా నియమించడంపై విమర్శలు వెల్లువెత్తడంతో ట్రంప్ స్పందించారు. అమెరికాకు జాతీయ భద్రత నిమిత్తం గ్రీన్‌లాండ్ కావాలని.. ఖనిజాల కోసం కాదని అన్నారు. ఈ బాధ్యతను నిర్వర్తించడానికే ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీని నియమించినట్లు తెలిపారు. యూఎస్‌తో పాటు మిత్ర దేశాల ప్రయోజనాల కోసం ఆయన పని చేస్తారన్నారు. గ్రీన్‌లాండ్‌కు జెఫ్ లాండ్రీని రాయబారిగా నియమించడంపై డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమెరికా సహా అన్ని దేశాలతో కలిసి ముందుకు సాగుతామని.. కానీ మా భవితవ్యాన్ని మేమే నిర్ణయించుకుంటామని గ్రీన్‌లాండ్ ప్రధాని ప్రకటించారు. అమెరికాతో సహా ప్రతిఒక్కరూ డెన్మార్క్ రాజ్య ప్రాంతీయ సమగ్రతను గౌరవించాలని డెన్మార్క్ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. డెన్మార్క్‌లో భాగంగా గ్రీన్‌లాండ్ స్వయంప్రతిపత్తి కలిగిన దీవిగా కొనసాగుతోంది. గ్రీన్‌లాండ్‌లో రాగి, లిథియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో అమెరికా వాటిపై దృష్టిపెట్టింది. 2016లో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ట్రంప్ గ్రీన్‌లాండ్ కొనుగోలు ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. హ్యారీ ట్రూమాన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయం ంలోనూ ఆయన ఈ ద్వీపం కొనుగోలుకు ప్రతిపాదించారు. 100 మిలియన్ డాలర్ల విలువైన బంగా రాన్ని ఇచ్చేందుకు సిద్ధమైనప్పటికీ దానిని డెన్మార్క్ తిరస్కరించింది. గ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదని, భవిష్యత్తులోనూ అమ్మే ప్రసక్తే లేదని ఆ దేశ ప్రధాని మ్యూట్ బౌరప్ ఎగిడే ఇటీవల మరోసారి స్పష్టం చేశారు. అయినప్పటికీ అమెరికా తన తీరు మార్చుకోవట్లేదు. తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది.

# రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి

## బీహార్ సిఎం నితీశ్‌కు థరూర్ ప్రశంసలు

**న్యూఢిల్లీ,డిసెంబర్23:** కేంద్రంలోని భాజపాపై ప్రశంసలు కురిపిస్తూ.. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శశిథరూర్ నిత్యం వార్తల్లో నిలుస్తుంటారు. ఓ సారి మోడీని ప్రశంసిస్తూనే మరోమారు, ఉపాధి చట్టానికి గాంధృ పేరు తొలగించడంపైనా విమర్శలు గుప్పించారు. తిరువనంతపురంలో బిజెపి గెలుపును స్వాగతించారు. తాజాగా బిహార్‌లోని ఎన్డీయే కూటమి పాలనను అభినందించారు. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం ఎక్కువగా దృష్టి పెట్టిందన్నారు. ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు థరూర్ బిహార్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంతకుముందు తాను విన్న దానికంటే బిహార్‌లో మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉన్నాయన్నారు. రోడ్లు బాగున్నాయన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా ప్రజలు వీధుల్లోకి వస్తున్నారని.. శాంతి, భద్రతలు మెరుగుపడ్డాయన్నారు. విద్యుత్, నీటి సదుపాయాలు కూడా సరిగ్గా ఉన్నాయని థరూర్ అన్నారు. ఇటీవల సంవత్సరాల్లో చాలా మంచి పనులు జరిగాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ గురించి ప్రశ్న అడగ్గా.. తనను ఇక్కడి రాజకీయాల్లోకి లాగొద్దని వ్యాఖ్యానించారు. ఇక్కడ జరిగిన అభివృద్ధి చూసి సంతోషంగా ఉందన్నారు. థరూర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదు. ఇక, కాంగ్రెస్ సీనియర్ నేత అయిన థరూర్.. ఇటీవల ప్రధాని మోదీని, అధికార భాజపాపై ప్రశంసలు కురిపిస్తూ పలుమార్లు వ్యాఖ్యలు చేశారు. దీనిపై సొంత పార్టీ నేతల నుంచి తీవ్ర విమర్శలు వెలువడ్డాయి.



# నరేగా నడ్డి విరిగినట్టేనా..?




మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను రద్దు చేసి, దాని స్థానంలో 'వికసిత్ భారత్-రోజ్‌గార్ ,అజీవిక మిషన్ (గ్రామీణ్)' ను తీసుకురావడంపై దేశవ్యాప్త చర్చ జరుగుతోంది. ఈ మార్పు వల్ల తెలుగు రాష్ట్రాలు ఏమి కోల్పోతాయన్న మూల ప్రశ్నను ఇంకా ఎవరూ తగినంతగా పట్టించుకున్నట్టు లేదు. అసలు విషయానికి వెళ్లే ముందు, నరేగాలోను, కొత్త చట్టంలోను ప్రాథమిక అంశాలను పరిశీలిద్దాం.నరేగా చట్టం 'పని హక్కు' అనే విప్లవాత్మక సూత్రంపై నిర్మితమైంది. దీన్ని అనుసరించి- ఏ గ్రామీణ కుటుంబమైనా పనిని డిమాండ్ చేయగలదుబీ నిర్ణీత గడువులోపు పని కల్పించాల్సిన చట్టబద్ధ బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పని ఇవ్వకపోతే నిరుద్యోగ భృతి, సకాలంలో వేతన చెల్లింపులు, బాధ్యతలు ఉల్లంఘించినప్పుడు చట్టపరమైన పరిష్కారాలు... ఇవన్నీ నరేగా మూల ఆధారాలు.అయితే, 2005 నుంచి అమల్లో ఉన్న ఈ చట్టాన్ని రద్దు చేసి, కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు 'VB-G RAM G'ని తీసుకువచ్చింది. ఈ కొత్త చట్టంలోని కీలకాంశాలను పరిశీలిస్తే- 1) కేంద్రం ఉపాధిని 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచుతామని చెబుతోంది. చట్టంలో 'హామీ' అనే పదం 92సార్లు ఉన్నా, నరేగా మాదిరి చట్టపరమైన హక్కుగా ఉపాధి లభించే హామీ మాత్రం లేదు. ఉపాధి ప్రాప్తి కార్మికుల డిమాండ్‌పై కాకుండా పరిపాలనా నిర్ణయాలపై ఆధారపడుతుంది. హామీ హక్కుగా లేకపోతే, పని కల్పించడమో నిలిపివేయడమో అధికార యంత్రాంగ విచక్షణపై ఆధారపడే ప్రమాదం పెరుగుతుంది. 2) నరేగా లాగా దేశమంతటా సార్వత్రిక అమలు అనే హామీ ఈ కొత్త చట్టంలో లేదు. కార్యక్రమం ఎక్కడ అమలవుతుందో కేంద్రం నోటిఫై చేస్తుంది. అంటే తెలుగు రాష్ట్రాల్లో ఇది కొన్ని జిల్లాలు/ మండలాలు/ ప్రాంతాలకు పరిమితం అయ్యే అవకాశం ఉంది. 3) ఈ కొత్త చట్టం ప్రకారం క్షేత్రస్థాయిలో డిమాండ్ ఎంత ఉన్నా, కేటాయించిన బడ్జెట్ అయిపోతే అదనపు డిమాండ్‌కు స్పందించాల్సిన బాధ్యత కేంద్రానికి ఉండదు. 4) సాంకేతికత పరిపాలనకు సహాయక సాధనంగా కాకుండా, పని-వేతనాలకు ముందస్తు షరతుగా చట్టంలోనే నిక్షిప్తమవుతుంది. 5) 'వ్యవసాయ పీక్ సీజన్' పేరుతో ఉపాధిని నిలిపివేయడం/తాత్కాలిక విరామం అనే భావనను చట్టం తెస్తోంది (అమలులో ఇది 60 రోజుల విరామంగా మారే అవకాశం ఉందన్న ఆందోళన ఉంది). 6) నిధుల భాగస్వామ్యంలో రాష్ట్రాలపై భారం పెరుగుతుంది. నరేగాలోని 90:10 నిష్పత్తి నుంచి 60:40కి మారడం రాష్ట్ర ప్రభుత్వాలపై ఆర్థిక భారాన్ని గణనీయంగా పెంచుతుంది.ఈ మార్పులన్నీ కలిపి చూస్తే, పనిని హక్కుగా డిమాండ్ చేసే ఉపాధి హామీ వ్యవస్థ ఇక మీదట ఒక పాలనాపరమైన కేటాయింపుల వ్యవస్థగా మారుతుంది. వ్యవసాయంపై ఎక్కువగా ఆధారపడే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలపై దీని ప్రభావం మరింత తీవ్రంగా పడనున్నది.రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ సుమారు ప్రతి పదిమందిలో ఆరుగురు వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాలపై జీవనోపాధి కోసం ఆధారపడుతున్నారు. అందువల్ల గ్రామీణ ఉపాధి హామీ ఈ రాష్ట్రాల్లో ఆర్థికంగా చాలా ముఖ్యమైన వ్యవస్థ. వ్యవసాయ ఆఫ్-సీజన్‌లో వ్యవసాయ కార్మికులే ఉపాధి హామీ కార్మికులుగా మారడం ఇక్కడ సాధారణం.వాతావరణ వైవిధ్యం, యాంత్రీకరణ, అసమాన నీటిపారుదల వంటి కారణాలతో వ్యవసాయ ఉపాధి మరింత అనిశ్చితంగా మారుతోంది. మరోవైపు వ్యవసాయేతర ఉపాధి ఇంకా బలంగా నిలబడలేదు. ఈ పరిస్థితుల్లో నరేగా కేవలం సంక్షేమ పథకం కాదుబీ ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపే మూలస్తంభం. 2024-25 లెక్కల ప్రకారం, నరేగా కింద ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే సుమారు 1.1 కోట్ల మంది కార్మికులు నమోదు కాగా, తెలంగాణలో కోటి మందికి పైగా నమోదయ్యారు. ఈ రెండు రాష్ట్రాల్లో మొత్తం పని- దినాల్లో 60శాతం కంటే ఎక్కువ మహిళలవే. ఇంటి బాధ్యతలు చూసుకుంటూనే స్థానికంగా ఆదాయం పొందేందుకు మహిళలకు నరేగా కీలక అవకాశం ఇచ్చింది. అలాగే తెలుగు రాష్ట్రాలలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల జనాభా వాటాతో పోలిస్తే ఉపాధి హామీలో అధిక ప్రాతినిధ్యం కలిగి ఉంది. 2024-25లో రెండు తెలుగు రాష్ట్రాల్లో సుమారు 1.23 లక్షల మంది వికలాంగులు నరేగా ద్వారా ఉపాధి పొందారు. గత ఐదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో వేతనాల రూపంలో సుమారు రూ.41,000 కోట్లు కార్మికులకు చేరాయి. మెటీరియల్ పనులు సుమారు రూ.25,000 కోట్లు విలువైనవిగా కొనసాగాయి. రోడ్లు, సచివాలయ భవనాలు వంటి నిర్మాణాలకు దోహదపడ్డాయి.ఇప్పుడు ప్రభుత్వం వైపు నుంచి హామీ లేని, కేటాయింపు మీద ఆధారపడిన కొత్త చట్టం రావడం వల్ల స్పష్టమైన పరిణామాలు ఉంటాయి: 1) కార్మికుల ఆదాయ నిశ్చయత తగ్గుతుంది. మహిళలకు స్థానికంగా అనువైన ఉపాధి తగ్గుతుందిబీ ఆదివాసీలకు వేసవిలో ప్రధాన జీవనోపాధి బలహీనమవుతుందిబీ ఎస్సీ/ఎస్టీ కార్మికుల కొనుగోలు శక్తి తగ్గుతుందిబీ వృద్ధులు, వికలాంగులకు అందుబాటులో ఉన్న పని అవకాశాలు మరింత తగ్గే ప్రమాదం ఉంది. చట్టపరమైన హామీ లేకపోతే, ఉపాధి 'హక్కు' నుంచి ప్రభుత్వం యొక్క 'విచక్షణ'గా మారుతుంది. 2) గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వాన్ని కోల్పోతుంది. నరేగా వేతనాలు నేరుగా గ్రామీణ మార్కెట్లలోకి ప్రవహించి వినియోగాన్ని నిలబెట్టాయి. కోవిడ్ వంటి షాక్‌ల సమయంలో అవే పెద్ద మద్దతయ్యాయి. ఇదిలేకపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత పెళుసుగా మారుతుంది. 3) రెండు రాష్ట్రాల్లో కలిపి దాదాపు 30,000 మంది సిబ్బంది (ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్, టెక్నికల్ సిబ్బంది, సిబ్బంది) నరేగాతో అనుసంధానమై ఉన్నారు. కార్మికులకు పనులు/వేతనాలు సక్రమంగా అందేందుకు వీరే సంస్థాగత వెన్నెముక. కొత్త చట్టం వీరి భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మార్చుతుంది.కొత్త చట్టం ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోని దిగజారుతున్న ఆర్థిక పరిస్థితిపై అదనపు ఒత్తిడి తెచ్చే ప్రమాదం ఉంది. రెండు రాష్ట్రాలు ఇప్పటికే రుణ ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో 60:40 వ్యయ- భాగస్వామ్య నియమం రాష్ట్రాలపై భారీ భారం పెడుతుంది.జాతీయ నరేగా బడ్జెట్‌లో దాదాపు 15 శాతం తెలుగు రాష్ట్రాల్లోనే ఖర్చవుతోంది. 2024-25లో తెలుగు రాష్ట్రాల్లో ఉపాధి హామీ కోసం సుమారు రూ.12,500 కోట్లు ఖర్చయ్యాయిబీ ఇందులో రాష్ట్రాల వాటా కేవలం రూ.1,200 కోట్లు మాత్రమే. కొత్త చట్టం ప్రకారం ఉపాధి 2024-25 స్థాయిలోనే కొనసాగితే, రాష్ట్రాల వాటా సుమారు రూ.3,750 కోట్లకు పెరుగుతుంది.

# బ్లూమింగ్ ఒకేషనల్ కళాశాల విద్యార్థినికి అభినందన




**కరీంనగర్ డిసెంబర్ 23**నగరంలోని ఆర్టీసీ వర్క్ షాపు, సూర్య నగర్ లో గల బ్లూమింగ్ ఒకేషనల్ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థిని పి. అరుణకు ప్రభుత్వ కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ విభాగంలో సీటు పొందింది. ఈ సందరరేగా బ్లూమింగ్ ఒకేషనల్ కళాశాల కరస్పాండెంట్ మహమ్మద్ అబ్దుల్ ఖుద్దుస్ విద్యార్థిని పి.అరుణ ను పూల బొకే, శాలువాతో అందించి అభినందించారు. ఈ సందరరేగా కరస్పాండెంట్ అబ్దుల్ ఖుద్దూస్ మాట్లాడుతూ బ్లూమింగ్ ఒకేషనల్ కళాశాలలో చదివే విద్యార్థులకు, ప్రత్యేకమైన శ్రద్ధతో విద్యను బోధించడం వల్లే ఇక్కడ చదివిన విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో ఉచిత సీట్లు పొందగలుగుతున్నారని చెప్పారు ఒకేషనల్ విద్యపై ప్రజల్లో ఉన్న అపోహలను, బ్లూమింగ్ కళాశాలలో చదివిన అరుణ పటాపంచలు చేసి ప్రభుత్వ సీటు పొందడం కళాశాలకు గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో అరుణ ప్రభుత్వ ఉద్యోగం సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని ఆకాంక్షించారు.

# ఏ.పి.ఎమ్.ఎఫ్ బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులుగా ఆవుల కృష?కిషోర్





**సిద్ధవటం,డిసెంబర్ 23,** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ బద్వేలు నియోజకవర్గ అధ్యక్షులు గా ఆవుల కృష? కిషోర్ ఎన్నికయ్యారు. ఆమేరకు రాష్ట్ర అధ్యక్షులు ఢిల్లీ బాబు రెడ్డి, జాతీయ నాయకులు శ్రీనివాస్ సమక్షంలో కడప జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ మరియు కార్యదర్శులు సుధీర్ కుమార్ రామచంద్ర ల ఆధ్వర్యంలో కడపలోని ప్రెస్ క్లబ్ లో ఎన్నిక జరిగింది. అనంతరం బద్వేలులో ఏపీఎంఎఫ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. యూనియన్ వైస్ ప్రెసిడెంట్ గా దేవిరెడ్డి వెంకట సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా ఉప్పలపాటి రఘు రాములు, ట్రెజరర్ గా దేరంగుల నరసింహులు, సహాయ కార్యదర్శులుగా ఏ. కిషోర్, డి శ్రీనివాసులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా రాజారెడ్డి, రహీమ్, రవికుమార్, ఓబయ్య, బాలస్వామి, చాంద్ బాషా, తదితరులు ఎన్నికయ్యారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏపీ ఎంఎఫ్ ముందుకు సాగుతుందని ఈ సందరరేగా ఏపీ ఎంఎఫ్ అధ్యక్షులు ఆవుల కృష?కిషోర్ పేర్కొన్నారు.

# క్యాలండర్ ఆవిష్కరించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి








**తుమ్మలగుంట,** :చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెంగల్ రెడ్డి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలతో ప్రత్యేకంగా ముద్రించిన క్యాలండర్లను చంద్రగిరి నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యర్రావారిపాలెం మండల సీనియర్ నాయకులు చెంగల్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర వైయస్సార్సీపీ విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు ఓబుల్ రెడ్డి , విద్యార్థి సంఘం నాయకులు భాను ప్రకాష్ రెడ్డి , నరేష్ బాబు, యశ్వత్ రెడ్డి, గూడూరు రఫీ, వినోద్ , మనోహర్ రెడ్డి, శేష రెడ్డి, భాను వర్ధన్ నాయుడు, వీరనాగేంద్ర, వెంకటరమణ నాయక్, సుబ్రహ్మణం నాయుడు, కత్తి నాగార్జున, వేంకటరమణ, వినోద్, రుకేష్ తదితరులు పాల్గొన్నారు

# పామర్రు పట్టణంలోని ఘనంగా మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పి రావు వర్ధంతి వేడుకలు




**కృషా జిల్లా పామర్రు నియోజకవర్గం** :పామర్రు పట్టణంలోని ఘనంగా మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పి రావు వర్ధంతి వేడుకలు మాల మహానాడు అధ్యక్షుడు పంతగాని రమేష్ కామెంట్స్...ప్రజల హక్కుల రక్షణ, రిజర్వేషన్ల పరిరక్షణకు, రాజ్యాంగ హక్కులు కాపాడటం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహానీయుడు పీకే రావు 1997లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు అధ్యక్షుడు స్వర్గీయ పివి రావు ఢిల్లీలో ఉద్యమం చేశారు ఆ పోరాట ఫలితంగా 2004 నవంబర్ 5 ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను కొట్టివేయడం జరిగిందన్నారు ఉషా మహిళా కమిషన్ను కొట్టివేయాలని ఢిల్లీకి వెళ్లిన నాయకుడు పివి రావు అన్నారు కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లను తమ వ్యతిరేకిస్తున్నామని కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను కొట్టివేయాలని డిమాండ్ చేశారు పెరిగిన దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు 22 శాతానికి పెంచాలన్నారు రాష్ట్రంలో మాలల పై జరుగుతున్న దాడులను అరికట్టాలిఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పటిష్టంగా అమలు చేయాలన్నారు త్వరలో ఒక కార్యచరణను తీసుకురాబోతున్నామని జనవరి 1న అన్ని పల్లెల్లో భీమ్ కోరేగావ్ విజయోత్సవ సభ నిర్వహించాలన్నారు

# వినియోగదారులే తమ హక్కులను కాపాడుకోవాలి !

**(24 డిసెంబర్ "జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం" సందర్భంగా)**

ప్రపంచంలో నేడే జన్మించిన శిశువు నుంచి పండు ముసలి వరకు ప్రతి ఒక్కరు వినియోగదారుడే. వినియోగదారుడే వ్యాపారానికి కేంద్ర బిందువు. నేటి డిజిటల్ యుగంలో ఈ-వ్యాపారాలు పెరుగుతున్న వేళ వినియోగదారులు అప్రమత్తంగా ఉండవల్సిన అగత్యం ఏర్పడింది. ఒక వస్తువును కొన్నపుడు లేదా అమ్మినపుడు సరైన న్యాయం పొందడం కనీస అవసరం. 1960ల నుంచే వినియోగదారుల చైతన్య ఉద్యమాలు ప్రారంభం కావడం, దినదినం తీవ్ర రూపం దాల్చడం, వినియోగదారుల మండలి/ఫోరంలు ఏర్పడడం, వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టాలు రావడం గమనిస్తున్నాం.

చట్టం కల్పించిన వినియోగదారుల హక్కులు:

వినియోగదారులకు చట్టం కొన్ని నిర్దిష్టమైన హక్కులను కల్పించింది. సంరక్షణ హక్కు (రైట్ టు సేఫ్టీ), సమాచార హక్కు (రైట్ టు ఇన్ఫర్మేషన్), ఎంపిక హక్కు(రైట్ ఛూజ్), వివరణ పొందే హక్కు(రైట్ టు బి హర్డ్), పిర్యాదుల పరిష్కార హక్కు(రైట్ టు సీక్ రిడ్రెస్సల్), వినియోగదారుల విద్య హక్కు(రైట్ టు కన్స్యూమర్ ఎడ్యుకేషన్) అనబడే ఆరు హక్కులను భారత వినియోగదారుల పరిరక్షణ చట్టం, 1986 కల్పించడం హర్షదాయకం. వినియోగదారులకు సంబంధించిన అతి ముఖ్యమైన ఈ చట్టం 24 డిసెంబర్ 1986న పార్లమెంట్ ద్వారా చేయబడిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రతి ఏట 24 డిసెంబర్న దేశవ్యాప్తంగా "జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం (నేషనల్ కన్స్యూమర్ రైట్స్ డే)" పాటించుట ఆనవాయితీగా మారింది. జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం-2025 ఇతివృత్తంగా "సుస్థిర జీవనశైలి వైపు అడుగులు (ఏ జెస్ట్ ట్రాన్సీషన్ టు సస్టేనబుల్ లైఫ్ స్టైల్స్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతోంది.

వినియోగదారుల చైతన్య ఉద్యమాలు:

వినియోగదారుల దోపిడీ, స్వార్థపరమైన వ్యాపారుల అనైతిక విక్రయ పద్ధతులు, వినియోగదారుల అభిరుచులను తమకు అనుకూలంగా మార్చుకోవడం, మోసపోయిన వినియోగదారులకు తిరిగి న్యాయం అందించడం, జరిగిన నష్టానికి/అసౌకర్యానికి పరిహారం పొందడం, అనారోగ్యకర వ్యాపార పద్ధతులను అరికట్టడం,అవసరమైనపుడు వినియోగదారుల ఫోరం/మండలిని ఆశ్రయించడం లాంటి వెసులుబాట్లను వినియోగదారులకు చట్టం కల్పించడం ముదావహం. జాతీయ వినియోగదారుల హక్కుల దినం వేదికగా పలు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు విద్యాలయాలు, పౌర సమాజంలో వినియోగదారుల హక్కుల పట్ల కార్యశాలలు/సెమినార్లు/అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు.

వినియోగదారులు పరిహారం లేదా న్యాయం పొందే వేదికలు:

వినియోగదారుల హక్కులకు భంగం కలిగినపుడు మూడు అంచెల వ్యవస్థ కలిగిన పరిహార మార్గాలను చట్టం కల్పించింది. పరిహార విలువ ఒక కోటి రూపాయల లోపు ఉన్నపుడు జిల్లా స్థాయి వినియోగదారుల వివాదాల పరిహార కమీషన్కు పిర్యాదు చేయడం, రూ: 1 నుంచి రూ: 10 కోట్ల వరకు రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిహార కమీషన్కు, రూ: 10 కోట్లు దాటితే జాతీయ వినియోగదారుల వివాదాల పరిహార కమీషన్కు పిర్యాదులు చేసి ఉచితంగా న్యాయం పొందవచ్చు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, 1986 తర్వాత కొన్ని సవరణలతో మరో వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం, 2019ని తీసుకురావడంతో వినియోగదారుడికి న్యాయం జరగడానికి చట్టమే ఒక పదునైన ఆయుధంగా అందించడం జరిగింది. ఐరాస కూడా ప్రతి ఏట 15 మార్చిన "ప్రపంచ వినియోగదారుల హక్కుల దినం" పాటించుట కొనసాగుతున్న విషయం మనకు తెలుసు.ప్రతి పౌరుడు ఒక వినియోగదారుడిగా తమ హక్కులను తెలుసుకొని, మోసపోకుండా, న్యాయబద్ధమైన సేవలను పొందడానికి అవసరమైన కనీస వినియోగదారుల అవగాహనను కలిగి ఉండాలి మనల్ని మనమే చట్టం ద్వారా రక్షణ పొందుతూ అనైతిక వ్యాపార పోకడలకు అడ్డుకట్ట వేయాలి. వినియోగదారుల చైతన్య ఉద్యమాల ద్వారా సామాన్య జనాలకు వినియోగదారుల హక్కుల గూర్చి అవగాహన కల్పించాలి. వినియోగదారుడిని మన చట్టాలు శక్తివంతం చేసాయని, వాటి నీడన సురక్షితంగా జీవనయానం సాగించాలని కోరుకుందాం. అడుగడుగున అప్రమత్తతతో ఉందాం. నైతికత గీత దాటిన వ్యాపారవేత్తలకు లేదా కంపెనీలకు లేదా సేవలకు చట్ట తీవ్రతను పరిచయం చేద్దాం.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

# క్రిస్మస్ ఈవ్ - జీసస్ జనన శుభ గడియలు

**(24 డిసెంబర్ "క్రిస్మస్ ఈవ్" శుభ సందర్భంగా)**

క్రిస్మస్ పర్వదినం 25 డిసెంబర్ ముందు రోజు శుభ సాయంకాల గడియల్లో నిర్వహించుకునే ఆనందాల వెలుగుల పండుగను "క్రిస్మస్ ఈవ్"గా పెద్ద ఎత్తున జరుపుకుంటారు. 24 డిసెంబర్ రాత్రి జీసస్ క్రీస్తు పుట్టిన సందర్భంగా పశ్చిమ దేశాలు క్రిస్మస్ ఈవ్ వేడుకల్లో కుటుంబాలు, మిత్రులు సంతోష హరివిల్లుల మధ్య జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. క్రిస్మస్ ఈవ్ మధ్య రాత్రి జీసస్ జన్మించడంతో "పవిత్ర రాత్రి (హోలీ నైట్), శుభ రాత్రి (గుడ్ నైట్) లేదా నిశ్శబ్ద రాత్రి (సైలెంట్ నైట్),పవిత్ర రాత్రి (హోలీ నైట్)గా ప్రార్థనలు, గీతాలాపనలు, శుభాకాంక్షలు తెలుపుకోవడం లాంటి ఉత్సవాలను నిర్వహిస్తారు.

జీసస్ జనన శుభ గడియలు:

శీతాకాల గాలుల నడుమ భక్తి ప్రపత్తులతో క్రిస్టియన్లు క్రిస్మస్ ఈవ్ వేడుకలను హృదయపూర్వకంగా జరుపుకోవడం, వీధులను విద్యుత్తు కాంతులతో అమర్చడం, సాంప్రదాయబద్ధంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేయడం ఆనవాయితీగా వస్తున్నది. మేరీ కన్యకు బెత్లహామ్లో క్రిస్మస్ ఈవ్ ఘడియల్లో జీసస్ జన్మించడం, సాంప్రదాయ కార్యక్రమాన నిర్వహణ, 25 డిసెంబర్ రోజున పెద్ద ఎత్తున జరుపుకునే క్రిస్టమస్ వేడుకలకు భారీ ఏర్పాట్లు చేసుకోవడం జరుగుతుంది. ఆధునిక యుగంలో క్రిస్మస్ ఈవ్ వేడుకలను 24 డిసెంబర్ రాత్రి పలు రుచులతో భోజనాలు, గృహ అలంకరణలు, కానుకలను సిద్ధం చేసుకోవడం, క్రిస్మస్ ఆధారిత సినిమాలు చూడడం లాంటివి భక్తితో నిర్వహించుకోవడం కనిపిస్తుంది.

తమ ఆరాధ్య దైవమైన జీసస్ పుట్టిన రాత్రి వేళ, అనగా క్రిస్మస్ ఈవ్ వేళల్లో క్రిస్టియన్లు భక్తి ప్రపత్తులతో "క్రిస్మస్ ఈవ్" వేడుకలను మధ్య రాత్రి వరకు ఘనంగా నిర్వహించడం, కాలానుగుణంగా పర్వదిన వేడుకల సంప్రదాయాలు మారుతూ ఉండడం గమనిస్తున్నాం. క్రిస్మస్ ఈవ్ శుభ ఘడియల్లో క్రిస్టియన్ సోదరసోదరీమణులకు పర్వదిన శుభాకాంక్షలు తెలియజేద్దాం, సర్వమత సారం ఒక్కటే అని రుజువు చేద్దాం.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

# గ్రామాభివృద్ధికి బీజేపీ తప్పకుండా సహకరిస్తుంది...

**తిమ్మాపూర్ బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి.**

**కరీంనగర్ డిసెంబర్ 23** గ్రామాల అభివృద్ధికి సంబంధించి బీజేపీ తప్పకుండా సహకరిస్తుందని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి పేర్కొన్నారు.మోదీ గిఫ్ట్ పేరిట 10 వ తరగతి విద్యార్థులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ ఉచితంగా అందిస్తున్న సైకిల్ లను మంగళవారం మొగిలిపాలెం విద్యార్థులకు అందించారు.స్థానిక జడ్పి పాఠశాల హెచ్ఎం నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా 15 మంది విద్యార్థులకు సైకిల్ లను అందించారు. అంతకుముందు బస్టాండ్ చౌరస్తా లో గ్రామస్తులంతా కలిసి సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిధిగా హాజరైన బీజేపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష



ఫీజులు చెల్లించి పేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉన్నారని తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం నిధులను నేరుగా గ్రామ పంచాయతీ లకు పంపిస్తున్నదని పేర్కొన్నారు.మొగిలిపాలెం అభివృద్ధి కి బీజేపీ తప్పకుండా సహకరిస్తుందని, ప్రజలు ఆదరించాలని పేర్కొన్నారు. వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమం వల్ల ఆనాటి పోరాట యోధుల త్యాగాలు నేటి తరానికి తెలుస్తున్నాయని అన్నారు. గ్రామ అభివృద్ధిలో సంబంధించి కేంద్ర మంత్రి సహకారంతో పాటుగా రాష్ట్ర ప్రభుత్వ సహకారం అవసరమని,ఉచిత సైకిల్ ల పంపిణీ కార్యక్రమం భవిష్యత్ కూడా జరగాలని స్థానిక సర్పంచ్ తాట్ల తిరుపతి కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల అనిల్, జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పాశం రాఘవ రెడ్డి,దళిత మోర్చా అధ్యక్షుడు ఎల్కపెల్లి స్వామి,బూత్ కమిటీ అధ్యక్షులు వరుకొల రాజయ్య,సాయిల్ల అరవింద్,సీనియర్ నాయకులు పాశం వీర రాఘవరెడ్డి,గర్రెపెల్లి యాదగిరి,జవ్వాజీ శ్రీనివాస్, పాడె అనిల్,మండల నాయకులు బుర్ర శ్రీనివాస్, రేగూరి సుగుణాకర్, బుడిగె మహేష్, శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫలించిన ఎమ్మెల్యే జీఎంఆర్ కృషి

**- బిఈఎమెక్ సొసైటీ కాలనీకి స్వచ్ఛతాగునీటి జలాలు**

**- ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో జలమండలికి రూ.3 కోట్ల చెక్కును అందించిన సొసైటీ ప్రతినిధులు**

**రామచంద్రాపురం :**బిఈఎమెక్ సొసైటీ కాలనీ వాసుల కోసం స్వచ్ఛమైన తాగునీటి జలాలు అందించాలని కోరుతూ పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేసిన కృషి ఫలించింది. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో బిహెచ్ఈఎల్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు బిఈఎమెక్ సొసైటీ పేరుతో గృహాలను నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఇటీవల మంచినీటి కనెక్షన్ల కోసం జలమండలికి దరఖాస్తు చేసుకోగా, మూడు కోట్ల 80 లక్షల రూపాయలు చెల్లించాలని ఇందులో 86 లక్షల రూపాయలు ఇంప్రూవ్మెంట్ చార్జీలు కట్టాలని నోటీసులు అందజేశారు. ఈ నేపథ్యంలో గత మూడు నెలల క్రితం ఇంప్రూవ్మెంట్ చార్జీలు తగ్గించాలని కోరుతూ పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి విన్నవించగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జీఎంఆర్ జలమండలి ఎండి అశోక్ రెడ్డిని




కలిసి చార్జీలు తగ్గించాలని వినతిపత్రం అందించారు. ప్రస్తుతం కాలనీలో అత్యధిక శాతం ఉద్యోగ విరమణ పొందిన కార్మికులు నివసిస్తున్నారని, మూడు కోట్ల రూపాయలు చెల్లించే ఆర్థిక పరిస్థితులు వారికి లేవని ఆయన తెలిపారు. 86 లక్షల రూపాయల ఇంప్రూవ్మెంట్ చార్జీలను రద్దు చేస్తే మిగతా డబ్బులు కట్టేందుకు కార్మికులు సిద్ధంగా ఉన్నారని జలమండలి ఎండి అశోక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే జీఎంఆర్ వినతికి స్పందించిన జలమండలి అధికారులు ఇంప్రూవ్మెంట్ చార్జీలు తగ్గిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం



జలమండలి కార్యాలయంలో ఎమ్మెల్యే జీఎంఆర్ సమక్షంలో మంచినీటి కనెక్షన్ల కోసం మూడు కోట్ల రూపాయల డిడిని జలమండలి ఎండి అశోక్ రెడ్డికి అందించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో నివసిస్తున్న ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు చిట్టి ఉమేష్, అసోసియేషన్ అధ్యక్షులు శివ నారాయణ, ప్రధాన కార్యదర్శి సంజీవ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 28వ తేది మక్కపేట లో హిందూ సమ్మేళనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తిరుమలగిరి దేవస్థానం చైర్మన్ కొమరగిరి రవీంద్ర భరద్వాజ్ తెలిపారు..

**ఎన్టీఆర్ జిల్లా** వత్సవాయి మండలం భీమవరం గ్రామం లో సోమవారం రాత్రి హిందూ బంధువులు తో సన్నాహక సమావేశం నిర్వహించటం జరిగింది..ఈ సందర్భంగా తిరుమలగిరి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానం చైర్మన్, మక్కపేట హిందూ సమ్మేళనం అధ్యక్షులు కొమరగిరి రవీంద్ర భరద్వాజ్ మాట్లాడుతూ డిసెంబర్ 28వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు హిందూ సమ్మేళనం కార్యక్రమం మక్కపేట లోని. ఎన్.కే. ఆర్ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు..ఈ సమావేశంలో ప్రముఖ స్వామిజీ లు, వక్తలు పాల్గొనడం జరుగుతుందని, కావున ప్రతి కుటుంబం నుండి కులాలకు అతీతంగా ప్రతి హిందువు ఈ సమ్మేళనం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు..ఈ కార్యక్రమములో కార్యదర్శి పగడాల శ్రీనివాస్, ప్రతినిధులు చంద్రశేఖర్, తిలక్, పూర? దేవ మరియు గ్రామ హిందూ బంధువులు పాలుగోన్నారు..



# శంకరంపల్లి గ్రామ సర్పంచ్ గా అజ్మీర కిషన్ నాయక్ ప్రమాణ స్వీకారం



**కాటారం, డిసెంబర్ 23** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం శంకరంపల్లి గ్రామ సర్పంచిగా అజ్మీర కిషన్ నాయక్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లతో కలిసి ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఆయన స్పష్టం చేశారు.తమను గెలిపించిన గ్రామ ప్రజలకు ఓటర్లకు, కృతజ్ఞతలు తెలిపారు.

# తిరుమలగిరి గ్రామ సర్పంచిగా పదవి బాధ్యతలు స్వీకరించిన బూర దేవేంద్ర రాజేందర్



**ఆత్మకూరు, డిసెంబర్23** హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామ సర్పంచ్ గా బూర దేవేంద్ర రాజేందర్ పదవి బాధ్యతలు స్వీకరించారు. ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి దేవేంద్ర రాజేందర్ మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకముతో సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలకు, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. నిరంతరం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాలు పాలుపంచుకుంటామని, గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన పాలకమండలిని గ్రామస్తులు పెద్ద ఎత్తున అభినందించి, సన్మానించారు.

# గోదావరిలో మృతదేహం.

**వెంకటాపురానికి చెందిన జయ పాల్ గా గుర్తింపు.**
**ములుగు జిల్లా వెంకటాపురంలో మిస్సింగ్ కేసు నమోదు.**





**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్23** పినపాక మండలం టీ కొత్తగూడెం గ్రామపంచాయతీ గోదావరిలో మంగళవారం గుర్తు తెలియని శవం కొట్టుకొని వచ్చింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టారు. మృతుడు ములుగు జిల్లా వెంకటాపురం గ్రామానికి చెందిన డిగ్రీ ఫస్ట్ ఇయర్ చదువుతున్న జయ పాల్ గా గుర్తించారు. ఈనెల 18వ తేదీన వెంకటాపురం పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా మంగళవారం గోదావరిలో కొట్టుకొని వచ్చాడు. సంఘటన స్థానానికి చేరుకున్న వెంకటాపురం పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

# చర్ల--జానంపేట మార్గంలో గోవుల తరలింపు.

**అడ్డుకున్న విశ్వహిందూ పరిషత్.**
**ఆధారాలు చూపించకపోతే కేసులు తప్పవన్న జానంపేట సెక్రెటరీ హుస్సేన్.**



**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్23** చర్ల నుంచి పినపాక మండలం జానంపేటకు తరలిస్తున్న 34 గోవులను గోరక్షకులు అడ్డుకుని భగ్నం చేశారు. ఈ ఘటనలో విశ్వహిందూ పరిషత్ మండల కార్యదర్శి చిలకమర్రి లక్ష్మణ్, ఆర్ఎస్ఎస్ కార్యకర్త మెడిశెట్టి బాజీ బాబు, భారతీయ జనతా పార్టీ పినపాక మండల అధ్యక్షుడు శివప్రసాద్, దంతులూరి రామచంద్ర రాజు, వెంకటనారాయణ కలిసి గోవుల తరలింపును పట్టుకున్నారు.వాహనంలో గోవులను కఠిన పరిస్థితుల్లో తరలిస్తున్నట్టు గమనించిన వారు వెంటనే అప్రమత్తమై వాహనాన్ని నిలిపివేసి అధికారులకు సమాచారం అందించారు. ప్రాథమిక పరిశీలనలో గోవులను తరలిస్తు వారిని పూర్తిస్థాయిలో ఆధారాలు చూపించాలని జానంపేట సెక్రటరీ ఖాజా హుస్సేన్ ఆదేశించారు . సరైన ఆధారాలు చూపిస్తే గోవులను తిరిగి అందజేస్తామని తెలిపారు. గోవులను సురక్షితంగా విడిపించి, తదుపరి చర్యల కోసం పోలీసులకు అందిస్తామని సెక్రటరీ తెలిపారు.ఈ సందర్భంగా గోరక్షకులు మాట్లాడుతూ గోవుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నిఘా పెంచాలని డిమాండ్ చేశారు.

# చెక్ డ్యామ్ కూలిన ఘటన పై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు



**పెద్దపల్లి, డిసెంబర్ 23** పెద్దపల్లి జిల్లా మంథని మండల పరిధిలోని అడవి సోమనపల్లి గ్రామంలోని చెక్ డ్యామ్ కూలిన ఘటన పై రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.వరుస చెక్ డ్యామ్ కూలిన ఘటనలపై తెలంగాణ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసిందనీ అన్నారు.ప్రమాదాలపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందనీ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ప్రకృతి వైపరీత్యమా, మానవ తప్పిద్దామా? అనే అంశం పై రిపోర్ట్ ఆధారంగా చర్యలు చేపట్టనున్నారు. కూలిపోయిన చెక్ డ్యామ్ల పై విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. నాసిరక నిర్మాణం లేదా నాణ్యతలేమి తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కావాలనే ధ్వంసం చేసినట్లు నిర్ధారణ అయితే కఠిన శిక్షలు తప్పవన్నారు. ఘటనను ప్రభుత్వం అత్యంత సీరియస్ గా తీసుకున్నట్టు మంత్రి స్పష్టం చేశారు.విచారణను వేగవంతం చేయాలని విజిలెన్స్ శాఖను ఆదేశించారు. బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు మేలు చేసే చెక్ డ్యాములను ధ్వంసం చేస్తే ఊరుకోమన్న మంత్రి శ్రీధర్ బాబు . రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఘటనలను సహించబోమన్నారు..

# యూరియా కోసం రైతుల ఆర్తనాదం

**నల్లబెల్లి,డిసెంబర్23:** తెల్లవారుజామునే లైన్లలో అన్నదాతలు నిలబడ్డారు. నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామంలో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు అన్నదాతల దుస్థితిని ప్రతిబింబిస్తున్నాయి. సాగు సీజన్ కీలక దశలో ఉండగా, పంటలకు అత్యంత అవసరమైన యూరియా అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం 4గంటల నుంచే ఎముకలు కొరకే చలిలో రైతులు లైన్లలో నిలబడి యూరియా కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. రైతులు తెల్లవారుజామునే తమ వ్యవసాయ పనులు వదిలేసి గ్రామానికి చేరుకున్నారు. గంటల తరబడి లైన్లలో ఉన్నప్పటికీ సరైన సమాచారం లేకపోవడంతో రైతుల్లో ఆందోళన, సహనం కోల్పోయి రైతులు చెప్పులు లైన్లో పెట్టి పక్కకు కూర్చున్న పరిస్థితి ఏర్పడిందని రైతులు ఆవేదన చెందుతున్నారు డు. యూరియా పంపిణీకి సంబంధించిన



వ్యవసాయ అధికారులు సమయానికి రాకపోవడంతో రైతులు మరింత నిరాశ చెందినారు. లైన్లలో ఉన్న రైతుల మధ్య కొంత సేపు వాగ్వాదాలు కూడా చోటుచేసుకున్నట్లు సమాచారం. సం ఫరా పరిమితంగా ఉండటంతో తమకు యూరియా దొరుకుతుందో లేదో అనే అనుమానం రైతులను కలవరపెట్టింది. సాగు చేస్తున్న పంటలకు సరైన సమయంలో యూరియా వేయకపోతే దిగుబడులు తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాల కొద్దీ పంటలు వేసిన తాము యూరియా లేక నష్టపోయే పరిస్థితి వచ్చిందని వారు వాపోతున్నారు.ఇదే విధంగా యూరియా కొరత కొనసాగితే వ్యవసాయ రంగం మొత్తం మీద ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తునారు. ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియా నిల్వలను పెంచి, సరఫరాను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తున్నారు.అలాగే గ్రామస్థాయిలో ముందస్తు ప్రణాళిక రూపొందించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా పంపిణీ జరగాలన్నది రైతుల ప్రధాన విజ్ఞప్తిగా ఉంది. యూరియా కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని వారు కోరుతున్నారు.

# సెంట్రల్ లైటింగ్ ఐలాండ్స్ తో ఆధునికరణ


**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.**




**పెద్దపల్లి, డిసెంబర్ 23 :** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి తహసిల్దార్ కార్యాలయం మీదుగా గట్టేపల్లి చౌరస్తా వరకు డబుల్ రోడ్డు నిర్మాణంతో పాటు సెంటర్ లైటింగ్ రెండు చోట్ల ఐలాండ్స్ నిర్మాణం చేపట్టి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు నిధులు వెచ్చిస్తున్నట్లు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు. నూతనంగా నిర్మాణం చేపడుతున్న రోడ్డును స్థానిక నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ కూడలి, ఎంపీడీవో కార్యాల య కూడలి రెండు చోట్ల 50 లక్షలతో ఐలాండ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముందుగా తారు రోడ్డు నిర్మాణం చేపట్టి దశలవారీగా డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేపడుతామని, అనంతరం ఐలాండ్స్ ఏర్పాటు చేపడతామని తెలిపారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో అప్పటి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సుల్తానాబాద్ మండలంపై సవతి తల్లి ప్రేమను చూపారని ఇక్కడ అభివృద్ధిని విస్మరించి గతంలో పాత తాలూకా గా ఉన్న ఈ ప్రాంతంలోనీ కార్యాలయాలను సైతం తరలించుకు పోయారని పోస్టుమార్టం తో పాటు అప్పటి ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి ఈ ప్రాంతంలో పాత తాలూక గా గుర్తించి 1989– 90 లో రెండు ఎకరాల స్థలం కేటాయించి ఐసిడిఎస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే దానిని తరలించకపోవడం సిగ్గుచేటు అన్నారు. స్థానిక ఐబి కార్యాలయంలో ఆర్ అండ్ బి డి ఈ ఆఫీస్ విద్యార్థుల డిస్టెన్స్ సర్టిఫికెట్ కోసం ఏర్పాటు చేస్తే దానిని తరలించారని అన్నారు. ఇలా మండలంలో అనుకూలం గా ఉన్న అన్ని కార్యాలయాలను తరలించాలని పేర్కొన్నారు. ఐబి ఇరిగేషన్ త్రాగునీటి ఆర్డబ్ల్యూఎస్ సెక్షన్ కార్యాలయం నిర్వీర్యం చేశారని అన్నారు. గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న గిట్ల ముకుంద రెడ్డి, బిరుదు రాజమల్లు ఈ ప్రాంతంపై అమితమైన ప్రేమను చూపి కార్యాలయాలను తీసుకువచ్చి ఏర్పాటు చేస్తే దాసరి మనోహర్ రెడ్డి వాటిని తరలించుకుపోయారని అన్నారు. రానున్న రోజుల్లో సుల్తానాబాద్ పట్టణాన్ని అతి సుందరంగా తీర్చిదిద్దామని గతంలో పాత జెండా చౌరస్తా నుండి సిసి రోడ్లను ఏర్పాటు చేయడం జరిగిందని, మిగిలి ఉన్న పోలీస్ స్టేషన్ ఏరియా గజబీకార్ జగన్, హజారుద్దీన్ ఆస్పటల్ ఏరియా వడ్డెర కాలని, మేరావాడ, తదితర కాలనీలలో రోడ్లను పూర్తి చేపడతా మని అలాగే పాత రహదారి సుద్దాల, రేగడి మదిగుంట, మియా పూర్, తదితర గ్రామాలకు వెళ్లే రోడ్డున సైతం పూర్తి చేస్తామని పేర్కొన్నారు.దాదాపు సంవత్సరం కాలంలో ఈ రోడ్లన్నీ పూర్తిచేస్తే సుల్తానాబాద్ 90 శాతం అభివృద్ధి పూర్తయ్యిందని పేర్కొన్నారు. 14 నుండి 15 కోట్ల రూపా యలతో అమృత 2.0 లో పెద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణం చేపట్టి పైప్లైన్ల పనులు చేస్తున్నామని త్వరలోనే త్రాగునీటి సమస్యను సైతం పూర్తిగా తొలగించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్ రోడ్లను తలపించే విధంగా సుల్తానాబాద్ మండల కేంద్రంలో రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదని నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణం చేపట్టి సుల్తానాబాద్ ను అతి సుందరంగా తీర్చిదిదెందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ఇండ్లు కోల్పోయి సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, శ్రీగిరి శ్రీనివాస్,గాజుల రాజమల్లు, సాయిరి మహేందర్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరుదు కృష?, పన్నాల రాములు,అమిరిశెట్టి రాజలింగం,తిరుపతి, వస్తే ఏం గణేష్, మహమ్మద్ రఫీక్, దున్నపోతుల రాజయ్య, గాదాసు రవీందర్, పీకే ప్రభాకర్, ఫరూక్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ లతోపాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

# కోనరావుపేట సర్పంచిగా కిరణ్ రొడ్డా పదవి బాధ్యతలు

**తన బాల్యమిత్రున్ని అభినందించిన ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**





**గోరి కొత్తపెల్లి, డిసెంబర్ 23** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండలం కోనరావుపేట గ్రామ సర్పంచిగా విద్యావంతుడు, న్యాయవాది కిరణ్ రొడ్డా బాధ్యతలు స్వీకరించారు. ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఉన్నత విద్యావంతుడు, న్యాయవాది అయినా కిరణ్ తాను పుట్టిన గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో గ్రామ సర్పంచిగా పోటీ చేశారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఆశీర్వదించి గెలిపించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో గెలిపించిన గ్రామ ప్రజలకు, ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఐదేళ్లు గ్రామ ప్రజలకు సేవకునిగా ఉంటూ గ్రామ ప్రజల రుణం తీర్చుకుంటానని, గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున నూతన పాలకమండలి సభ్యులను అభినందించారు. తన బాల్య మిత్రుడైన కిరణ్ రొడ్డా గ్రామ సర్పంచ్ కావడం పట్ల జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్ హెచ్ ఆర్ సి. రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య అభినందించారు. విద్యావంతులు, మేధావులు రాజకీయాలు రావడం ఎంతో హర్షించదగ్గ విషయమని, గెలిపించిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతతో గ్రామాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధిపథంలో తీసుకెళ్లాలని ఆయన అన్నారు.

# ఆరోగ్యవంతమైన వ్యక్తుల నాడి రేటు ఎంత ఉండాలి..? దీన్ని ఏ సమయంలో పరీక్షించాలి..?

మన నాడి రేటును బట్టి మన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని అంచనా వేయవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యవంతుల్లో ఈ హృదయ స్పందనల రేటు 55 నుండి 85 బీట్స్ వరకు ఉంటుంది. ఇది ఒక్కొక్కరిలో ఒక్కోలా ఉంటుంది. అధికంగా విశ్రాంతి తీసుకున్నప్పుడు ఈ నాడి రేటు 60 నుండి 100 బీట్స్ వరకు ఉంటుంది. అలాగే ఒత్తిడి, ఆందోళన వంటి భావోద్వేగాలకు గురైనప్పుడు శారీరక శ్రమ ఎక్కువగా చేసినప్పుడు, హార్మోన్లల్లో మార్పులు వచ్చినప్పుడు, ఇతర అనారోగ్య సమస్యలకు మందులు వాడినప్పుడు నాడి రేటు మారుతుంది. కొన్ని సార్లు ఈ నాడి రేటు ఎక్కువ లేదా తక్కువ అవ్వడం జరుగుతుంది. ఇది మన శరీరంలో ఉండే పెద్ద అనారోగ్య సమస్యలను, అంతర్లీనంగా ఉండే వ్యాధులను సూచిస్తాయి. కనుక తరుచూ హృదయ స్పందన రేటును గమనిస్తూ ఉండడం చాలా అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ నాడి రేటు ఎవరిలో ఎంత ఉండాలి.. ఏ సమయంలో మనం వైద్యున్ని సంప్రదించాలి.. అన్న వివరాలను వారు వెల్లడిస్తున్నారు.సాధారణ నాడిరేటు..ఆరోగ్యకరమైన వ్యక్తులు విశ్రాంతి తీసుకుంటునప్పుడు వారి నాడిరేటు



నిమిషానికి 60 నుండి 100 బీట్స్ మధ్యలో ఉంటుంది. ఇది హృదయ నాళాల చక్కని పనితీరును, చక్కని గుండె పనితీరును సూచిస్తాయి. కొన్నిసార్లు క్రీడాకారుల్లో, చురుకుగా ఉండే వారిలో ఈ నాడిరేటు 60 కంటే కూడా తక్కువగా ఉంటుంది. అయినప్పటికి కూడా ఈ రేటు ఆరోగ్యకరంగానే పరిగణించబడుతుంది. ఎదిగే పిల్లల్లో జీవక్రియల వేగం ఎక్కువగా ఉంటుంది. కనుక వీరి నాడిరేటు పెద్దల కంటే ఎక్కువగానే ఉంటుంది. నవజాత శిశువుల్లో ( 0–1 నెల) 70 %--% 190 బిపిఎమ్, పిల్లలు ( 1 నుండి 10 సంవత్సరాలు) 80 -160 బిపిఎమ్, కౌమార దశ( 11 -17 సంవత్సరాలు) 60 నుండి 100 బిపిఎమ్ గా ఉంటుంది. పిల్లలు ఎదిగే కొద్ది వారి నాడిరేటు తగ్గుతుంది. అలాగే పెద్దలలో ఈ నాడిరేటు క్రమంగా స్థిరంగా మారుతుంది.వ్యాయామం చేసేటప్పుడు.. వ్యాయామం చేసేటప్పుడు నాడిరేటు అధికంగా ఉంటుంది. వ్యాయామం చేసేటప్పుడు కండరాలకు ఆక్సిజన్ తో కూడిన రక్తం ఎక్కువగా అవసరమవుతుంది. కనుక హృదయస్పందన రేటు ఎక్కువవుతుంది. వ్యాయామం చేసేటప్పుడు నాడిరేటు గరిష్టంగా 220 వరకు ఉంటుంది. ఇది మనం చేసే వ్యాయామాన్ని బట్టి కూడా మారుతుంది. కనుక మనం చేసే వ్యాయామాన్ని బట్టి మన నాడిరేటు గరిష్ట హృదయ స్పందన రేటులో 50 నుండి 85 శాతం మధ్యలో ఉంటుంది.హృదయ స్పందన రేటును ఎప్పుడు పరీక్షించాలి..నాడిరేటును ఉదయం నిద్రలేచిన తరువాత పరీక్షించడం మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. నిమిషానికి 90 బీట్స్ కంటే ఎక్కువ నాడిరేటు ఉంటే తక్షణం వైద్యున్ని సంప్రదించాలని సూచిస్తున్నారు. నాడిరేటును పరీక్షిస్తూ ఉండడం వల్ల గుండె సంబంధిత సమస్యల బారిన పడకుండా ముందుగానే మనల్ని మనం కాపాడుకోవచ్చు.

బుధవారం, డిసెంబర్ 24, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 10

# రేణిగుంట విమానాశ్రయంలో ఘనంగా పల్స్ పోలియో కార్యక్రమం




**రేణిగుంట డిసెంబర్ 23** విమానాశ్రయంలో డీఎంహెచ్‌వో డా. బాలకృష? నాయక్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రయాణంలో ఉన్న చిన్నారులు పోలియో చుక్కలు మిస్ కాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి, విమానాశ్రయ ప్రాంగణంలో పోలియో చుక్కలు వేశారు.ఈ సందరరేగా ప్రయాణికులకు పోలియో వ్యాధి నివారణ, చిన్నారుల ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించారు. ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల్సిన అవసరం ఉందని డీఎంహెచ్‌వో బాలకృష నాయక్ తెలిపారు. పోలియో రహిత భారతాన్ని కొనసాగించడంలో ప్రజల సహకారం కీలకమని ఆయన పేర్కొన్నారు. విమానాశ్రయానికి వచ్చే ప్రతి కుటుంబం పోలియో చుక్కల ప్రాముఖ్యతను గుర్తించి, తమ పిల్లలకు చుక్కలు వేయించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# యువ మోర్చా అధ్యక్షులుగా నియమితులైన బొమ్మి శ్రీకాంత్



**రేణిగుంట :** భారతీయ జనతా పార్టీ రేణిగుంట మండల యువమోర్చా అధ్యక్షులుగా నియమితులైన బొమ్మి శ్రీకాంత్ వారి మిత్రబృందం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ పాల్గొనడం జరిగింది..
ముందుగా రేణిగుంటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వారు నిర్వహించిన ర్యాలీలో పాల్గొనడం జరిగిందిఅనంతరం నూతనంగా బిజెపి పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షులు ప్రేమ్ రెడ్డి ఉపాధ్యక్షులు రాజా రాయల్ మండల ప్రధాన కార్యదర్శి పురుషోత్తం పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ యువ నాయకులు వేణు ముదిరాజ్. కిసాన్ మోర్చా నాయకులు లింగారెడ్డి చంద్రారెడ్డి. వన్నికుల క్షత్రియ రాష్ట్ర డైరెక్టర్ తేజోవతి. రమణ రెడ్డి భాస్కర్ ముదిరాజ్ హరీష్ వేణు పవన్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గిరిజన కలలు- సమాజ దిక్సూచికలు



**రేణిగుంట డిసెంబర్ 23:**గిరిజన కళలు సమాజంలోని రుగ్మతలను పారదూలి జీవన ప్రమాణాలు పెంచుతాయని తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం,వెధల్ల చెరువు ఎస్ టి కాలనీ లో జరిగిన గిరిజన ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా సాధికారిక ట్రస్ట్ చైర్మన్ ఎం బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సంస్కృతిక శాఖ సౌజన్యంతో ప్రజా సాధికారిక ట్రస్ట్ ఆధ్వర్యంలో గిరిజన కళాకారులను విద్యార్థులను యువతి యువకులను ప్రోత్సహించుటకు గిరిజన కళా ఉత్సవాలు ప్రారంభించామని తెలిపారు అతిథిగా పాల్గొన్న రేణుక దేవి ఉపాధ్యాయుని సామాజిక చైతన్య టీచర్ సువార్త మాట్లాడుతూ గిరిజనులు చైతన్యవంతులుగా ఎదిగి ఆర్థిక ప్రగతి సాధించాలని కళలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు కోఆర్డినేటర్ సురేష్ ఉపన్యాసిస్తూ ఇటువంటి కలలను ఆదరించాలని చెబుతూ కళా ఉత్సవాలను ప్రారంభించారు కళాకారుల ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి బహుమతులు ప్రధానం చేశామని సంఘం కళా కోఆర్డినేటర్ టి సురేష్ తెలిపారు

# జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి

**జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి.**
**విత్తనాలు, ఎరువుల నాణ్యతపై ప్రత్యేక తనిఖీలు చేయాలి**
**ఎక్కడైనా ఎరువుల కొరత ఎదురైతే సంబంధిత అధికారులపై చర్యలు**
**రాబోయే 10 రోజులకు అవసరమైన ఎరువులను నిల్వ ఉంచుకోవాలి**


**ఏలూరు డిసెంబర్ 23.** ఎరువులు పంపిణీ, ఎరువులు, విత్తనాల నాణ్యతపై వ్యవసాయాధికారులతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలి కానారేన్స్ ప్రస్తుత వ్యవసాయ సీజన్లో రైతులకు ఎటువంటి ఎరువుల కొరత లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎరువులు, విత్తనాలు సరఫరా, పంపిణీ, నాణ్యత అంశాలపై వ్యవసాయ, అనుబంధ రంగాల శాఖల అధికారులతో కలెక్టర్ మంగళవారం సాయంత్రం టెలి కానారేన్స్ ద్వారా సమీక్షించారు.



ఈ సందరరేగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వ్యవసాయాధికారులు వారి పరిధిలో రైతులు, సాగు విస్తీర?ం, పనులకు కావలసిన ఎరువులు తదితర అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, ప్రస్తుత వ్యవసాయ సీజన్లో జిల్లాలోని రైతులకు ఎటువంటి ఎరువుల కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. రానున్న 10 రోజులకు అవసరమైన ఎరువులను నిల్వ ఉండేలా చూసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఎరువుల కొరత ఎదురైతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హెచ్చరించారు.రైతులకు అందించే ఎరువులు, విత్తనాల నాణ్యతను వ్యవసాయ, అనుబంధ రంగాల శాఖల సిబ్బంది పరిశీలించాలని, కల్తీ విత్తనాలు, ఎరువులు ఎక్కడా పంపిణీ కాకుండా ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా రానున్న 10 రోజులపాటు ఆకస్మిక తనిఖీలు చేయాలనీ, కల్తీ ఎరువులు, విత్తనాలు అమ్మే వర్తకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఆయిల్ పామ్, కోకో వంటి ఉద్యానవన పంటల సాగువిస్తీర?ం పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీరా?న్ని లక్ష్యం కన్నా ఎక్కువగా పెంచామన్నారు. ఆయిల్ పామ్ ఉత్పత్తి సామర్థ్యానికి తగిన విధంగా జిలాల్లో ఆయిల్ ఫ్యాక్టరీలు ఉన్నాయా అని పరిశీలించాలని,అందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలన్నారు.జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషా, జిల్లా ఉద్యానవన శాఖాధికారి షాజా నాయక్, మైక్రో ఇరిగేషన్ అధికారి రామ్మోహన్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, మండల వ్యవసాయాధికారులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఏలూరు నియోజకవర్గం సమస్యలు గూర్చి స్థానిక ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినత పత్రం అందజేశారు..

**ఏలూరు, డిసెంబర్ 23.** రాజధాని సెక్రటేరియట్లో ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం చంద్రబాబు నాయుడుని కలిసిన చంటి పలు ప్రజా సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు... ముఖ్యంగా ఏలూరు నియోజకవర్గంలో ఖాళీ స్థలాలకు పన్నులు అధికంగా అందిస్తున్నారని దీనివలన స్థల యజమానులు ఇబ్బంది పడుతున్నారని ఇళ్ల కు సంబంధించి టాక్సు తక్కువగా ఉండటం ఖాళీ స్థలాలకు టాక్సు ఎక్కువగా ఉండటం ఇబ్బందికరంగా మారిందని ఇంటికి విధించిన మాదిరిగానే ఖాళీ స్థలాలకు తక్కువగా టాక్సు విధించాలని దీని వలన స్థల యజమానులు టాక్సు కట్టేందుకు ముందుకు వస్తారని రెవెన్యూ కూడా పెరుగుతుందని ముఖ్యమంత్రికి వివరించారు... ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ పరిధిలోని సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు... ఈడాకు రెవెన్యూకు మధ్య



సమన్వయం లోపించిందని దీనివలన ఈడ పరిధిలో లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారని ఈ సమస్య కూడా పరిష్కరించాలని కోరారు... తాను ఇప్పటివరకు అబ్జర్వర్గా విధులు నిర్వహించిన కైకలూరు పోలవరం చింతలపూడి నియోజకవర్గాల్లో పార్టీ పటిష్టతకు కృషి చేశానని, ఇకముందు జిల్లా అధ్యక్షునిగా జిల్లాలో క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అవగాహన కలిగించే పార్టీ పట్ల ప్రజలకు మరింత విశ్వాసం పెంపొందించేలా కృషి చేస్తానని, నాయకులందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళతానని మీరు నాపై ఉంచిన నమ్మకానికి పదింతలు రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబుకు చంటి కృతజ్ఞతలు తెలియజేశారు.

# జగన్మోహన్ రెడ్డి చిత్రపటాలకు రక్తాభిషేకం

**శ్రీకాళహస్తి డిసెంబర్ 23.:**మీడియా సమావేశం. రెడ్డివారి గురవారెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధిరాష్ట్ర అధికార ప్రతిని రెడ్డివారి గురవారెడ్డి మాట్లాడుతూ నిన్నటి దినం వైసిపి అధినేత పులివెందుల శాసనసభ్యులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందరరేగా సత్యసాయి జిల్లా అనంతపురం జిల్లాలలో వారి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో గొర్రెలను మేకలను బహిరంగంగా వేటకుడవలతో తలలు నరికి ఆ రక్తముతో జగన్మోహన్ రెడ్డి చిత్రపటాలకు రక్తాభిషేకం చేయడాన్ని అదేవిధంగా సత్యసాయి జిల్లా నిండు గరిణే పై కాలితో తన్ని దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. సత్య సాయి జిల్లా ముత్తామాండ్లపల్లి గ్రామంలో జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందరరేగా అక్కడ కార్యకర్తలు బాణాసంచా కాలుస్తుండగా 7 నెలల నిండు గరిణే సంధ్యారాణి బాణాసంచి కాల్చడం వల్ల ఇంటిలో శబ్దాలు వచ్చి ఇబ్బందిగా ఉంది పక్కకెళ్ళి కాల్చండి అని విజ్ఞప్తి చేయగా మరి వారి పార్టీకి చెందినవారు అజయ్ దేవ్ అనే అతను దుర్మార్గంగా సభ్య సమాజం తలదించుకునే విధంగా ఆ నిండు గరిణే సంధ్యారాణిపై కాలితో తన్ని దాడి చేయడం దాని పర్యావసనం ఆవిడ బిడ్డ చలనము లేకుండా పోవడం అనేది ఈరోజు పత్రికల్లో మీడియాలో చూడడం జరిగింది మరి ఈ విధమైనటువంటి దుర్మార్గమైన చర్యలను జగన్మోహన్ రెడ్డి పార్టీ సమర్థిస్తుందా అని సూటిగా ప్రశ్నిస్తున్నాం అదేవిధంగా మహిళా కమిషన్ సుమోటోగా కేసులు సేకరించి వీరి మీద కేసులు పెట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నాం అని గురువారెడ్డి అన్నారు అదేవిధంగా రప్ప రప్ప అని గొర్రెలు మేకలు తలలు వేటకొడవలతో నరకడం వాటి రక్తాన్ని జగన్మోహిని చిత్రపటాలకు అభిషేకించడం ఇది సమాజంలో మంచి పద్ధతి అని సూటిగా ప్రశ్నిస్తూ అదే విధంగా వారు వారి కార్యకర్తల ద్వారా సమాజానికి ఏమి సందేశాన్ని ఇస్తున్నారో ఒక్కసారి ఆలోచించుకోవాల్సిందిగా జగన్మోహన్రెడ్డిని డిమాండ్ చేస్తున్నామన్నారు జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందరరేగా తిరువూరులో సేవా కార్యక్రమాల పేరుతో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడ రోగులను నానా రకాలుగాఇబ్బంది పెట్టడం పై కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని గురవారెడ్డి అన్నారు పై అన్ని విషయాలపై జగన్మోహన్ రెడ్డి జన్మదిన జరుపుకోవడం ఇబ్బంది



కాదు జన్మదిన అనేది సేవా కార్యక్రమాల్ని నిర్వహించి వారి మనలను పొందడం సంప్రదాయం కానీ ఈ విధంగా మీ జన్మదినం వల్ల అందరికీ ఇబ్బందికర రోజుగా మార్చడం సమంజసమా అని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు మరి పై అన్ని విషయాలపై మీరు విని వెంటనే స్పందించి ప్రజలందరికీ మీరు మీ పార్టీ తరఫున బహిరంగంగా క్షమాపణ చెప్పాలని తెలుగుదేశం పార్టీ తరఫున ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు గతంలో 2019 24 మధ్య మీ ప్రభుత్వంలో ప్రతిపక్ష పార్టీలు ఫ్లెక్సీ కట్టాలన్న జన్మదినాలు జరుపుకోవాలని మీరు ఆంక్షలు పెట్టి అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపిన విధానం జగన్మోహన్ రెడ్డి మీ ప్రభుత్వం విధానం అని గురువారెడ్డి అన్నారు ఈరోజు అటువంటి పరిస్థితి లేదు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయకత్వంలో కూటమిప్రభుత్వం స్వేచ్ఛ స్వతంత్రాలు రాజ్యాంగ వ్యవస్థలు సమర్థవంతంగా పనిచేస్తున్న నిదర్శనమే మీ జన్మదిన సందరరేగా మీ నాయకులు ర్యాలీలు నిర్వహించడం ఫ్లెక్సీలు కట్టడం నిదర్శనమని ప్రజాస్వామ్యాన్ని నాలుగు పాదాల మీద నడిపిస్తున్నటువంటి నాయకత్వం నారా చంద్రబాబు నాయుడు ది అని గురువారెడ్డి అన్నారు మరి మీరు దాన్ని రక్తాభిషేకాల పేరుతో ప్రజల్లో అలజడి సృష్టించి మీ కార్యకర్తలు కాపాడుకోవడం కోసం ఈ నాయకులను ధైర్యం నింపడం కోసం ఇటువంటి విధానాలను అవలంబించడం సమంజసమా అని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు అదేవిధంగా సలహాదారుగా ఉండి సకల శాఖల మంత్రివర్యులు గా ఉండే సజ్జల రామకృషా?రెడ్డి మీ ప్రభుత్వం 19 24 లో ఉండడంవల్ల 15 ఏళ్ళ ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు పోయిందని అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం మరి రామకృషా?రెడ్డి జగన్మోహన్ రెడ్డి గుర్తుంచుకోవాలి 2014లో విభజన జరిగిన ఆంధ్రప్రదేశ్ కి జరిగిన నష్టం కన్నా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన నష్టం చాలా అపారం ఒక అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చి యధా చేయగా అన్ని వ్యవస్థల్ని సర్వనాశనం చేసి సహజ వనరుల్ని దోపిడీ చేసి పెట్టుబడిదారులను తరిమికొట్టింది మీ ప్రభుత్వం కాదా సజల రామకృషా?రెడ్డిని సూటిగా ప్రశ్నిస్తున్నామని గురవారెడ్డి అన్నారు కార్పొరేషన్లను ప్రభుత్వ ఆస్తులను 15 ఏళ్లకు తాకట్టు పెట్టి అభివృద్ధి సంక్షేమ లేకుండా దోపిడీ చేసింది మీరు కాదా మీ ప్రభుత్వం కాదా అని సజ్జల రామకృషా?రెడ్డి ప్రశ్నిస్తున్నామన్నారు.రాష్ట్రానికి 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి అన్ని వ్యవస్థల్ని నిర్వీర్యం చేసి మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాటాడి ఈరోజు నీతులు వల్లబోయడంఎంతవరకు సమర్థనీయం సజ్జల రామకృషా?రెడ్డికిని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు రాష్ట్రంలో పెట్టుబడిదారులను మీకు వాటాలు కమిషన్ ఇవ్వకపోతే తరిమికొట్టింది వాస్తవం కాదా సజ్జల రామకృషా?రెడ్డి అదేనా మీ అభివృద్ధి రాష్ట్రంలో 2024 లో మీరు అధికారంలో కూర్చుంటే ఇంకా 30ఏళ్ల అభివృద్ధి చేసేవాళ్ళని చెప్పడం సిగ్గు లేదా అని సూటిగా ప్రశ్నిస్తున్నామన్నారు అదేవిధంగా పై అన్ని జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందరరేగా జరిగిన అరాచకం రక్తాభిషేకాలు 7 నెలల నిండు గరిణే సంధ్యారాణిపై దాడి చేయడంపై సజ్జల రామకృషా?రెడ్డి మాట్లాడిన మాటలు పై తీవ్రంగా ఖండిస్తున్నాం జన్మదిన సందరరేగా జరిగిన వాటన్నింటిపై రాష్ట్ర ప్రజలకు అందరికీ బహిరంగంగా జగన్మోహన్ రెడ్డి వారి పార్టీ నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం అని రాష్ట్ర అధికార ప్రతినిధి గురువారెడ్డి అన్నారు.

# కోర్టు వివాదంలో ఉన్న భూమి కబ్జా!

**-తీర్పులను బేఖాతరు చేస్తూ పనులు**
**-చిట్వేల్ మండలం తిమ్మాయపాలెంలో బాధితుల ఆవేదన**

**చిట్వేల్, డిసెంబర్ 23:** మండల పరిధిలోని తిమ్మాయపాలెం గ్రామంలో కోర్టు వివాదంలో ఉన్న భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా చదును చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వే నంబర్లు 57, 62లో తమకు రావాల్సిన 180 ఎకరాల భూమిని కబ్జాదారులు హస్తగతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు మీడియా ముందు వాపోయారు.-

-రికార్డుల మార్పిడితో వివాదం:

బాధితుల కథనం ప్రకారం.. నాగిరెడ్డి, కృషా?రెడ్డి మరియు వారి సోదరుల పేరు మీద ఉన్న 180 ఎకరాల సోస్త్రీయం భూమిని, అప్పటి విఆర్ఓ (VRO) తన బంధువుల పేరిట రికార్డుల్లో మార్చడంతో ఈ వివాదం మొదలైంది. దీనిపై బాధితులు రాజంపేట, నందలూరు కోర్టులను ఆశ్రయించగా, అసలైన యజమానులకే అనుకూలంగా తీర్పులు వచ్చాయి.

-కోర్టు తీర్పులకూ బేఖాతరు:



కోర్టు తీర్పులను కబ్జాదారులు ఏమాత్రం ఖాతరు చేయకపోవడంతో బాధితులు మరోసారి కడప కోర్టును ఆశ్రయించారు. ప్రస్తుతం ఈ వ్యవహారం న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉంది. కోర్టు పరిధిలో ఉన్న భూమిలోకి ఎవరూ వెళ్లకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ, కబ్జాదారులు యథేఛగా భూమిని చదును చేస్తూ సాగుకు సిద్ధం చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

-కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం:

ఈ అక్రమ కబ్జాపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు



ఎటువంటి చర్యలు తీసుకోలేదని బాధితులు పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి కోర్టు తీర్పునకు అనుగుణంగా తమకు న్యాయం చేయాలని, అక్రమంగా సాగుతున్న చదును పనులను వెంటనే నిలిపివేయాలని వారు కోరుతున్నారు.

# మహిళా క్రికెటర్ల మ్యాచ్ ఫీజులు భారీగా పెంపు



దేశవాళీ క్రికెట్‌లో మహిళా క్రికెటర్లకు బీసీసీఐ గుడ్ న్యూస్ చెప్పింది. మహిళా క్రికెటర్లు, మ్యాచ్ అధికారుల ఫీజులను రెట్టింపుకన్నా ఎక్కువగా పెంచింది. దీంతో క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకున్న అమ్మాయిల ఆర్థిక భద్రత మరింత బలపడనుంది. ఇటీవల భారత్ తొలిసారిగా మహిళల వన్డే ప్రపంచకప్‌ను గెలుచుకోవడం చారిత్రక ఘట్టంగా నిలిచిన నేపథ్యంలో కీలక నిర్ణయాన్ని బీసీసీఐ తీసుకుంది. ఈ పెంపుదలను బోర్డు అపెక్స్ కౌన్సిల్ అధికారికంగా ఆమోదం తెలిపింది. సవరించిన చెల్లింపు విధానం ప్రకారం మహిళల దేశవాళీ టోర్నీల్లో పాల్గొనే ఆటగాళ్లకు భారీగా ఫీజులు పెరిగాయి. సీనియర్ మహిళల దేశవాళీ వన్డే టోర్నమెంట్‌తో పాటు బహుళ రోజుల టోర్నీల్లో తుది జట్టులో చోటు దక్కించుకున్న ప్లేయర్లకు రోజుకు రూ.50 వేల మ్యాచ్ ఫీజు చెల్లించనున్నారు. ఇప్పటివరకు ఈ ఫీజు కేవలం రూ.20 వేలు మాత్రమే ఉండేది. ఇక రిజర్వ్ ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు అందించనున్నారు. అంటే గతంతో పోలిస్తే రెట్టింపుకు పైగా పెరుగుదల నమోదైంది. అలాగే జాతీయ స్థాయి మహిళల టీ20 టోర్నీల్లోనూ ఫీజులు గణనీయంగా పెరిగాయి. ఈ టోర్నీల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు చెల్లిస్తారు. రిజర్వ్‌లకు రోజుకు రూ.12,500 ఇవ్వనున్నారు. ఈ విధంగా అన్ని ఫార్మాట్లలో ఆడే అగ్రశ్రేణి మహిళా క్రికెటర్లు ఒక సీజన్‌లో రూ.12 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు సంపాదించే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇది మహిళా క్రికెటర్లకు పెద్ద ఊరటగా మారనుంది.యువ క్రికెటర్లను కూడా బీసీసీఐ మర్చిపోలేదు. అండర్-23, అండర్-19 విభాగాల్లో ఆడే మహిళా క్రికెటర్లకు కూడా మ్యాచ్ ఫీజులు పెంచింది. ఈ విభాగాల్లో తుది జట్టులో ఉన్న ఆటగాళ్లకు రోజుకు రూ.25 వేలు చెల్లించనున్నారు. రిజర్వ్ ఆటగాళ్లకు రోజుకు రూ.12,500 అందిస్తారు. చిన్న వయసులోనే క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకుంటున్న అమ్మాయిలకు ఇది మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని క్రికెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.మరోవైపు దేశవాళీ క్రికెట్‌లో కీలక పాత్ర పోషించే మ్యాచ్ అధికారుల ఆదాయాన్ని కూడా బీసీసీఐ పెంచింది. అంపైర్లు, రిఫరీలకు రోజుకు రూ.40 వేల మ్యాచ్ ఫీజు చెల్లించనున్నారు. ఇక నాకౌట్ మ్యాచ్‌లకు అయితే మ్యాచ్ ప్రాధాన్యతను బట్టి రూ.50 వేల నుంచి రూ.60 వేల వరకు ఫీజు ఉంటుంది. దీని ప్రకారం ఒక అంపైర్ రంజీ ట్రోఫీ లీగ్ మ్యాచ్‌కు సుమారు రూ.1.60 లక్షలు సంపాదిస్తారు. అదే నాకౌట్ మ్యాచ్‌లకు అయితే రూ.2.5 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ఆర్జించే అవకాశం ఉంటుంది.మొత్తంగా చూస్తే మహిళల క్రికెట్‌కు బీసీసీఐ పెద్ద పీట వేస్తున్నట్లు ఈ నిర్ణయం స్పష్టంగా చెబుతోంది. మ్యాచ్ ఫీజుల పెంపుతో మహిళా క్రికెటర్లకు ఆర్థిక భరోసా పెరగడమే కాకుండా, దేశవాళీ స్థాయిలో మరిన్ని యువతులు క్రికెట్ వైపు ఆకర్షితులయ్యే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు.



# చరిత్ర సృష్టించిన దీప్తి శర్మ..

మంగళవారం విడుదలైన ఐసీసీ మహిళల టీ20ఐ ర్యాంకింగ్స్‌లో భారత స్టార్ ఆల్ రౌండర్ దీప్తి శర్మ నంబర్ వన్ బౌలర్‌గా నిలిచింది. ఇదిలా ఉండగా, బ్యాట్స్‌మెన్ వన్డే ర్యాంకింగ్స్‌లో స్మృతి మంధాన నంబర్ వన్ స్థానాన్ని కోల్పోయింది.దీప్తి శర్మ తొలిసారిగా టీ20ఐ అంతర్జాతీయ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో నంబర్ వన్ బౌలర్‌గా నిలిచింది. విశాఖపట్నంలో శ్రీలంకతో జరిగిన టీ20ఐ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో 4 ఓవర్లలో కేవలం 20 పరుగులు మాత్రమే ఇచ్చి 1 వికెట్ తీసిన దీప్తి, ఆస్ట్రేలియాకు చెందిన అన్నాబెల్ సదర్లాండ్‌ను అధిగమించి టాప్ బౌలర్‌గా నిలిచింది. ఇదిలా ఉండగా, దక్షిణాఫ్రికా కెప్టెన్ లారా వోల్వార్ట్ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. ఐర్లాండ్‌తో జరిగిన స్వదేశీ వన్డే సిరీస్‌లో చివరి రెండు మ్యాచ్‌లలో సెంచరీలు చేసిన వోల్వార్ట్‌కు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు కూడా లభించింది.ఈ ప్రదర్శనతో, వోల్వార్డ్ తన కెరీర్‌లో అత్యుత్తమ రేటింగ్‌ను సాధించింది. స్మృతి మంధానను అధిగమించి నంబర్ 1 స్థానాన్ని ఆక్రమించింది. నిజానికి, లారా వోల్వార్డ్ ఇంతకు ముందు కూడా ఈ స్థానాన్ని ఆక్రమించింది.అంతేకాకుండా, శ్రీలంకపై అజేయ అర్ధ సెంచరీ సాధించిన జెమిమా రోడ్రిగ్స్, టీ20 బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో ఐదు స్థానాలు ఎగబాకి టాప్ 10కి చేరుకుంది, తొమ్మిదవ స్థానానికి చేరుకుంది. ఆమెతో పాటు స్మృతి మంధాన మూడవ స్థానంలో, షఫాలి వర్మ పదవ స్థానంలో ఉన్నారు. అదే సమయంలో, బౌలింగ్‌లో, అరుంధతి రెడ్డి కూడా ఐదు స్థానాలు ఎగబాకి 36వ స్థానానికి చేరుకుంది.

# విజయ్ హజారే ట్రోఫీలో కోహ్లీ, రోహిత్..

ప్రతిష్టాత్మక దేశవాళీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీకి రంగం సిద్ధమైంది. బుధవారం నుంచి ఈ టోర్నీకి తెరలేవనుంది. 15 ఏళ్ల సుదీర్ఘ సమయం తర్వాత భారత క్రికెట్ దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఈ టోర్నీ బరిలోకి దిగుతున్నారు. న్యూఢిల్లీ తరఫున విరాట్ కోహ్లీ, ముంబై తరఫున రోహిత్ ఆడనున్నారు. ఇప్పటికే ఈ ఇద్దరు ఆటగాళ్లు ఆయా జట్లతో కలిసి సన్నాహకాలు మొదలుపెట్టారు. ఈ ఇద్దరూ తమ జట్ల తరఫున తొలి రెండు మ్యాచ్‌లు ఆడనున్నారు. కోహ్లీ, రోహిత్ శర్మతో పాటు రిషభ్ పంత్ (ఢిల్లీ కెప్టెన్), శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ, అర్ష్‌దీప్ సింగ్ (పంజాబ్), మహమ్మద్ షమీ (బెంగాల్), హార్దిక్ పాండ్యా (బరోడా) వంటి స్టార్ ఆటగాళ్లు కూడా తమ రాష్ట్ర జట్ల తరఫున బరిలోకి దిగుతున్నారు. అంతర్జాతీయ మ్యాచ్‌లు లేని సమయంలో సెంట్రల్ కాంట్రాక్ట్ ఉన్న ఆటగాళ్లు తప్పనిసరిగా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ తెచ్చిన కొత్త నిబంధన కారణంగా భారత ఆటగాళ్లు బరిలోకి దిగుతున్నారు. దాంతో ఈ టోర్నీకి క్రేజ్ నెలకొంది. డిసెంబర్ 24 నుంచి జనవరి 18 వరకు ఈ టోర్నీ జరగనుంది. జనవరి 12 నుంచి నాకౌట్ మ్యాచ్‌లు జరగనుండగా.. జనవరి 18న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మొత్తం 38 జట్లు బరిలోకి దిగుతున్నాయి. బెంగళూరు వేదికగా ఆంధ్ర జట్టుతో ఢిల్లీ తొలి మ్యాచ్ ఆడనుంది. ఆంధ్ర జట్టుకు ఆల్‌రౌండర్‌గా నితీష్ కుమార్ రెడ్డి కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే ఈ మ్యాచ్‌కు ప్రేక్షకుల అనుమతి లేదు. ఐపీఎల్ 2025 సీజన్ విజయానంతరం చిన్నస్వామి స్టేడియం బయట జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. కనీసం 2000 నుంచి 3000 మంది అభిమానులను అయినా లోపలికి అనుమతించాలని కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ కోరగా.. రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించింది. క్రిస్మస్ సెలవుల నేపథ్యంలో అభిమానులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో భద్రతా కారణాల రీత్యా అనుమతి నిరాకరించారు. ఈ మ్యాచ్ వేదికను కూడా చిన్నస్వామి నుంచి బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌కు తరలించారు.విజయ్ హజారే ట్రోఫీ మ్యాచ్‌లు స్టార్ స్పోర్ట్స్‌తో పాటు జియో హాట్ స్టార్ వేదికగా ప్రసారం కానున్నాయి. లీగ్ దశలో అన్ని మ్యాచ్‌లకు ప్రత్యక్ష ప్రసారం లేదు. కేవలం అహ్మదాబాద్, రాజ్‌కోట్ వేదికగా జరిగే మ్యాచ్‌లు మాత్రమే ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. దాంతో కోహ్లీ, రోహిత్ మ్యాచ్‌లను చూసే అవకాశం అభిమానులకు లేకుండా పోయింది. 38 జట్లు ఉండటం.. ఒకే రోజు 19 మ్యాచ్‌లు ఒకే సమయంలో ప్రారంభం కానుండటంతో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. నాకౌట్ మ్యాచ్‌లు ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి.




# ఫిబ్రవరి 13 నుంచి టాలీవుడ్ ప్రో లీగ్..




తెలుగు సినీ, క్రీడాభిమానులకు ఇదో డబుల్ బొనాంజా న్యూస్. ఒకేసారి ఇటు సినీ అభిమానులను అటు క్రికెట్ ఫ్యాన్స్‌ను అలరించే టీపీఎల్ టాలీవుడ్ ప్రో లీగ్‌కు సర్వం సిద్ధమైంది. ప్రముఖులు పాల్గొనే ఈ టోర్నీ ఫిబ్రవరి 13 నుంచి హైదరాబాద్ ఉప్పల్ స్టేడియంలో జరగనుంది. మాదాపూర్ హెచ్‌ఐసీసీలో ఆదివారం ఈ లీగ్ ట్రోఫీని, జెర్సీని సినీ, క్రికెట్ ప్రముఖులు ఆవిష్కరించారు. దిగ్గజ క్రికెటర్లు కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్, సురేశ్ రైనాలతో పాటు సినీ నిర్మాత దిల్ రాజు, నటుడు సోనూ సూద్, సంగీత దర్శకుడు తమన్, నటి రాశీ ఖన్నా పాల్గొన్నారు. కపిల్ దేవ్, వీరేంద్ర సెహ్వాగ్, దిల్ రాజు, సోనూ సూద్ కలిసి స్నేహపూర్వక క్రికెట్ మ్యాచ్ ఆడారు.టాలీవుడ్.. క్రికెట్ పట్ల ఆసక్తి చూపడం అభినందనీయమన్నారు కపిల్‌దేవ్. హైదరాబాద్ అందమైన నగరమే కాదు, రుచికరమైన వంటకాలకు కేంద్రమని కొనియాడారు. సినీ నటులు, టెక్నీషియన్లు కలిసి క్రికెట్ లీగ్ ఆడటం మంచి పరిణామమన్నారు వీరేంద్ర సెహ్వాగ్. తెర మీద కనిపించే నటులతో పాటు తెర వెనుక ఉండి పని చేసేవారితో కలిసి టీపీఎల్ టోర్నీ జరుగుతుందన్నారు దిల్‌రాజు. ఆరు జట్లతో కూడిన ఈ ఫ్రాంచైజీ ఆధారిత లీగ్‌లో ప్రముఖ నిర్మాతలు జట్లకు యజమానులుగా వ్యవహరిస్తారని తెలిపారు.

# సూర్యవంశీని ఎగతాళి చేసిన పాక్ ఫ్యాన్స్..

ఆసియాకప్ అండర్ 19 టోర్నీలో పాకిస్థాన్ విజేతగా నిలిచింది. గత ఆదివారం దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్లో 191 పరుగుల భారీ తేడాతో భారత్‌ను చిత్తు చేసింది. అయితే ఈ మ్యాచ్ అనంతరం టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ పట్ల పాకిస్థాన్ అభిమానులు అనుచితంగా ప్రవర్తించారు. కానీ వైభవ్ సూర్యవంశీ పరిణతి కనబర్చాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.ఈ మ్యాచ్ అనంతరం వైభవ్ సూర్యవంశీ స్టేడియం నుంచి బయటకు వస్తున్న క్రమంలో పాకిస్థాన్ అభిమానులు గట్టిగా అరుస్తూ అతన్ని ఎగతాళి చేశారు. సాధారణంగా కుర్రాళ్లు ఇలాంటి సందర్భాల్లో భావోద్వేగానికి గురవుతారు. అభిమానులతో గొడవపడుతారు. కానీ వైభవ్ సూర్యవంశీ కనీసం వారివైపు చూడను కూడా చూడలేదు. మౌనంగా అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అతని చర్యను భారత అభిమానులు కొనియాడుతున్నారు.ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ బౌలర్ అలీ రజాతో వైభవ్ సూర్యవంశీ గొడవపడ్డాడు. వైభవ్ ఔటైన సమయంలో అలీ రజా నోటికి పని చెప్పగా.. వైభవ్ సూర్యవంశీ తన షూ చూపిస్తూ సైగలు చేశాడు. ఈ ఘటనపై వివాదం చెలరేగింది. ఫైనల్లో భారత్ ఓడినప్పటికీ ఈ టోర్నీ



ఆసాంతం ఆకట్టుకుంది. వైభవ్ సూర్యవంశీ 5 ఇన్నింగ్స్‌ల్లో 182 స్ట్రైక్‌రేట్‌తో మొత్తం 261 పరుగులు చేశాడు. లీగ్ దశలో పాకిస్థాన్‌పై కూడా భారత్ విజయం సాధించింది. కానీ ఫైనల్లో అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకుంది.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ అండర్ 19 టీమ్ నిర్ణీ 50 ఓవర్లలో 8 వికెట్లకు 347 పరుగుల భారీ స్కోర్ చేసింది. సమీర్ మిన్హాస్(113 బంతుల్లో 17 ఫోర్లు, 9 సిక్స్‌లతో 172) భారీ శతకంతో రాణించాడు. అనంతరం భారత్ అండర్ 19 టీమ్ 26.2 ఓవర్లలో 156 పరుగులకు ఆలౌటైంది. అలీ రాజా(4/42) నాలుగు వికెట్లు తీయగా.. మహమ్మద్ సయ్యమ్(2/38), అబ్దుల్ సుభమ్(2/29), హుజైఫా అషాన్(2/12) రెండు వికెట్లు పడగొట్టాడు.

# టీ20ల్లో వరల్డ్ రికార్డు సృష్టించిన ఇండోనేషియా బౌలర్

అంతర్జాతీయ టీ20 క్రికెట్ చరిత్రలో అపూర్వమైన ఘట్టం ఆవిష్కృతమైంది. ఇండోనేషియాకు చెందిన ఫాస్ట్ బౌలర్ గెడె ప్రియాందన ఒకే ఓవర్‌లో ఐదు వికెట్లు పడగొట్టి సరికొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. టీ20 ఫార్మాట్‌లో ఇప్పటివరకు ఎవరికీ సాధ్యం కాని ఈ అద్భుత ఫీట్‌ను సాధించిన తొలి బౌలర్‌గా చరిత్రకెక్కాడు. బాలి వేదికగా కంబోడియాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో మంగళవారం ఈ సంచలనం చోటుచేసుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇండోనేషియా, ధర్మ కేసుమా అజేయ శతకం (110) సాయంతో 167 పరుగులు చేసింది. అనంతరం 168 పరుగుల లక్ష్య ఛేదనలో కంబోడియా 15 ఓవర్లు ముగిసేసరికి 5 వికెట్లకు 106 పరుగులతో ఫర్వాలేదనిపించింది. కానీ, 16వ ఓవర్ బౌలింగ్‌కు వచ్చిన ప్రియాందన మ్యాచ్ స్వరూపాన్నే మార్చేశాడు. ప్రియాందన తన ఓవర్‌లోని తొలి మూడు బంతులకు 3 వికెట్లు తీసి హ్యాట్రిక్ నమోదు చేశాడు. నాలుగో బంతి డాట్ కాగా, చివరి రెండు బంతులకు మరో రెండు వికెట్లు పడగొట్టాడు. చివరి రెండు బంతుల మధ్య ఒక వైడ్ ఉండడంతో ఈ ఓవర్లో ఒక అదనపు పరుగు మాత్రమే వచ్చింది. దీంతో కంబోడియా 107 పరుగులకే ఆలౌట్ కాగా, ఇండోనేషియా 60 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఇంతకుముందు టీ20ల్లో లసిత్ మలింగ, రషీద్ ఖాన్, జేసన్ హోల్డర్ వంటి దిగ్గజాలు ఒకే ఓవర్‌లో నాలుగు వికెట్లు తీసిన సందర్భాలు ఉన్నప్పటికీ, ఐదు వికెట్లు తీయడం ఇదే తొలిసారి. ప్రియాందన అసాధారణ ప్రదర్శన ప్రస్తుతం క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది.

# విజువల్ వండర్‌గా 'వృషభ'..



మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ నటిస్తున్న ప్రతిష్టాత్మక మూవీ 'వృషభ'. ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని ఈ నెల 25న గీతా ఫిలిం డిస్ట్రిబ్యూషన్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తోంది. 'వృషభ' చిత్రాన్ని కనెక్ట్ మీడియా, బాలాజీ టెలిఫిల్మ్, అభిషేక్ ఎస్ వ్యాస్ స్టూడియోస్ బ్యానర్లపై శోభా కపూర్, ఏక్తా ఆర్ కపూర్, సి.కె. పద్మ కుమార్, వరుణ్ మాథుర్, సౌరభ్ మిశ్రా, అభిషేక్ ఎస్ వ్యాస్, ప్రవీర్ సింగ్, విశాల్ గుర్నాని, జూహి పరేఖ్ మెహతా నిర్మిస్తున్నారు. విమల్ లహోటి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న 'వృషభ' సినిమాను దర్శకుడు నందకిషోర్ మలయాళం, తెలుగులో రూపొందించారు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను హైదరాబాద్‌లో గ్రాండ్ గా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో సమర్జీత్ లంకేష్ మాట్లాడుతూ "వృషభ' బిగ్గెస్ట్ యాక్షన్ ఫిలిం. అలాగే లవ్, ఫాదర్, సన్ మధ్య ఎమోషన్ కూడా చాలా ఉంటుంది" అని అన్నారు.

# చీరలోనే అందం..

## హీరోయిన్ల డ్రెస్సింగ్ సెన్స్‌పై శివాజీ వ్యాఖ్యలు వైరల్!

'దండోరా' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో హీరో శివాజీ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారి తీశాయి. ముఖ్యంగా హీరోయిన్ల వేషధారణ, డ్రెస్సింగ్ సెన్స్‌పై ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఈ కార్యక్రమంలో మాట్లాడిన శివాజీ, ముందుగా యాంకర్ డ్రెస్సింగ్ సెన్స్‌ను ప్రశంసించిన అనంతరం, హీరోయిన్ల వేషధారణపై తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.

హీరోయిన్ల అందం చీరలోనే, నిండుగా కప్పుకొనే బట్టల్లోనే ఉంటుందని శివాజీ వ్యాఖ్యానించారు. బహిరంగంగా అతిగా కనిపించే దుస్తులు వేసుకుంటే గౌరవం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు. "అందం అంటే గౌరవంతో పాటు ఉండాలి. గ్లామర్ ఓ స్థాయి వరకు బాగుంటుంది. దాన్ని దాటి పోతే విమర్శలు తప్పవు" అంటూ చెప్పుకొచ్చారు. అలాగే స్త్రీ స్వేచ్ఛను ప్రస్తావిస్తూ, స్వేచ్ఛ అనేది అదృష్టమని, దాన్ని మనమే కోల్పోకూడదని అన్నారు.పాత తరం నటి సావిత్రి, సౌందర్య వంటి వారు గౌరవప్రదమైన వేషధారణతోనే చిరస్థాయిగా గుర్తుండిపోయారని, ఈ తరంలోనూ రష్మిక వంటి నటీమణులు తమదైన ఇంపాక్ట్ క్రియేట్ చేశారని శివాజీ వ్యాఖ్యానించారు. ప్రపంచ వేదికలపై కూడా సంప్రదాయ దుస్తుల్లో కనిపించిన మహిళలకే గుర్తింపు లభించిందని ఆయన అన్నారు.

అయితే, శివాజీ ఉపయోగించిన కొన్ని పదాలపై నెటిజన్లు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అభిప్రాయం చెప్పడం సరికాదని కాదు కానీ, మాటల ఎంపిక మర్యాదగా ఉండాల్సిందని విమర్శిస్తున్నారు. మరోవైపు ఆయన మాటలకు మద్దతు తెలుపుతున్నవారూ ఉన్నారు.

ఇక శివాజీ, బిందు మాధవి, నవదీప్ ప్రధాన పాత్రల్లో నటించిన 'దండోరా' చిత్రం క్రిస్మస్ కానుకగా ఈ నెల 25న విడుదల



కానుంది. సామాజిక అసమానతలు, కుల వ్యవస్థ వంటి సున్నిత అంశాలను స్పృశిస్తూ తెరకెక్కిన ఈ సినిమాపై మంచి అంచనాలు ఉన్నాయి. మురళీ కాంత్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని 'కలర్ ఫోటో', 'బెదురులంక 2012' వంటి సినిమాలు నిర్మించిన లౌక్య ఎంటర్టైన్మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ నిర్మించారు.



# సిఐడి విచారణకు హాజరైన మంచు లక్ష్మి

నిషేధిత బెట్టింగ్ యాప్‌ల ప్రచార వ్యవహారానికి సంబంధించి సినీ నటి మంచు లక్ష్మి మంగళవారం హైదరాబాద్‌లోని సీఐడీ విచారణకు హాజరయ్యారు. లక్డీకపూల్‌లోని సీఐడీ కార్యాలయానికి చేరుకున్న ఆమెను ఈ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు గానూ అందిన పారితోషికం మరియు కమిషన్ల లావాదేవీలపై అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నిస్తున్నారు. గతంలోనే ఇదే కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా ఆమెను విచారించగా, ఇప్పుడు సీఐడీ అధికారులు మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. కాగా, ఇదే వ్యవహారంలో గతంలో టాలీవుడ్ ప్రముఖ నటులు విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్ వంటి వారు కూడా
విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. సెలబ్రిటీల ప్రచారం కారణంగా సామాన్యులు ఈ బెట్టింగ్ యాప్‌ల బారిన పడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.

# సొంత సినిమా కోసం చీరకట్టులో సమంత స్టంట్స్!



ప్రముఖ నటి సమంత తన తదుపరి చిత్రం 'మా ఇంటి బంగారం' కోసం సరికొత్త సాహసానికి సిద్ధమయ్యారు. తన సొంత నిర్మాణ సంస్థ 'ట్రా లాలా మూవింగ్ పిక్చర్స్' పతాకంపై నిర్మిస్తున్న ఈ చిత్రంలో, ఆమె యాక్షన్ సన్నివేశాల్లో స్వయంగా నటిస్తున్నారు. విశేషమేమిటంటే, డూప్ సహాయం లేకుండా, చీరకట్టులోనే ఆమె ఈ స్టంట్స్ చేస్తున్నారు. ఇది ఆమె కెరీర్‌లోనే అత్యంత శారీరక శ్రమతో కూడిన పాత్రలలో ఒకటిగా నిలవనుంది.'ది ఫ్యామిలీ మ్యాన్', 'సిటాడెల్' వంటి వెబ్ సిరీస్‌లతో యాక్షన్ హీరోయిన్‌గా నిరూపించుకున్న సమంత, ఇప్పుడు అంతకు మించిన పాత్రలో కనిపించనున్నారు. "ఈ చిత్రంలో సమంత తనను తాను మరింతగా నిరూపించుకోవాలని భావించారు. అందుకే చీరలో యాక్షన్ సన్నివేశాలు చేస్తున్నారు. ఇది ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుంది" అని చిత్ర బృందానికి చెందిన ఒకరు తెలిపారు. సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే చీరకట్టులో సమంత చేసే యాక్షన్ సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని భావిస్తున్నారు.చిత్ర నిర్మాతలలో ఒకరైన హిమాంక్ దువ్వూరు మాట్లాడుతూ, "భావోద్వేగాలు, విలువల పునాదిపై భారీ యాక్షన్ చిత్రంగా 'మా ఇంటి బంగారం'ను రూపొందిస్తున్నాం. సమంత సొంతంగా ఫైట్స్ చేయడం సినిమాకు మరింత ప్రామాణికతను తెచ్చిపెట్టింది. ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాం" అని వివరించారు.ఈ సినిమాకు అంతర్జాతీయ యాక్షన్ డైరెక్టర్ లీ విటేకర్ స్టంట్స్ కంపోజ్ చేస్తుండగా, సంతోష్ నారాయణన్ సంగీతం, ఓం ప్రకాశ్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు ఈ చిత్రానికి సమంతతో కలిసి నిర్మాణ భాగస్వాములుగా ఉన్నారు.ఇటీవల సమంత, రాజ్ నిడిమోరు వివాహ బంధంతో ఒక్కటైన సంగతి తెలిసిందే.



# కెరీర్ చరమాంకంలో ఇస్మార్ట్ బ్యూటీ!

చిత్రంతో తెలుగు పరిశ్రమకి ఎంట్రీ ఇచ్చిన అమ్మడు ఇస్మార్ట్ శంకర్ సినిమాతో వెలుగులోకి వచ్చింది. పూరి మేకింగ్ లో అమ్మడు ప్రత్యకంగా హైలైట్ అయింది. నటిగా నభాకు ఓ ఐడెంటిటీ దక్కింది. కానీ ఏం లాభం ఆ సక్సస్ ని మాత్రం కొనసాగించ లేకపోయింది. ఆ తర్వాత నటించిన డిస్కోరాజా%- ,-% సోలో బ్రతుకే సో బెటర్%-, -%అల్లుడు అదుర్స్%-, -%మ్యాస్ట్రోలాంటి చిత్రాలు డిజాస్టర్లు అయ్యాయి. దీంతో నభా టాలీవుడ్ లో ఏకంగా మూడేళ్ల పాటు కనిపించడం మానేసింది. శక్తివంతమైన పాత్రలో: మళ్లీ 2024 లో డార్లింగ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సినిమా కూడా ఫ్లాప్ అయింది. ఇలా ఇన్నిఫ్లాప్ లు చూసిన బ్యూటీకి తెలుగులో మరో అవకాశం అంటే జరిగే పని కాదని అంతా డిసైడ్ అయ్యారు. కానీ అప్పుడే ఓ పాన్ ఇండియా సినిమాలో ఛాన్స్ అందుకుని సర్ ప్రైజ్ చేసింది. నిఖిల్ హీరోగా స్వయంభూ చిత్రం తెర కెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఓ హీరోయిన్ గా నభా నటేష్ ని దర్శకుడు భరత్ కృష్ణమాచారి ఛాన్స్ ఇచ్చాడు. ఇందులో అమ్మడు ఓ శక్తివంతమైన పాత్రలో నే కనిపించనుంది. హీరోకు ధీటుగా ఆ రోల్ ఉంటుందని ప్రచారం జరుగుతోంది.గుర్రపు స్వారీలు..యుద్ధ సన్నివేశాల్లో నభా నటేష్ కనిపించనుంది. ఆ సన్నివేశాల కోసం ప్రత్యేకంగా ట్రైనింగ్ కూడా తీసుకుంది. కెరీర్ చరమాంకంలో నభా నటేష్ కి వచ్చిన ఓ గొప్ప అవకాశంగానే ఈ చిత్రాన్ని చెప్పాలి. ఇలాంటి సినిమాల్లో భాగమవ్వాలని ఎంతో మంది నటీమణులు ఆశపడుతుంటారు. డ్రీమ్ రొల్స్ అన్నవి ఇలాంటి కథలకే ఆస్కారం ఉంటుంది. కాబట్టి యువరాణి పాత్రలన్నవి ఇలాంటి సినిమాలతోనే సాధ్యమవుతుంటాయి. అలాంటి పాత్రలో నభానటేష్ ఛాన్స్ అందుకోవడంతో అదృష్టవంతురాలేనే చెప్పాలి. ంండు భాషలకే పరిమితమైన నటి: అదెలా ఉన్నా? సినిమా సక్సస్ మాత్రమే నభా నటేష్ కెరీర్ డిసైడ్ చేసేది. ఇప్పటికే చాలా ఛాన్సులొచ్చాయి. కానీ ఇదే చివరి ఛాన్స్. అదీ ఏడాది గ్యాప్ తర్వాత రిలీజ్ అవుతున్న చిత్రమిది. ఈ సినిమా విజయం సాధిస్తే నభా నటిగా మళ్లీ బిజీ అవుతుంది. కొత్త అవకాశాలకు అవకాశం ఉంటుంది. ఇతర భాషలకు కూడా ప్రమోట్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. పాన్ ఇండియాలో ఓ గుర్తింపు దక్కుతుంది. నభా నటేష్ కేవలం తెలుగు, కన్నడ చిత్రాలు తప్ప మరే భాషల్లోనూ పని చేయలేదు. స్వయంభూ సక్సెస్ తో అన్ని భాషల్లోనూ బిజీ అవ్వాలని ఆశీద్దాం.

# ఎఐతో పెళ్లి వీడియో

## అభిమానులను ఆట పట్టించిన జగపతిబాబు



టాలీవుడ్‌లో శోభన్ బాబు తర్వాత అంతటి ఫ్యామిలీ హీరో ఇమేజ్ సంపాదించుకున్న నటుడు జగపతి బాబు. వరుస సూపర్ హిట్ చిత్రాలతో మహిళా ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్న ఆయన, సెకండ్ ఇన్నింగ్స్‌లో విలన్, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఊహించని స్థాయిలో సత్తా చాటుతున్నారు. అలాంటి సీనియర్ హీరో తాజాగా తన ఇంట్లో ఒక పెద్ద శుభకార్యం జరిగిందంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. తన రెండో కూతురి పెళ్లి జరిగిపోయిందంటూ జగపతి బాబు షేర్ చేసిన వీడియో నెట్టింట వేగంగా వైరల్ అయింది. సాధారణంగా సెలబ్రిటీల ఇంట్లో పెళ్లి అంటే భారీ ఏర్పాట్లు, ఆర్భాటం ఉంటాయి. కానీ జగపతి బాబు మాత్రం చాలా సింపుల్‌గా మా రెండో అమ్మాయి పెళ్లయి పోయిందోచ్ అంటూ వీడియోను షేర్ చేయడంతో అభిమానులు ఒక్కసారిగా షాక్ అయ్యారు. నిజంగానే పెళ్లి జరిగిందా? లేక సరదాగా చేసిన పోస్టా? అన్న సందేహాలు నెటిజన్లలో మొదలయ్యాయి. ఈ సస్పెన్స్‌కు క్లారిటీ వచ్చింది. జగపతి బాబు షేర్ చేసిన వీడియో అసలు నిజమైన పెళ్లి వీడియో కాదు. అది పూర్తిగా ఏఐ టెక్నాలజీతో రూపొందించిన క్రియేటివ్ కంటెంట్ అని తేలింది. టెక్నాలజీ ఎంతగా అభివృద్ధి చెందిందో చూపించడమే కాకుండా, తన అభిమానులను సరదాగా ఆటపట్టించాలన్న ఉద్దేశంతోనే ఈ వీడియోను షేర్ చేసినట్లు తెలుస్తోంది. జగపతి బాబు ఇప్పటికే తన పెద్ద కూతురు పెళ్లిని చాలా నిరాడంబరంగా, విదేశీయుడితో జరిపించిన విషయం తెలిసిందే. అలాగే తన పిల్లల విషయంలో ఆయన ఎంతో స్వేచ్ఛనిచ్చే తండ్రిగా కూడా పేరుంది. గతంలో ఇచ్చిన పలు ఇంటర్వ్యూల్లో తన రెండో కుమార్తెకు పెళ్లి చేసుకోవాలన్న ఆసక్తి లేదని, అది పూర్తిగా ఆమె వ్యక్తిగత నిర్ణయమని ఆయన స్పష్టంగా చెప్పారు. 'నా పిల్లలు ఏం చేయాలనుకుంటారో అది వారి ఇష్టం. పెళ్లి అనేది వారి ఛాయిస్. నేను ఎప్పుడూ ఒత్తిడి చేయను' అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అప్పట్లో ప్రశంసలు అందుకున్నాయి.మొత్తానికి పెళ్లి కబురు అనుకుని సంబరపడ్డ అభిమానులకు ఇది ఒక స్వీట్ షాక్‌గా మారింది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com